
ఆంధ్రసచిత్రవారపత్రిక


26-3-76
60 పైసలు




శ్రీ భాస్కర చిత్ర వారి
ఆరాధన
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత
ఎ.పుండరీకాక్షయ్య
దర్శకత్వం
బి.వి.ప్రసాద్
అన్నపూర్ణా రిలీజ్
ANNAPURNA

22294

లోకం పోకడ — ఊమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938–1972]

శుక్రవారం : 26–3–'76

రాక్షసనామ సం. ఫాల్గుణ బ. ఏకాదశి

సంపుటము : 69 సంచిక : 29

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సరచందా – రు. 33–80

ఆరుమాసాల చందా – రు. 16–90

విడి ప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

(... దేశాయ్)

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :

ఇక, శుభ్రమైన మార్గము మురికిని నిర్మూలించడానికి



క్రొత్త!


రమ్య


పరిశుభ్రంజేసే డెటర్జెంట్

పిల్లలు అతిమూర్ఖంగా మట్టిని దుమ్మును సంగ్రహిస్తారు
దేముడే రక్షించాలి! మాసిన బట్టలు మార్చిమంచివివేసి
ఆటకుపంపండి మరుక్షణం సిద్ధంమళ్లీని, ఊళ్లో ఉన్న
మట్టి అంతా వాళ్ళమీదే యాచనకూడా ఉండదు వాళ్ళ
బట్టలను శుభ్రంచేసే వాళ్ళెవరని కాని మేము చేస్తాము
అందుచేతే క్రొత్త! రమ్యను తీసుకువచ్చాము మీకు
పరిశుభ్రంచేస్తే డెటర్జెంట్.

క్రొత్త! రమ్య శాస్త్రయుక్తంగా చాల లోపల
లోతులకు చేరి అక్కడ అంటుకుపోయిన
మట్టి మరకా లేకుండా పరిశుభ్రంజేసేటట్లు
తయారుకాబడింది.

రెండు సంవత్సరాలపాటు పరిశోధన తరువాత పరీక్ష
చేసి పునః పరీక్ష చేసి తరువాత మీ చేతిలో పెట్టగలిగిన
వరప్రసాదము క్రొత్త! రమ్యలో ప్రత్యేకమైన
పర్ఫెక్టాంట్ నిర్దాక్షిణ్యంగా దుమ్మును మట్టినిపోగొట్టి
మీ బట్టలను మృదువుగాను శుభ్రంగానుచేస్తుంది.
అచ్చెరువుగొలిపే శుభ్రత!





సబ్బు బిళ్లలుగాను చిన్న చిన్న సంచుల
లోనూ కూడా లభిస్తుంది

మాసిన బట్టలను శుభ్రంగాను
శుభ్రమైన బట్టలను మరింత
శుభ్రంగాను చేయును

SAA/UPL/1875 TEL

అల్ట్రామెరైన్ & పిగ్మెంట్స్ లిమిటెడ్ రాణిపేట, తమిళనాడు

అట్టమీద బొమ్మ

హిందీ నటులం వేరాకుండా, 20–2–76 ముఖ చిత్రం ప్రఖ్యాత తమిళ చిత్రనటుడు నడిగర్ తిలకం పద్మశ్రీ శివాజీగణేశన్‌ను ముఖచిత్రంగా అందించినందుకు అభినందిస్తున్నాను. "చంద్రుడికో నూలుపోగు' ఫార్ములా ప్రేమకథలకు భిన్నంగా, చక్కగా ఉంది. కథలో చివరి వాక్యాలు మనస్సుకదిలించాయి.

లక్ష్మీప్రియ (కోయంబత్తూరు)

సీరియల్

"వెన్నెల కన్నెల"ను ఆదరించిన పత్రికకు, అశేష పాఠకులకు నా కృతజ్ఞతలు.

ఇందులో పాత్రలు కేవలం కల్పితాలుకావు. అయితే ఏ ఒక్కర్నీ లేక నలుగుర్నీ దృష్టిలో పెట్టుకుని రాసిందికాదు.

ద్వైదీభావంలో ఊగులాడుతూ, ఆశలకీ, ఆశలకీ అంగరండక, గమ్యమేదో తెలియక, సనాతనము అధునాతనమూ కాని సమాజంలో సతమతమవుతున్న ఒక తరానికి ప్రతిబింబాలు వెన్నెలకన్నెలు. ఇందులో ప్రత్యేకం ఎవరూలేరు. కాని అందరూ ఉన్నారు. నాయీ ప్రయోగం ఎంతవరకు సఫలమైందీ నిర్ణయించవలసినది పాఠకులే.

డి. విద్యేశ్వరి, (హైదరాబాద్)

ఉత్తరాలు

కథలు

గోవిందరాజు సీతాదేవిగారు రచించిన "చంద్రునికొక నూలుపోగు" కథ నా మనస్సుకు హత్తుకు పోయింది. ఈ కథ చదివినంత సేపు శరత్‌బాబు సాహిత్యమే నా కనులలో మెరిసింది

శ్రీమతి కె. ఎన్. రాజకుమారి (బెస్తవారిపేట)

సామాన్యుని నణుగుడు

శివాజీగణేశన్ ముఖ చిత్రంతో వెలువడినవార పత్రిక (20–2–76) చూశాక మీ కృషిని అభినందించకుండా ఉండలేక పోతున్నాము. ముఖ్యంగా సామాన్యుడి నణుగుడు . నిజమైన సామాన్యుడి సమస్యలకు చక్కటి సూచనలు చేస్తూ సున్నితమైన హాస్యంతో ఉంటున్న ఈశీర్షికను ఆపు చేయవద్దని మనవి.

"చంద్రునికో నూలుపోగు' కథ బాగుంది.

పి. వి. ఎస్. మూర్తి (విజయవాడ)

కథల బొమ్మలు

జయమాలిని ముఖచిత్రంతో వెలువడిన పత్రికలోని "హేమంత తుషారం" కథకు వేసిన "ఫిగర్" చూచి మేము ముగ్ధులయాము.

తరువాత "మనుగడలో మలుపులు" సీరియల్ ముగింపు మాకు నచ్చింది.

కొమ్మోజు రాజేశ్వరి, లలితకుమారి, (ధవళేశ్వరము)

యువతరం

ఈ వారం 27–2–76 యువతరం పరిచయం (శ్రీ జంధ్యాల నాగేశ్వరరావు) ఆకర్షణీయంగా తమాషాగా ఉంది.

భాస్కర్ మరియు ప్రసాద్. (తణుకు)

కార్టూన్లు

20–2–76తేది ఆంధ్ర సచిత్ర వారపత్రిక శివాజీగణేశన్ ముఖచిత్రంలో అత్యంతాకర్షణీయంగా ఉండి, చాలా నిండుగావుంది. ఈ పత్రిక చూడగానే మా ఇంటిల్లపాది ఆనందించాము. ముఖచిత్రం ఎంపికవిషయంలో ఈవారం మీరు తీసుకున్న శ్రద్ధ శ్లాఘనీయం. "దొరలు దొంగలు" కార్టూన్ చతుష్టయం చాలాచమక్‌గా వుంది.

వలవలరామకృష్ణారావు, (పిఠాపురం)

జీవితమంటే పీకలదాకా తాగడం, కడుపునిండా తినడం, కంటినిండా నిద్రపోవడం మాత్రమే అని రాజయ్య వుద్దేశ్యం

రాజయ్యకి ఒళ్లంతా నొప్పులు పుట్టేదాకా పనిచేయడం, సంపాదించిందాన్నంతా తాగేయడం, తాగి మత్తులో కలలు గనడం అలవాటు అలవాటు తప్పకుండా ప్రతిరోజూ తప్పనిసరిగా తాగాలనేది అతని లక్ష్యం అందుకోసం అతను రిక్షాలు తొక్కుతాడు, కూలీ పని చేస్తాడు బండలు మోస్తాడు ఏపని దొరికితే ఆ పని చేస్తాడు ఏదీ దొరకనినాడు గాంధీ హాస్పిటల్‌లో రక్తాన్నమ్ముకుంటాడు

బ్లడ్ బ్యాంక్‌కు రక్తాన్నమ్మడం ఓ త్యాగమనిగానీ ఓ గొప్ప విషయమనిగానీ రాజయ్య ఎన్నడూ అనుకోలేదు ఎవరికో తన రక్తం కావాలి తనకు డబ్బు కావాలి డబ్బుతో సారా కావాలి అంతే

'కాని ఇన్ని కనిపెట్టిన మనిషి రక్తాన్ని తయారు చేయడం మాత్రం కనుక్కోలేదు ఎందుకో' అని రాజయ్య ఎన్నోసార్లు తనకు తాను ప్రశ్నించుకున్నాడు ప్రశ్నించుకుని ఎన్నడూ అతను మాత్రం బాధ పడలేదు ఎందుకంటే రక్తాన్ని తయారుచేయడం కనిపెట్టిన మర్నాడు ఇలా రక్తాన్నమ్ముకునే అవకాశం కూడా తనకుండదుకాబట్టి

అప్పారావు హోటల్లో ఓ ప్లేటు పూరీ కొట్టేసి తేన్చి బయటికొచ్చాడు రాజయ్య వచ్చి నడచిపోతున్న ఎవర్నో టైమడిగాడు తొమ్మిది దాటింది

ఇవ్వాళ రిక్షా దొరకలేదు కిరాయకు ఎక్కడా కూలీకూడా దొరకలేదు జేబులోనేమో ఒక్క పైసా లేదు ఉన్న ఒక్క ముప్పావలా యింతకుముందు అప్పారావు హోటల్లో స్వాహా ఐంది

అప్రయత్నంగానే కుడిచేయి దండదిక్కు చూచుకున్నాడు రాజయ్య నల్లగా, యినుప ముద్దల్లా కండలు వడిదిరిగి వున్నాయి

'నీయవ్వ తన ఒంటరి తిండి మా దండిగా ఒంటిని పెంచుతాంది'

గబగబా గాంధీ ఆస్పత్రి దిక్కు నడిచాడు బ్లడ్ బ్యాంక్‌లో రక్తాన్నిచ్చేవాళ్లెవరూ లేరు వాతావరణం నిశ్శబ్దంగ, గమ్మత్తుగా వుంది వంగి గదిలోకి చూశాడు ఇదివరకు తనకు తెలిసున్న బాయ్ కనబడతాడేమోనని ప్చ్ ఎవరూ లేరు .ఎవరూరారు వరండాలో కర్ర బెంచీమీద కూర్చొని బీడీ వెలిగించాడు,

ఇటు పొగ వాసనా, అటు దవాఖాన ఫినైల్ వాసనా కలెగలిసి ఓ రకమైన తమాషా వాసనొస్తోంది బీడీ రాలుస్తూ ఏటో చూస్తూ ఏదో ఆలోచిస్తూ వుండిపోయాడు

ఓ పావుగంటయింతర్వాత గదిప్రక్కనుండి ఎవరో ఓ మనిషొచ్చి రాజయ్య పక్కనే కూర్చుని నెమ్మదిగా జేబులోనుండి బీడీతీసి అగ్గిపుల్లడిగాడు

అగ్గిపెట్టె యిస్తూ మనిషిని స్పష్టంగా చూశాడు రాజయ్య అతన్ని యిదివరకు ఎన్నడూ తను చూడలేదు బట్టలూ, వేషమూ అన్నీ ఎంతో మామూలుగానే వున్నాయి తనలాంటి మనిషే అనుకున్నాడు

తనిక్కడికి రాక దాదాపు మూడు నెలలు దాటింది ఒకవేళ ఇతనే ఇక్కడి బాయేమో

"రక్తాన్నిచ్చేటానికొచ్చినవా" అన్నాడతను అగ్గిపెట్టెను తిరిగిస్తూ.

"ఆఁ "

"ఎంతిస్తాండ్లు వీళ్లు–" బీడీ నుసి రాలుస్తున్నాడు సీరియస్‌గా

"వీళ్ల సీసుంటదిగద దానెడు తీస్కుంటరు పదిరూపాలిత్తరు"

"నేను పదిహేను రూపాలిత్త నాకిస్తవా"

రాజయ్యకు కొత్తగా అనిపించింది కాస్త సర్దుక్కూర్చుని "నీకెందుకు రక్తం–" అన్నాడు

"కావాలె నీకు పదికి బదులు పదిహేనిస్త నువ్వు వాళ్లకిచ్చే రక్తాన్నే నాకియ్యాలి"


ఏమిటిది ఎవరీ మనిషి

"అచ్చా .ఎక్కడియ్యాలె . .. ఎవరికియ్యాలె "



ఇదికూడా ఒక కథే

రామచంద్ర శాజి



ఇదికూడా ఓ కథే

"నాకే ఇయ్యాలి...గని ఈ దవాఖాన్ననే తీసుకుంట."

"సరే..."... తనకే ఐదురూపాయలు లాభం.

"పక్కా"

"పక్కా"—

జేబులోంచి ఓ ఐదురూపాయల నోటు తీస్నాడు బయానా!

రాజయ్యకంతా చిత్రంగా వుంది...ఇతనికి రక్తమెందుకా అని ఆలోచిస్తున్నాడు. ఈ మనిషి తాలూకు వాళ్ళెవరైనా సీరియస్‌గా వున్నట్టున్నారా లోపల—అంటే అలాంటి ఆందోళనగానీ, గాబరాకానీ అస్సలే లేవు మనిషిలో...మరేమిటి.

ఇంతలోనే అతను గదిలోకెళ్ళాడు, వెంటనే ఎవరో కొత్త నార్స్ బాయ్ వచ్చి బ్లడ్ సాంపుల్ తీసుకెళ్ళాడు గ్రూప్ డిసైడ్ చేయడంకోసం.

"ఏమైనా పోవాల్సిన తొందరున్నదా నీకు—" అన్నాడా కొత్త మనిషి రాజయ్యనుద్దేశించి.

"ప్చ్...లేదు"

"పా...అందాకు మనం హోటల్కుపోయి టిఫిన్ చేసి వద్దాం—"

పదిహేను రూపాయలు... పైగా టిఫిన్ ఖర్చుకూడానా...వహ్వా బాగుంది బాగుంది.

"పా—"

ఇద్దరూ వెళ్ళిపోయారు మళ్ళీ అప్పారావు హోటల్లోకి.

ముందు వడ ... తర్వాత ఇడ్లీ ఆతర్వాత దోశ—చివర్న కాఫీ. రాజయ్య తృప్తిగా త్రేవ్‌మన్నాడు. అతనికి వెంబడున్న మనిషి ముందు ఎంతో మంచివాడుగా, పదివంతుకు పదిహేను రూపాయలిస్తున్నందుకు తర్వాత కాస్త అమాయకుడుగా... చివరికి తనకంటే ఎంతో ఎంతో తెలివితక్కువవాడుగా కనిపించాడు.

"నీపేరు —" అడిగాడు రాజయ్య బీడి అంటించుకుంటూ.

"విఠల్"

"ఏం పని చేస్తావ్"

"అన్ని...ఏది బాగనిపిస్తే అది"

"ఇప్పుడు నేనిచ్చే నెత్తుర్తోంజేస్కుంటవ్"

"ఏమున్నది"

—నిశ్శబ్దం ..., రోడ్డుమీద రొద పెరుగుతోంది.


ఉచితం
టర్కిష్ బాత్ సోప్
FREE WITH CINTHOL TOILET POWDER
Godrej
Turkish Bath
Luxury Soap
సింథాల్
టాయ్‌లెట్ పౌడరు
తోపాటు
ఇప్పుడే సింథాల్ టాయ్‌లెట్ పౌడరు కొనండి. ఉచిత టర్కిష్ బాత్ లక్జరీ సోప్ పొందండి. ఈ ప్రత్యేక సదుపాయాన్ని జారవిడుచుకొనవద్దు.
Interpub CTP 1/76 TL
FREE Turkish Bath SOAP
CINTHOL
LUXURY TOILET POWDER BY Godrej
ఉచితం టర్కిష్ బాత్ (50 గ్రా.) లక్జరీ సోప్ సింథాల్ టాయ్‌లెట్ పౌడర్‌తో (100 గ్రా.)
ఉచితం టర్కిష్ బాత్ (85 గ్రా.) లక్జరీ సోప్ సింథాల్ టాయ్‌లెట్ పౌడర్‌తో (392 గ్రా.)
త్వరపడండి! ఈ సదుపాయం కేవలం సరుకు వున్నంత వరకు మాత్రమే.

"నువ్వేంజేస్తవ్" విఠల్ అడిగాడు.

"రిక్షా తొక్కుత. కూలీ పని జేస్త... ఏది దొరుకుతె అది"

"ఇయ్యాల పోలే మరి"

ఇదికూడా ఓ కథే

"పని దొర్కలే"

టైం గడుస్తోంది ... ఇద్దరూ ఏవేవో మాట్లాడారు ... అటు ఇటూ తిరిగారు. చివరికి బ్లడ్ బ్యాంక్ బాయ్ వచ్చి సైగ జేసింతర్వాత గబగబా దవాఖాన లోపలికి నడిచారు.

రాజయ్యను గదిముందటి బెంచీ పై కూర్చుండబెట్టి విఠల్, బాయ్ తొందర తొందరగా లోపలికి నడిచారు.

ఐదు నిముషాలైంది ... పది నిముషాలు కావస్తోంది.

— పిల్చేరి.

రాజయ్య వంగి గదిదిక్కు చూశాడు. అటుదిక్కు వరండాలో విఠల్, బాయ్, ఇంకె వరో మనిషి ఎంతో గంభీరంగా మాట్లాడు తున్నారు.

— ఏమ్మాట్లాడుతున్నారో ... పాపం ... ఆ కొత్తమనిషెవరో ఎంతో గాబరాగా కనిపిస్తున్నాడు.

ఇంకో నాల్గయిదు నిముషాల తర్వాత బాయ్ వచ్చి "రమాన్ రావయ్యా" అన్నాడు రాజయ్యను.

లోపలికి వెళ్ళగానే..బెడ్ ప్రక్కనె స్టాండ్.. స్టాండ్‌కు గాజుసీసా, రబ్బర్ గొట్టం ... అ ప్రక్కనే డాక్టర్, నర్స్.

బెడ్‌మీద పడుకున్నాడు. చేతికి సిరంజి నెక్కించింది నర్స్.

శరీరంలోనుండి ప్రాణాలను పెంచుతున్న ట్టుగా బాధ. రక్తం ఒక్కొక్క బొట్టే సీసాలోకి పడుస్తోంది. రాజయ్య గట్టిగా కళ్ళు మూసుకున్నాడు ... అంతా చీకటి ... చీకటి.

డాక్టర్ ఎటో వెళ్లిపోయి నట్టున్నాడు. నర్స్‌కూడా వరండాలోకి పోయినట్టున్నది. నిశ్శబ్దం...అంతా నిశ్శబ్దం.

దాదాపు ఓ అరగంట గడిచినట్టున్నది. భారంగా కళ్ళు తెరిచాడు రాజయ్య ... సీసా నిండబోతోందిక. ఇంకా కొద్దిక్షణాలు. అంతే.

"నర్సమ్మా ... ఏం బ్యారం రా ఇది. ఈసారికి ఐదు తీస్కో. వాడిచ్చిన అరవై రూపాలల్ల డాక్టర్‌సాబ్‌కు పది, నీకైదు, వానికి పదిహేను, చిల్లర ఐదుపోంగ ఇక నాకేం మిగుల్తయి చెప్పు. ఈసారైదేగాని ఇంకోసారి అ ఱ్రూపాలిత్త తియ్—"

విఠల్ కంఠం అది ... బాయ్ తో మాట్లాడుతున్నాడా...?

అంటే...తన రక్తం అక్కరున్న మనిషి దగ్గర వీళ్లు అరవై రూపాయలు తీసుకుని తనకు పదిహేను రూపాయలిచ్చి మిగిలినవి వీళ్ళు పంచుకుంటున్నారా ... కమీషన్ ... రక్తంతో బేరం, కమీషన్ ... ఛీ ఛీ —

నర్స్ సిరంజి తీసేసి పదిరూపాయలిచ్చింది.

ప్రభుత్వం పది రూపాయలు, విఠల్ ఐదు రూపాయలు—మొత్తం పదిహేను.

— అటు అరవై ... ఇటుపది ... ఐదు... అరవై...అరవై...ఐదు...పది.

బయటకొచ్చిన రాజయ్యకు విఠల్ జలగలా, దయ్యంలా, రాక్షసునిలా ఎంతో వికృతంగా కనిపించాడు.

ధర్మపథం *

అద్వైత భావం



అద్వైతం అనే మాటను తరచుగా వింటున్నాం. కాని దాని అర్థం ఏమిటో, అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలనే కుతూహలం ఉండడం అరుదు.

'అద్వైతం' అంటే రెండోది లేదు అనే భావం. మనకంటె ఇతరమైన వస్తువులు కానవస్తూ ఉన్నా, అవి లేవనే భావం, సర్వం — తానే అనే భావం అద్వైతమవుతుంది.

మనకు ద్వేషంగాని. ఆసక్తిగాని ఇతర వస్తువులపైనే కలుగుతుంది. ఇతర వస్తువులపైనే ఆశ ఏర్పడుతుంది. ఆ యితరాలనే 'మనం'గా చేసివేస్తే ఆ ద్వేషం గాని, ఆశగాని ఆసక్తికాని ఉండవు.

'రెండవది' అనేది ఒకటి ఉంటే — అది మనకంటే శక్తికలదై వుంటే దాన్ని చూసి భయపడతాం. అందమైన వస్తువుంటే అది కావాలనే ఆశ వుంటుంది. ఆ వస్తువు మనకు దక్కకుండా ఎవరయినా ప్రవర్తిస్తే వారిపై ద్వేషమూ, అసూయా కలుగుతాయి. ఆ రెండవ వస్తువు లేకపోతే ఆ భయమూ ఉండదు. ఆ ఆశా వుండదు. ఆ ద్వేషమూ ఉండదు. అట్టి అద్వైతభావం ఏర్పడితే పులిని చూచినా మనం భయపడనక్కర్లేదు.

విరోధులపై పగ సాధించడానికి కాని, కావలసిన వస్తువులను సంపాదించడానికి గాని ప్రయత్నం ఎంతో అవసరంగదా! ఆ ఆశా ద్వేషాలు లేకపోతే ప్రయత్నమూ ఉండదు. ప్రయత్నపూర్వకమైన పాపమూ ఉండదు. పాపము లేనందున దేహమూ ఉండదు. దేహం లేనందున దుఃఖమూ ఉండదు. దుఃఖం కలగడానికి దేహం ఉండడమే కారణమన్న సంగతి వేదాంతులందరూ చెప్పినదే!

మనకు సన్నిహితులు, స్నేహితులు, బంధువులైనవారు కాలగతి చెందితే ఎంతో దుఃఖం కలుగుతూ ఉంటుంది. ఎదటివారు చనిపోతే దుఃఖం గాని, మనమే చనిపోతే దుఃఖం ఉండదని అనుకుంటాం. కాని, దృశ్యమైనదంతా మనమే అని అనుకుంటే దుఃఖమనేది ఉండనే ఉండదు కదా! భేదబుద్ధి ఉన్నంతవరకూ దుఃఖం ఉంటున్నది. రెండవ వస్తువున్నదంటే దానిమీద ప్రీతి కలగడం, అది లభిస్తే సంతోషించడం; దొరక్కపోతే బాధపడడం జరుగుతూ ఉంటుంది. దీనివల్ల ఉన్నదంతా ఒక్కటే — ఒక్క ఆత్మయే అని తెలుస్తుంది.

పరమాత్మవేరు, జీవాత్మవేరు అనే భేదబుద్ధి ఉండడమే ద్వైతభావం. అద్వైతంలో ఉండేది ఆత్మ ఒక్కటే! ద్వైతంవల్లనే భయం ఏర్పడుతుంది. అద్వైత భావం అభయాన్నిస్తుంది.

మనకు ప్రతిదినం అనుభవంలో ఉన్నది ద్వైతభావమే! అద్వైతంలో నమ్మకమున్నా అది అనుభవానికి రావడం చాలా కష్టం. స్వ, పరభేదబుద్ధి లేకుండా—స్వభిన్నం లేదనే భావం కలగడానికి చేసే ప్రయత్నమే చాలా ఉత్తమం.

మనకు కనబడేదంతా ద్వైతం. శాస్త్రమూలంగా తెలుసుకునేది అద్వైతం.

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఎ. కె. — మంటాడ

నా పెదవులపైన, చిగుళ్లపైన నల్లని మచ్చలున్నవి. అవి మధ్యలో వచ్చినవి. ఇలా ఎందుకు వస్తాయి? వాటికి ఏమందులు వాడవలెను?

పెదవులపైనగాని, చర్మపుపై భాగాన కాని మచ్చలనేవి ఏర్పడటం చర్మంలో ఉన్న "మెలనిన్" అనే రంగు పదార్థాన్ని తయారుచేసే ప్రకృతి సిద్ధమైన రసాయనిక మార్పులను శరీరంలో కలుగజేసే వాటి ప్రభావం వలననే.

ఈ మచ్చలు పుట్టుకతోనే ఉండాలని నియమంలేదు, ఏ వయస్సు వారికైనా సరే, వారికి ఏభాగంలోనైనాసరే ఈ మచ్చలు ఏర్పడే అవకాశం ఉన్నది.

ఈ మచ్చలను పోగొట్టడానికి ప్రయత్నించడం అనవసరపు శ్రమ, ధనవ్యయం మాత్రమే అవుతాయి. పుట్టుమచ్చలు చర్మంలో ఉంటే వాటివల్ల హాని ఏమాత్రం జరుగదో అదే మాదిరిగా వీటివల్ల కూడా ఏమీ హానిరాదు.

ఎస్. ఎస్. ఎల్. — సంబల్‌పూర్

కొన్నినెలల క్రితం నాకు 'సైనోసైటిస్' వల్ల తలనొప్పి వచ్చినది. 'ఎట్రివిన్' డ్రాప్స్ ముక్కులో వేసుకుంటే తలనొప్పి తగ్గింది గాని జలుబు చేసినది. విపరీతముగా తుమ్ములు, నీరు కారటము జరుగుతోంది. ముక్కు దురదగా వుంటోంది. ఇక్కడి హాస్పిటల్‌లో కొన్ని మందులు వ్రాసినారు. అవి వాడినా తగ్గలేదు. మందులవల్ల తగ్గపోతే 'ఎలక్ట్రిక్ కోటింగ్' ఇస్తామన్నారు. ఎలక్ట్రిక్ కోటింగ్ అంటే ఏమిటి?' దీనివల్ల భయమేమీ లేదుకదా?

"ఎలక్ట్రిక్ కోటింగ్" కాదు వారిస్తానన్నది, "ఎలక్ట్రిక్ కాటరైజేషన్" అనేదే సరి అయిన ఇంగ్లీ పదం. ఈ పద్ధతిలో విద్యుచ్ఛక్తిని తగిన మోతాదులో ముక్కులోని లోపలి మ్యూకస్ పొరకు క్రమంగా అంటించటంవల్ల, అక్కడ ఉన్న "కఫం" మొదలయిన వాటిని ఉత్పత్తిచేసే గ్రంథులను మాడ్చివేసి పనిచేయకుండా చేయడమే ముఖ్య సూత్రం.

దీనివల్ల వ్యక్తికి ఏ హాని జరుగదని హామీ ఇవ్వవచ్చును.

టి. ఆర్. ఆర్. — తుని

నాకు చాలా రోజుల నుండి విరోచనములో చీము పడుతున్నది. చాలా మందులువాడినాను. ఇంజక్షనులు కూడా వాడినాను. కాని ఫలితము కన్పించలేదు.

విరేచనంలో "చీము" అనేది "మ్యూకస్" అంటే "కఫం" వంటిది కాని, నిజంగా చీము గాని అయివుండవచ్చు. దీనిని, మైక్రోస్కోప్‌లో పరిశోధించిన తర్వాతనే నిర్ణయించగలం.

మలపరీక్ష శాస్త్ర రీత్యా జరిగితే రోగం ఏమిటో అంటే అది "డిసెంట్రీ"(జిగట విరోచనాల) తెగకి చెందినదో, లేక జీర్ణాశయం లోపల 'చీము' చేరటం వల్ల వచ్చినదో తెలుస్తుంది. ఈ నిర్ణయం జరిగిన తర్వాత, వైద్యం ప్రారంభించవలసి వుంటుంది. మీరు తప్పకుండా మలపరీక్ష చేయించుకొని, తగిన చికిత్స చేయించుకోవటం మంచిది.



విధాయకం

ఎం. కామేశ్వర రావు

సుదర్శనం ఇంటికి వచ్చాడు. చెప్పులు తలుపు పక్కగా విడిచి, బట్టలు మార్చుకున్నాడు కుళాయి దగ్గిర కాళ్లూ - చేతులు కడుక్కుని, తలుపుమీద వేసిన తుండుతీసి మొహం తుడుచుకుంటూ వుండగా సీత వచ్చింది. "చాలా పొద్దు పోయిందేం? మధ్యాహ్నం ఉప్మాచేశాను. ఆరున్నరదాకా చూశాను - మీరు రాలేదు. మరి వచ్చినా తినరని లచ్చి కిచ్చి పంపించాను.

"మంచిపని చేశావ్," కుర్చీలో అలసటగా కూర్చుని, కాళ్లు జాపుకున్నాడు సుదర్శనం.

"ఈపూట మరీ యింత ఆలస్యం ఎందుకయింది?"

"చిన్నప్పటి స్నేహితుడు కనిపించాడు. పార్కులో ఈ వేళ దాకా కూర్చుని కబుర్లు చెప్పుకున్నాం."

"పోనీ యింటికి తీసుకురాలేకపోయారా"

"వేరే ఏదో పని వుందిట - రానన్నాడు"

నిట్టూర్చింది సీత. "వడ్డించేయమంటారా?"

సుదర్శనం కళ్లు మూసుకుని కాస్సేపు కణతలు నొక్కుకున్నాడు. "టైం ఎంతయింది?"

"ఎనిమిదికి పదినిముషాలుంది!" పంగిముందుగదిలో రేడియో మీదున్న అలారం పీసు లోకి చూసింది సీత.

"వడ్డించేయ్"

సీత వంటింట్లోకి వెళ్లిపోయింది.

పీట వాల్చి కంచం పెట్టిన చప్పుడు.

"వడ్డించాను" వంటింట్లోంచి పిలుపు వచ్చింది.

పిలుపు వచ్చిన రెండు నిముషాలకు లేచి వెళ్ళి వాల్చిన పీటమీద కూర్చున్నాడు సుదర్శనం. ఏదో ఆలోచిస్తూ అన్నం కలుపుతున్నాడు.

అతడు కలుపుకున్న అన్నంమీద నెయ్యి వేస్తూ, "ఈ సంగతి తెలుసా?" యధాలాపంగా అడిగింది సీత.

"ఏ సంగతి?" ఆ "సంగతి" అంటే ఆసక్తి లేనట్టుగా పొడిగా అడిగాడు సుదర్శనం.

"రాజారాం సంగతి!"

"ఏమయింది రాజారాంకి?"

"ఇంకా ఎక్కడి రాజారాం?"

త్రుళ్లిపడ్డాడు సుదర్శనం. నోటిదగ్గర పెట్టుకోబోతున్న ముద్ద జారి, కంచంలో పడిపోయింది. "ఏమంటున్నావ్, నువ్వు?" నమ్మలేనట్లుగా అడిగాడు.

"అవును - రాజారాం పోయాడు. మధ్యాన్నం మూడు గంటలకి అనుకుంటా!"

సుదర్శనం ఆవార్త ని నమ్మలేకపోతున్నాడు. ఇదేమిటి, రాజారాం పోయాడంటుందేమిటి? మనిషికి ఒకరోగంలేదు రొష్టులేదు. నిండా నలభై ఏళ్లు కూడా లేవు. "ఎలా పోయాడు?" ఎలాగో గొంతు పెగుల్చుకున్నాడు.

"నిద్రమాత్రలు మింగి, జీతం అంతా అదేదో జూదంలో పెట్టాడట! అంతా పోయింది. తెల్లారితే భార్యా బిడ్డలకి, అప్పులాళ్లకి మొహం చూపించలేక రాత్రికి రాత్రే నిద్ర మాత్రలు మింగేశాడు. పగలు పిళ్లు నెత్తీనోరు బాదుకుని, ఆస్పత్రికి

పట్టుకు పరిగెత్తారు. డాక్టర్లు చాలా ప్రయత్నాలు చేశారు — లాభంలేక పోయింది. నేను మధ్యాన్నం టిఫిన్‌చేసి, స్టౌ ఆర్పబోతూంటే కమల వచ్చి చెప్పింది. నేనూ వెళ్ళి చూసి వచ్చాను. పాపం ఆవిణ్ణి చూస్తూ వుంటే కడుపు తరుక్కుపోతోంది. ఆ బుడతల్లాంటి ఆరుగురు పిల్లలతో ఇకపై ఎలా నెగ్గుకొస్తుందో? పెద్ద కుర్రాడికి పదహారేళ్ళు వచ్చినా, చదువబ్బలేదు కదా! పిల్లల్నీ, కట్టుకున్న పెళ్ళాన్నీ వాళ్ళ ఖర్మాన వాళ్ళని వదిలేసి తనదారి తాను చూసుకున్నాడు రాజారాం. నిజంగా చాలా తెలివి తక్కువపని చేశాడు'' ఆవేశంగా ఏదో ఏదో చెప్పుకుపోతోంది సీత.

సుదర్శనానికి ఆమాటలేమీ వినిపించడం లేదు.

రెండు రోజుల క్రితం తనతోపాటు పార్కుకివచ్చి, రెండు గంటల సేపు మాట్లాడిన రాజారాం ఈరోజు లేడంటే ఏదోలా వుంది. పదేపదే ఆరోజు సాయంత్రమే అతని కళ్ళముందు తిరుగుతోంది.

ఆ రోజు సాయంత్రం అతను ఆఫీసు నుంచి వచ్చి, టిఫిన్ అదీచేసి, మళ్ళీ బట్టలు వేసుకుని వీధిలోకి వచ్చాడు. రోజూ సాయంత్రం వీలయినప్పుడల్లా అలా పార్కు దాకా నడిచి వెళ్ళడం సుదర్శనానికి అలవాటు.

వీధి మొదట్లోనే ఉంది రాజారాం ఇల్లు!

కిటికీలోంచి రాజారాం సుదర్శనాన్ని చూసి పలకరింపుగా నవ్వాడు ''ఉండండి మాష్టారు! నేనూ వస్తాను, మీతో కొంచెం పని వుంది— మాట్లాడాలి!'' చెయ్యూపి, చెప్పులు తొడుక్కుని ఇవతలకి వచ్చాడు

ఇద్దరూ మౌనంగా నడుస్తున్నారు.

సుదర్శనం ఆలోచిస్తున్నాడు. రాజారాంకి తనతో ఏం పనా అని కాదు. అతనికి ఏం జవాబు చెప్పాలో అని ఆలోచిస్తున్నాడు. రాజారాంకి తనతో ప్రత్యేకంగా ఉండే 'పని' ఏమిటో అతనికి తెలుసు రాజారాంకి కావలసింది 'డబ్బు' అతనికి అన్ని పనులూ ఆ రెండక్షరాల మాటతోనే. అయితే అప్పులివ్వడం, మళ్ళీ వాళ్ళ వెంట తీర్చమంటూ తిరగడం అంటే సుదర్శనానికి మహ చిరాకు. అదీ రాజారాంకి ఇవ్వడం అంటే అతనికి అసలే ఇష్టం వుండదు రాజారాంకి అప్పిస్తే తిరిగి రావడం చాలా కష్టం! పాపం రాజారాంకిమాత్రం వెంట వెంటనే అప్పులు తీర్చేసి, తేలిగ్గా వూపిరి పీల్చుకోవాలనే వుంటుంది. కానీ ఆ అప్పులనే ఊబిలోంచి బయట పడలేని దుర్బలుడు అది అతని తప్పు కాదు. ఆ ఇంటి పరిస్థితులు, అటువంటివి ఒక పిల్లకు పెళ్ళవగా మిగిలింది ఆరుగురు సంతానం కటింగులు పోగా చేతికొచ్చేది రెండొందల జీతం. ఈ రెంటిమధ్యా సమన్వయం కుదరడం చాలా కష్టం.


ఇక ఆ మౌనం భరించ లేనట్లుగా రాజారాం గొంతు సవరించు కున్నాడు. ''మాష్టారు, రేపు మీరు జీతం అందుకోగానే రెండువందలు సర్దగలరా?''

సుదర్శనం వెంటనే, ''అయ్యో, మీరా విషయం నాలుగు రోజుల ముందే చెబితే బావుండేది. మొన్ననే మా అక్కయ్యకి వరలక్ష్మి వ్రతం కదా రెండొందలు పంపుతాను, మంచి చీర కొనుక్కో అని ఉత్తరం వ్రాశాను'' అని చాలా అవలీలగా అబద్ధం ఆడేశాడు

రాజారాం మొహం నయాపైసా అంత ఏమీ మారలేదు. ఇటువంటివన్నీ అతడికి షరా మామూలులే!

పార్కులో ఇద్దరూ ఓ విరిగిన బెంచీమీద కూర్చున్నారు ''ఎల్లుండి మీకుకూడా జీతం వస్తుంది కదా, నెల మొదట్లో అప్పు చెయ్యడం ఎందుకు?''

రాజారాం వేదాంతిలా నవ్వాడు ''పాత అప్పు తీర్చడానికి'' అని ఓ క్షణం ఆగాడు ఆ తరువాత, ''నేనో పెద్ద తప్పు చేశానండీ మాష్టారూ!'' అన్నాడు దీర్ఘంగా నిట్టూరుస్తూ.



అలాగా అన్నట్టుగా బుర్రాడించాడు సుదర్శనం.

''మా పెద్దమ్మాయికి పెళ్ళిచేశాను.''

ఈసారి సుదర్శనానికి కొంచెం ఆశ్చర్యం వేసింది.

''అవునండీ, మా అమ్మాయికి పెళ్ళి చేయడం తప్పే! పెళ్ళీ పెటాకులు లేకపోతే అదీ మాతోపాటే తింటానో, తినకనో పడి వుండేది— ఇప్పుడు దానిది మరో ఇల్లు. ఆ ఇంట్లో వాళ్ళందరూ దాని మనుషులు పెళ్ళయి మూడేళ్ళు కావస్తోంది—ఇంకా అది పెట్టలేదు, ఇవి పెట్టలేదంటూ సాధింపులు. అత్తగారు అడుగుతున్నారని, ఆడపడుచులు ఆడిపోసుకుంటున్నారని, భర్త భయపెడుతున్నాడని ఉత్తరాలు. ఇక్కడేమైనా రాశి పోసుక్కూర్చున్నాం అనుకుంటోందేమో! భర్త డబ్బు లేదన్నాడట. వరలక్ష్మి వ్రతానికి చీర కొనుక్కోడానికి డబ్బు పంపమని వ్రాసింది. ఆఖరాడు డబుల్ టైఫాయిడ్‌తో యింకా కోలుకోలేదు. ఓ వన్నోటు పూర్తిగా మింగేసినా ఆ జబ్బు వాణ్ణి ఇంకా విడిచిపెట్టనంటోంది. మా అమ్మ ఈమధ్యే పోయిందిగా, ఆ తాలూకు ఖర్చులు నాలుగొందల్లో నా వాటా రెండొందలూ వెంటనే టి. ఎమ్. ఓ. చేయమని మా అన్నయ్యగారానికి రెండుత్తరాలు వ్రాస్తున్నాడు. పాత అప్పులు ఐదొందలూ యింకా తీర్చనేలేదు. ఇంకా చెప్పాలంటే ఎన్నో వున్నాయి.'' నవ్వుతూ చెబుతున్నా రాజారాం కళ్ళల్లో రీలగా తడి మెరిసింది

ఏదో నలక పడినట్లుగా కళ్ళు తుడుచుకుని, ''పోనీలెండి. సాయంత్రం మీరేదో ప్రశాంతంగా గడపడానికొస్తే నా గోలతో మిమ్మల్ని బోరెత్తించడం దేనికిలెండి మాష్టారు? ఈ మధ్య మీ కథలేం అచ్చయ్యాయో చెప్పండి'' అంటూ తనే టాపిక్ మార్చాడు రాజారాం

తనకన్నా పదేళ్ళు వయసులో పెద్దయినా అతను తనని ''మాష్టారు'' అంటూ మన్నించడం సుదర్శనానికి వింతగా తోచేది. ''నాకు లందర్నీ, అంటే మర్యాద యివ్వతగ్గవాళ్ళకి లెండి, అలాగే పిలవడం అలవాటు మాష్టారూ!'' అన్నాడు రాజారాం ఓ సారి అతను దాన్ని గురించే అడిగినప్పుడు.

విధాయకం

ఇద్దరూ చీకటి పడేదాక కథల విషయాలే చర్చించుకున్నారు. "మీరిలా మామూలు కథలే కాదు, ఈసారి పోటీకి కూడా కథ వ్రాసి పంపండి. చూశానుగా మీ శైలే చాలా బావుంటుంది" అంటూ చీకటి పడటం గమనించి లేచి నిలబడ్డాడు రాజారాం.

ఇద్దరూ తిరిగి వస్తున్నప్పుడు దూరంగా ట్యూబ్ లైట్ల కాంతిలో ధగ ధగ మెరిసి పోతూన్న స్కిల్ గేమ్స్ ఆవరణ వైపు వేలు పెట్టి చూపించి "వాటిని నడవడానికి ఎలా ఒప్పుకుంటుందండీ ఈ ప్రభుత్వం ?" అని అడిగాడు రాజారాం.

సుదర్శనం నవ్వాడు. "ఇది ప్రజారాజ్యం అనే సంగతి కొంపదీసి మీరు మర్చిపోయారేమిటి ! మనం ఒప్పుకుంటున్నాం కాబట్టి అవి నడవ గలుగుతున్నాయ్!"

రాజారాం మరి మాట్లాడక, ఇల్లు రాగానే సుదర్శనం దగ్గిర సెలవు తీసుకున్నాడు.

"ఏవిటో, అన్నం తినకుండా ఏదో ఆలోచిస్తూ కూర్చున్నారు. మీరు తొందరగా తినేస్తే, నేనూ తిని ఈ వంటిల్లూ అది కడుక్కొని బయట పడతాను. అసలే ఆయాసంగా ఉంది పూట !" సీత మాటలతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు సుదర్శనం.

కంచంలో వడ్డించిన అన్నం వడ్డించినట్లే ఉంది. వేళ్లు అతని ప్రమేయం లేకుండానే కంచంలో అన్నాన్ని కెలుకుతున్నాయి. సుదర్శనానికి మరేమీ తినాలనిపించలేదు. "నాకు ఆకలిగా లేదు. నువ్వు తినేయ్ ! పిచ్చి పిచ్చిగా ఆలోచించి. ఆవేశ పడకు. అసలే ఒట్టి మనిషివి కూడా కావు" రాజారాం విషయంలో భార్యను హెచ్చరించి పీట మీది నుంచి లేచి పోయాడు.

అయితే తన గదిలోకి వచ్చి, కుర్చీ మీద కూర్చున్నా రాజారాం గురించిన పిచ్చి ఆలోచనలు అతణ్ణి విడిచిపెట్టలేదు. ఎంత పని చేశాడు రాజారాం. తను ఆ రోజు అడిగినప్పుడే డబ్బిస్తానని అని వుంటే ఈ ఘోరం జరిగి ఉండేదా ? ఎక్కువ డబ్బు సంపాదించ వచ్చనే కదా రాజారాం డబ్బంతా స్కిల్ గేమ్స్‌లో తగలేశాడు. ఆ డబ్బు తనే సర్దుతానంటే అతను ఆ ఛాయలకు కూడా వెళ్లేవాడుకాదు. డబ్బు ఎంత పని చేయిస్తుంది. ఎంత నిగ్రహపరుణ్ణయినా బలహీనుడిగా అతి దుర్బల హృదయుడిగా క్షణాల్లో మార్చేస్తుంది

ఒక మనిషి మరణించడానికి పరోక్షంగా తను కారకుడనే చేదు నిజాన్ని సుదర్శనం భరించలేకపోతున్నాడు.

అతడు అశాంతిగా రెండు చేతులతో తలకాయి పట్టుక్కూర్చున్నాడు, సీత గదిలోకి వచ్చేదాకా !

* * *

"టెలిగ్రాం అనే పోస్ట్ బంట్రోతు కేకకి వంటింట్లో ఉన్న సుదర్శనం కంగారుగా వీధిలోకి వచ్చాడు.

సంతకం పెడుతూ ఉండగా చేతులు వణికాయి.

ఇప్పుడు టెలిగ్రాం ఎందుకు వచ్చినట్లు? ఎక్కడినుంచి వచ్చినట్లు ? సీత క్షేమంగా చేరినట్లు వారం క్రితమే ఉత్తరం వచ్చింది. జవాబుకూడా వ్రాశాడు, ఒకవేళ అనుకోకుండా డెలివరీ అయిందేమో ! సీత కెలా వుందో ? పిల్లో పిల్లాడో ? సుదర్శనం ఆలోచనలు పరిపరి విధాల పోతున్నాయి.

పోస్ట్‌మాన్ చేతిలో పెట్టి వెళ్లిన ఆ గులాబీరంగు కాగితం సౌరభాలనే వెదజల్లుతుందో ముల్లులా కలుక్కు మనిపిస్తుందో ? చిట్ట చివరికి దాన్ని చించి చదివాడు.

క్షణం నోటివెంట మాటరాలేదు.

అందులో సారాంశం 'మీ "అడ్డదారి" కథకి పోటీలో రెండవ బహుమతి వచ్చింది'

సుదర్శనం ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. మామూలుగా అప్పుడప్పుడు కథలు పంపించడం తప్పించి, పోటీకి పంపడం అతడికి అలవాటులేదు. మొదటిసారి పంపించడం, ప్రైజు రావడం ఆనందంగా ఉంది. రాజారాంబలవన్మరణం అతనిలోగాఢముద్రవేసుకుంది. మధ్యతరగతిసంసారులు ఏ పరిస్థితులలో జూదం ఆడతారో, ఆ తరువాత ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబం గతి ఏమవుతుందో అనేది ఆవేశంగా చర్చించాడు. అందులో ఆకథ అడుగున, "జూదంలో నెలజీతం పోయిందనే బాధతో అమూల్యమైన జీవితాన్ని చేజేతులా తుదముట్టించుకున్న అమాయకుడు, నా స్నేహితుడు రాజారాంకి అంకితం" అని వ్రాశాడు. అయితే ఆకథకి ప్రైజ్ వస్తుందని మాత్రం అతను ఆశలు పెట్టుకోలేదు.

ఆ శుభవార్త ఆరోజే సీతకి, మిత్రులకి,



చేసిన పరీక్షల వలన తేలింది...
రుచికీ,
విటమిన్లకూ, పుష్టికీ
బిస్కట్ అంటేనే ఇది
బ్రిటానియా
గ్లూకోజ్-డి
బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనిని కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది!
బ్రిటానియా గ్లూకోజ్-డి-తియ్యటి రుచితో కూడిన శక్తి!
అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.
ఇప్పుడు ఆకర్షణీయమైన కొత్త ప్యాక్‌లో
BRITANNIA
Glucose-D
బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి
లింటాస్ B3C GL-10-140 TL

విధాయకం

బంధువులకి వ్రాసిపారేసి, ఫస్ట్ షో సినిమా రిజర్వ్డ్ క్లాసులో కూర్చుని చూశాడు సుదర్శనం.

* * *

బహుమతి తాలూకు చెక్కు తీసుకుంటున్నప్పుడు అతనికి తన జీవిత భాగస్వామి పక్కనే లేకపోవడం ఎంతో లోటుగా కన్పించింది. ఆరోజు సాయంత్రం అంతా పార్క్‌లో కూర్చుని బహుమతి మొత్తాన్ని ఏవిధంగా వినియోగించాలా అని ఆలోచిస్తూ చీకటిపడే వేళకి ఓ నిర్ణయానికి వచ్చాడు. సీత మెడ, చేతులు మరీ బోసిగా ఉన్నాయి. ఓ మంచి గొలుసూ, రెండు జతల గాజులు చేయిస్తే సంతోషిస్తుంది.'

ఇంటికి వచ్చేసరికి సాయంత్రం పోస్ట్‌లో సీత దగ్గిర నుంచి ఉత్తరం వచ్చివుంది.

శ్రీవారికి,

మీరేమో తొందరగా వచ్చేయమని వ్రాస్తారు. కానీ మావాళ్లు మాత్రం "వెళుదువుగానీలే!" అంటూ వాయిదాలు వేస్తున్నారు. నాకు మాత్రం మిమ్మల్ని చూడాలని తహతహ లేదనుకుంటున్నారేమిటి? అన్నట్టు యిక్కడ మా వాళ్లందరికీ రాజారాం కథ చాలా నచ్చింది. ఫస్ట్ ప్రైజ్ వచ్చిన కథ కంటే యిదే బావుందన్నారు. నేను వచ్చేలోపల మీరు మీ మీసాలు తీసేయాలండోయ్! మీ ముద్దుల కొడుక్కి అవంటే వచ్చేంత భయం. మొన్న మీ మిలటరీ లప్పయ్య వస్తే ఆ మీసాలు చూసి ఒకటే ఏడ్పు. మా అమ్మ వాళ్లు ఈ నెలాఖరున వెళ్లమంటున్నారు. ఏది ఏమైనా మరో పదిహేను రోజులల్లో మీ సన్నిధిన వుంటాను.

మీ ఆరోగ్యం జాగ్రత్త.

మీ, సీత

ఉత్తరం చదివి సుదర్శనం నవ్వుకున్నాడు. భోజనంచేసి బాబుని గురించి, సీతను గురించి ఆలోచిస్తూ పడుకున్నాడు.

అర్ధరాత్రివేళ ఎవరో తలుపు దబదబా బాదారు. సుదర్శనం కళ్లు నులుముకుంటూ లేచి వెళ్లి, లైటు వేసి తలుపు తెరిచాడు. బయట హోరున గాలి— జోరున వర్షం. వుండుండి కళ్లు జిగేల్ మనిపిస్తూ మెరుపులు.

గుమ్మంలో నిలబడివున్న మనిషిని చూసి సుదర్శనం కొయ్యబారిపోయాడు. అంత వర్షంలోను అతడి మొహం అంతా చెమట పట్టేసింది.

గుమ్మంలో రాజారాం నిలబడి వున్నాడు! తెల్ల లాల్చీ, పైజామా.

"నేను జ్ఞాపకం వున్నానా మాష్టారూ!" మునుపటి నవ్వు మొహంతోనే లోపలికి వచ్చాడు.

సుదర్శనం అప్రయత్నంగా రెండడుగులు వెనక్కి వేశాడు. "మీరు నా కథ వ్రాసి చాలా మంచిపని చేశారు మాష్టారు! నా స్థితిలో వున్న మరెవ్వడూ నాలా తెలివితక్కువ పని చేయడు" సుదర్శనం ఒక్కొక్క అడుగు వెనక్కు వేస్తుంటే, రాజారాం అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకు వస్తున్నాడు.

ఇద్దరు పడక గదిలో కొచ్చారు.

"ఆ కథకి "అడ్డదారి" అని పేరుపెట్టి నాకు అంకితం ఇచ్చారు కదూ" అవునన్నట్లుగా తల వూపాడు సుదర్శనం.

"ఆ కద తాలూకు డబ్బు ఏ విధంగా ఖర్చు చేయాలన్నదే కదూ మీ సమస్య" సుదర్శనం మొహంలోకి గుచ్చి చూస్తూ అడిగాడు రాజారాం.

"మాష్టారూ, ఓ విషయం ఆలోచించండి. అది నా కథ—పైగా నాకు అంకితం ఇచ్చిన కథ. అటువంటప్పుడు దాని తాలూకు ప్రతిఫలం అంతా మీరే వాడేసుకోవడం అన్యాయం కదూ! దాంట్లో కొంత మా వాళ్లకిస్తే, మా వాళ్ల స్థితి కొంచెం బాగు పడుతుంది కదా! ఆలోచించండి. న్యాయం మీరే ఆలోచించండి" గిరుక్కున వెను తిరిగి, చర చర నడిచి వెళ్లిపోయాడు రాజారాం, తలుపులు తెరుచుకుని గాఢాంధ కారంలోకి, ధారగా కురుస్తున్న వర్షంలోకి.

"రాజారాం, ఆగు" వెనకే అరుస్తూ పరిగెత్తాడు సుదర్శనం.

అతడు గుమ్మాన్ని చేరగానే తెరుచుకుని ఉన్న తలుపులు, ధడేల్‌మని మూసుకున్నాయి. "అబ్బా" అంటూ నుదురు గట్టిగా పట్టుకున్నాడు.

సుదర్శనానికి మెలుకువ వచ్చేసింది.

ఒళ్లంతా చమట పట్టేసి వుంది.

గొంతు తడారిపోయి వుంది.

అప్పటిదాకా జరిగింది కల అయినా, నిజంగా జరిగినట్టే అనిపించింది.

లేచి గాజు గ్లాసుడు నీళ్లు తాగి, మళ్లీ పడుకున్నాడు.


డిపీస్ –
పసందైన
విందుకోసం
పిల్లల విందు! బోలెడు తమాషా నవ్వులు కోకొల్లలు. ఆటలు, కేరింతాలు! ఇన్నిటి తర్వాత పిల్లల ఆకలిని కూడా తీర్చాలి మరి.
ఏమండోయ్! సాయంత్రం వేళ పిల్లలు మజా మజాగా విందులో పాల్గొనేందుకు, పిల్లలకు నిజంగా పసందైన విందు చేయాలన్న సదుద్దేశం తల్లులైన మీకుందని డిపీస్‌కు తెలుసు. మీ బడ్జెట్‌ను బట్టి సిద్ధం చేసేందుకు తోడ్పడుతుంది!
సీసాలో బిగింపబడ్డ పానీయాలకు బదులుగా డిపీస్ ట్యాంగ్ ఇవ్వండి. వాటి రుచే వేరు మరి తెలుసా. మంచి రుచిగలవీ, సేద తీర్చేవీ అయిన డిపీస్ స్క్వాషెస్, క్రష్షెస్, పిల్లలను అలరించే ఆరు రుచుల గలవి—ఇవ్వండి 25 పెద్ద గ్లాసుల నిండా పానీయం—సీసాలో బిగింపబడ్డ పానీయాలకన్నా బోలెడు చౌకగా—పిల్లలు వాటి రుచిని మెచ్చుకుంటారు కూడా!
బంగాళా దుంపల వేఫర్స్, శాండ్‌విచెస్, సాస్లీన్—అన్నీ కూడా డిపీస్ టొమాటో కెచప్ లేక సాస్‌తో మరింత రుచిగా తయారవుతాయి. పిల్లలు టొమాటో కెచప్ ఎతైగా వుంది అంటారు అందుకే బోలెడు పెట్టమ్మా. అది వారి ఆరోగ్యానికి కూడా మంచిది ఎందుకంటే డిపీస్ టొమాటో కెచప్ ఎర్రని ముగ్గిన టొమాటోలతో తయారవుతుంది గనక.
రుచిలో మంచి తేడాగా ఉండే కేక్ తయారు చెయ్యండి! రెండు స్పాంజ్ కేక్స్ తీసుకోండి డిపీస్ జామ్ వేసి వాటిని శాండ్‌విచ్‌గా చేయండి. రుచికరమైన 8 రకాల జామ్స్ దొరుకుతాయి. పై భాగంలోనూ, పక్కనా కొంచెం జామ్ వేయండి పైభాగాన్ని అందంగా రూపొందించండి. ఇక దానిని పిల్లలకు పెట్టండి. వాళ్ళు ఎంత మజాగా చప్పరిస్తూ తింటారో చూడండి!
నిజానికి ప్రతివారూ ఐస్ క్రీమ్స్ కప్పులలో ఇస్తారు. మీరు కొంచెం తేడా చూపించండి. ఐస్ క్రీమ్ పైన వేసిన డిపీస్ జెల్లీ క్రిస్టల్స్ పిల్లలకు పెట్టండి. వాళ్ళు ఎలా ఎగిరి గంతు వేస్తారో చూడండి.
Dipy's
PINEAPPLE
Dipy's
ORANGE SQUASH
Dipy's
TOMATO KETCHUP
Dipy's
CHERRY
JELLY CRYSTALS
HERBERTSONS LIMITED
Dipy's
MANGO JUICE
Dipy's
PINEAPPLE JAM
Dipy's
Interpub HL/12/75 Tel
డిపీస్ సమకూర్చే రకరకాల ఆహారపదార్థాలను వాడండి—వాని రుచిని మర్చిపోలేరింక!

మరి నిద్ర దేవత అతని దాపులోకి రాలేదు.

*   *   *

విధాయకం


"ఇదేమిటి, ప్రైజు డబ్బు ఎనిమిది వందలు కదా! ఏడొందలే చేతిలో పెట్టారేమిటి?" గాజులు చేయించుకోమని భర్త తన చేతిలో పెట్టిన ఏడు పచ్చ కాగితాలని మళ్లీ మళ్లీ లెక్కబెడుతూ ఆశ్చర్యంగా అడిగింది సీత.

"మిగతా ఎనిమిదొందలు పెట్టి రాజారాం పెద్ద కొడుకులో చిన్న కిళ్లీకొట్టు తెరిపించాను. వాళ్లకి కొంచెం ఆసరాగా వుంటుందని ప్రైజు డబ్బుల్లో వాళ్లకి సగం ఇవ్వడం విధాయకమే కదా!" వీధిలోకి వెళ్లిపోతున్న భర్త వైపు ఏ సంగతి సరిగ్గా అర్థంగాక, గుడ్లప్పగించి చూస్తూ నిలబడి పోయింది సీత.

ఎన్నో హెయిర్ డైలు, జుట్టును పైపైనే
డై చేస్తాయి కనుక, త్వరగా వెలిసిపోతాయి... కానీ

ట్రూ-టోన్

మాత్రమే, ప్రతి వెంట్రుకలోకీ చొచ్చుకొనిపోయి, జుట్టును శాశ్వతంగా
డై చేయడమే కాక...జుట్టుకు సహజమైన ఆ రూపాన్ని యిస్తుంది.





లిక్విడ్

వీటిలో దేన్నయినా ఎన్నుకోండి:
ట్రూ-టోన్ లిక్విడ్ హెయిర్ డై మరియు
బొట్లుగా కారని ట్రూ-టోన్ జెల్.

ఈ రెండు మీ జుట్టును మృదువుగా, నిగనిగలాడేలా
కావలసిన తీరులో లొంగేలా తీర్చిదిద్దగలిగే
హెయిర్ కండిషనర్‌తో కూడినవి



జెల్

మీ జుట్టును మొదటి సారిగా డై చేద్దామనుకుంటున్నారా?
ఉచితంగా లభ్యమయే ఒక చిన్న పుస్తకం,
"హెయిర్ డైయింగ్ ఎక్స్‌ప్లెయిన్డ్", కోసం
ఈ చిరునామాకు వ్రాయండి
జె కె హెలిన్ కర్టిస్ లిమిటెడ్, జె కె బిల్డింగ్, బొంబాయి-400 038

నలుపు మరియు గోధుమ రంగులలో లభ్యమవుతుంది మగవారి కోసం ప్రత్యేకమైన ప్యాక్.

everest/269/JKH tl.

మీకు కావలసిన వివరములకోసం : పాండ్ &

కాలమిచ్చిన తీర్పు

* అన్నపూర్ణ

(గత సంచిక తరువాయి)

3

భోజనాలైయ్యాక హాలులోకి వచ్చి, వక్కపొడి చేతిలోకి తీసుకొంటూ, "ఏమో అనుకున్నాను కానీ, మీ పెద్దమ్మాయి వంట బ్రహ్మాండంగా చేసిందిరా సుబ్బరాముడూ!" అంటూ సుజాతను తెగ మెచ్చుకున్నాడు రామనాథం.

"అన్ని లక్షణాలు బాగానే ఉన్నాయి... మనసు కూడా ఎంతో మంచిదిరా... అయితే దానికి అన్యాయం చేసి వదిలిపెట్టాడురా ఆ దేవుడు, రామనాథం..." అంటూ తన బాధను మిత్రుడి ముందు వెళ్ళగక్కాడు సుబ్బరామయ్య.

"అందుకు నువ్వు చింతపడి, ఆ పిల్ల దిగులు పడి లాభమేమిటిరా? ఇటువంటి విషయాల్లో గుండె రాయి చేసుకోవలసిందే. ఏదెలా జరగాల్సి ఉంటే అలా జరుగుతుంది.. "

"అలా అని ఊరుకోవటానికి మనమేం చలనం లేని రాతిబొమ్మలం కాదుగా? రోజులన్నీ ఒకటిగా ఉండవురా రామనాథం... ఏదో సందర్భం వస్తుంది. ఎవరో ఏదో అంటారు. బ్రతికున్నంత కాలం పుట్టినందుకు దానికీ, కన్నందుకు మాకు ఈ గుండెకోత తప్పదురా."

"ఆ మాటా నిజమే సుబ్బరాముడూ" అన్నాడు రామనాథం మిత్రుడివైపు సానుభూతిగా చూస్తూ.

ఇద్దరూ హాలులో చెరో కుర్చీలో కూర్చొని ఉన్నారు

సుందరి ఉదయం డాక్టరు దగ్గరికి వెళ్లివచ్చి అతడిచ్చిన ఏవో రెండు మాత్రలు మింగి గదిలో పడుకొని ఉంది. నిద్ర పట్టిందేమో లేవలేదు. వంట పని, ఇంటి పని అంతా సుజాతే చూసుకొంది. సుమ కాలేజీకి వెళ్లింది. సుధాకర్ స్నేహితులతో కాలక్షేపం చెయ్యటానికి సుమ వెళ్లినప్పుడే వెళ్లాడు.

అప్పుడే నిద్ర మెలకువ వచ్చింది కాబోలు లేచి గదిలోంచి ఇవతలకు వచ్చింది సుందరి.

"ఎలా ఉంది ఒంట్లో?" — మామూలుగానే అడిగాడు సుబ్బరామయ్య ఆమెను చూసి.

"అలానే ఉంది" అంటూ మరో కుర్చీలో కూర్చొని ఉన్న రామనాథం వైపు కొత్త కొత్తగా చూడటం మొదలుపెట్టింది సుందరి.

రామనాథాన్ని తన బాల్యమిత్రుడిగా పరిచయం చేశాడు సుబ్బరామయ్య ఆమెకు.

"అవును చెల్లమ్మా... మా ఇద్దరిదీ ఒక ఊరే.. ఇంటర్ వరకు ఒకచోటే చదువుకున్నాం. ఇప్పుడు నేను తెలుగు పండిట్‌గా పని చేస్తున్నాను. మీ ఆయనేమో గెజిటెడ్ ర్యాంక్‌కు ఎదిగిపోయాడు. ఏదో ఇంత కాలానికి బాల్యమిత్రుణ్ణి చూద్దామని వచ్చాను." అంటూ తనను గురించి పూర్తిగా తానే చెప్పుకున్నాడు రామనాథం

"అలాగా, అన్నయ్యగారూ!" — పొడిగా అనేసి వంటింటివైపు వెళ్లింది సుందరి

"దానిదంతా అదో తత్వంరా, రామనాథం.. అదీగాక తరచూ అనారోగ్యాలు... అది ఈ వేళ ప్రొద్దుటినుంచీ లేవలేదు. చూశావుగా?" — భార్య ప్రవర్తనకు సంజాయిషీ ఇచ్చుకున్నాడు సుబ్బరామయ్య.

మరి కాసేపు, ఆ మాట ఈ మాట అయ్యాక,

"సాయంత్రం నేను వెళ్లిపోతాను సుబ్బరాముడూ" అన్నాడు రామనాథం

"అప్పుడే!.. అదేమిటిరా?. అసలు ఇన్ని మాట్లాడుకున్నాం కానీ నువ్వు వచ్చిన పనేమిటో బయట పెట్టావుకాదు"

"నీతో ప్రత్యేకమైన పనిమీదేం రాలేదురా... ఈ ఊళ్ళో బంధువులుంటే వాళ్ళింటికి వచ్చి — నిన్నుకూడా చూసిపోదామని ఇటు వచ్చాను. అంతే.. అంతేరా."

ఏదో దాస్తున్నాడని అతడి తడబాటు మాటల తోటే కనిపెట్టాడు సుబ్బరామయ్య.

"నేను నమ్మనురా! నువ్వు ఏదో నాతోనే పనుండి వచ్చావు. అయితే అభిమానం అడ్డువచ్చి దాన్ని బయటపెట్టలేకపోతున్నావ్ నాముందు ఇంతేనురా, నామీద నీకున్న విశ్వాసం?" నిష్ఠూరంగా అడిగాడు సుబ్బరామయ్య.

ఇక తన మనసును దాచుకోవటానికి వీలు పడదనే అసలు సంగతి బయట పెట్టాడు రామనాథం.

"ఏం లేదురా సుబ్బరాముడూ! నీకు చెప్పలేదూ నాకొక కూతురనీ, దానికి పెళ్లికూడా అయిపోయిందనీ? ఆ విషయమేరా! మా అల్లుడికి ప్రస్తుతం ఉద్యోగం లేదురా! ఇందుకు నీవేమైనా సహాయం చేస్తావేమోనని..."

"బలే సమస్య వచ్చిపడిందిరా రామనాథం! నువ్వు మరోవిధంగా అనుకోనంటే నీకొక మాట చెబుతాను."

"ఇందులో అనుకొనేదేముందిలేరా! చెప్పు!"

"మీ అల్లుడికి నేను ఉద్యోగం ఇవ్వలేను. ఎందుకంటావేమో — క్లరికల్‌గా ఏ పోస్టు ఖాళీ వచ్చినా అది గవర్నమెంటునుంచి శాంక్షనయి రావాలి. సెక్రటేరియేట్‌లో పోస్టులు శాంక్షనయినట్లు ఆర్డరు కాగితాలు ముందు డైరెక్టరేట్‌కు వస్తాయి. అవి మాకు కమ్యూనికేట్ అయ్యేలోపలే బయట తెలిసిపోతాయి. దాంతో పైవాళ్ల నుంచి రికమండేషన్లు, లేకపోతే మినిష్టరు లాంటి పెద్దవాళ్ల నుంచి ఫోనులు ... ఎవరి మాట కాదనేట్టు? ఎవరికిచ్చేట్టు? పీకలమీదికి తెచ్చుకొని ఏమయ్యేట్టు? యీ ఉద్యోగాలదొక ప్రహసనం అయిపోయిందిరా! యీ ఆఫీసరు ర్యాంక్‌లో వున్న నాలాంటివాళ్ళు ఎంతమందికి సంజాయిషీలు ఇచ్చుకోవాలనుకున్నావ్? అబ్బ! తలతిరిగిపోతోందంటే నమ్ము. ఉండు ... ఉండు ... ఒకటి గుర్తువచ్చింది రామనాథం! సరే గాని మీ అల్లుడు ఎంతవరకు చదువుకున్నాడు?"

"నా స్థితి నీకు మాత్రం తెలియనిదట్రా? ఆనాడూ యీనాడూ ఒకటే — జూనియర్ తెలుగు పండిట్‌ను! గంపెడు సంసారం .. గంతకుతగ్గ బొంత అని ఏదో నా తాహతుకు తగిన సంబంధం చూసుకున్నాను. కట్నకానుకలేం యివ్వలేదుకానీ — అతడికి ఉద్యోగం చూపించే పూచీ నాదని పెళ్లికి ముందే ఒప్పుకున్నాను. మా అల్లుడు స్కూల్ ఫైనల్ వరకే చదివాడు — ప్యాసయ్యాడులే."

"స్కూల్‌ఫైనల్ ప్యాసయ్యాడా! అయితే అతడు ఏ పని చేయటానికైనా సిద్ధమేనా?"

"మా అల్లుడు గంగిగోవులాంటివాడురా! దొరికితే బంట్రోతు పని చేయటానికైనా సిద్ధం"

"మా ఆఫీసులో ఖాళీగా వున్నది ఆ పోస్టే! శాంక్షనయివచ్చి చాలాకాలమయింది. అయితే అవసరమనిపించక నేనే దాన్ని ఫిలప్ చేయకుండా ఆపు చేశాను. దాన్నలా ఆపుచేయటానికి అసలు కారణం మరొకటుందిలే. ఆ ఒక్క పోస్టుకు నాలుగువైపుల నుంచీ నాలుగు రికమండేషన్‌లు.. ఎవరి మాట వినేట్టు, ఎవరి మాట తీసివేసేట్టు? అదీకాకుండా ఆ రికమండేషన్ చేసిన వ్యక్తులు కొద్ది కొద్ది వాళ్ళు వాళ్ళవల్ల ఏ ప్రమాదమూ రాబోదన్న ధైర్యంతోనే ఎవరి మాట వినలేదు అప్పుడు."

"ఇప్పుడు నీ అంతట నువ్వు ఆ పోస్టును ఫిలప్‌చేస్తే ఆ నలుగురికీ నీమీద కోపం వస్తుందేమో? స్థానికులతో తగూపడటం మంచిది కాదురా!"

"వాళ్ళవల్ల అంత ప్రమాదంలేదని చెప్పాగా?"

"అయితే సరే ... అంతా మా అమ్మాయి అదృష్టం!"

"ఉద్యోగం యివ్వటంవరకే నేను చేయగలిగే పని! యిక ఎంప్లాయిమెంట్ ఆఫీసులో పడవలసిన పాట్లన్నీ నీవే! స్కూల్‌ఫైనల్‌వాణ్ణి బంట్రోతు ఇంటర్వ్యూకు పంపరు. మరి అక్కడ నువ్వేం తిప్పలుపడతావో.. " మొహమాటం అనేది లేకుండా అనేశాడు సుబ్బరామయ్య. "సరే" అన్నాడు రామనాథం

తన అల్లుడికి ఏదో ఒక దారి దొరకబోతోందన్న విషయం తెలిశాక అతడి మనసు తేలికపడినట్లయింది. అంతటితో ఆ సాయంత్రమే తన ఊరు వెళ్లిపోవాలన్న నిర్ణయాన్నికూడా మార్చుకున్నాడు.

తర్వాత తన కుటుంబ సమస్యలు, ప్రస్తుత తన స్థితిగతులను గురించి మిత్రుడికి చెప్పుకున్నాడు సుబ్బరామయ్య.

జరిగిన కథ 1: సుబ్బరామయ్య భార్య సుందరి సుజాత, సుమ, సుధాకర్‌లు వారి సంతానం. అక్క సుజాత అనాకారితనాన్ని ఏవగించుకునే సుమ, తనని మెడిసిన్‌కి పంపక పోతే ఇంట్లోంచి వెళ్లిపోతాననీ బెదిరించే సుధాకర్‌ల మనస్తత్వానికి కలత చెందుతాడు సుబ్బరామయ్య.

ఉన్నట్టుండి రామనాథం బుర్రలో తళుక్కున మెరిసిందొక ఆలోచన.

"నువ్వు నాకు చేస్తున్న మంచికి ప్రతిగా నీకో మేలు చేసిపెడతానురా సుబ్బరాముడూ!" అన్నాడు.

"నీ మేలును ఆశించే నేను మీ అల్లుడికి వుద్యోగం యిస్తున్నట్లా ?" మీద మాట వుంచుకోలేదు సుబ్బరామయ్య.

"ఆ దృష్టితో కాదురా నేనన్నది. నాకూ యిప్పుడే గుర్తువచ్చిందీ విషయం."

"ఏమిటి ?" కుతూహలంగా ముందుకు వంగాడు.

"నేను పనిచేస్తున్న ఊళ్ళోనే ఓ కుర్రవాడున్నాడు. వస్తుతః తెలివితేటలు కలవాడే. అయితే ఆర్థిక పరిస్థితులు. బి. ఏ. లో ఒకటో రెండో పార్టులు పోయాయి. ఇపుడు తల్లిదండ్రి ఎవరూ లేరు. ఏదో నలుగురు హైస్కూలు పిల్లలకు ట్యూషన్ చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. ఆ ఏర్పాటు నేనే చేశాననుకో. అందుకే నామాటంటే ఎంతో గురి. అందులో పత్రికలకు వాటికీ కథలూ అవీ రాస్తుంటాడు. కొంచెం విశాల భావాలు కలవాడు. 'బాహ్యసౌందర్యం కాదు, ఆత్మసౌందర్యం ముఖ్యం' అని అందరితో వాదిస్తూంటాడు. మీ పెద్దమ్మాయి విషయం చెప్పిచూస్తాను. అతడు అవునంటే యిక్కడికి పంపుతాను. ఇక్కడికి వచ్చాక యిక ఆ కుర్రవాడి బాగుఓగులు అన్నీ నువ్వు చూసుకోవలసిందే! తొందరపడి పెళ్లి చెయ్యకుండా — కొంతకాలం మీ యింట్లో అట్టేపెట్టుకొని ఆ మనిషి స్వభావం చూడు. నీకు నచ్చితే అప్పుడు శుభస్యశీఘ్రం అను. లేదా అతడి దారికి అతణ్ణి వదిలెయ్యి ఏం ?"

రామనాథం అలా చెప్పేసరికి ఆ మాటలమీద ఎంతో గురి ఏర్పడింది సుబ్బరామయ్యకు.

"సరే. పంపు. చూద్దాం" అన్నాడు.

అప్పుడే సుమ, ఆమె వెనుక సుధ వచ్చారు. వాళ్ళిద్దరూ రామనాథానికి పరిచయం అయ్యారు. పిల్లలు అటు వెళ్లగానే ఇటు తన గోడు మరోమారు తన మిత్రుడికి వినిపించాడు సుబ్బరామయ్య.

"ఏదో నువ్వు చెబుతున్నావ్ ... భగవంతుడు అనుగ్రహిస్తే పెద్దపిల్ల సమస్య తీరిపోతుందనుకో. ఇక రెండవది చదువుకొంటోంది. అదెంతవరకు చదువుకొంటే అంతవరకు చెప్పించాలని నాకు వుంది. మొగపిల్లడు సుధ వున్నాడు చూశావూ — మరీ పెంకెఘటం అయిపోయాడురా! మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షకు వెళ్లాలని పట్టుబడుతున్నాడు. అందులో ప్యాసయ్యాక మెడికల్ కాలేజీలో చేరాలి. ఇదే పెద్ద సమస్య. కొన్ని కాలేజీల్లో మనలాంటి వాళ్లకు సీట్లు దొరకవు. సీట్లు దొరికే కాలేజీల్లో డొనేషన్లు కట్టాలి. వేలకువేలు ధారపోయటమే. నావల్లకాదు అంటుంటే ఇంట్లోంచి వెళ్లిపోతానని బెదిరిస్తున్నాడు. నెలకు ఏడువందల చిల్లర జీతం వస్తోందన్న మాటేకానీ నెల తిరిగివచ్చేసరికి పైసా మిగలటంలేదు. ఈ యింటి అద్దె ఎంతో తెలుసా ? నూటయాభై. కాస్త కూస్త ఇళ్లు మా ఆవిడకు చాలవు. అదేమంటే మన హోదాను కాపాడుకోవా అంటుంది. ఇక నెల తిరిగేసరికి డాక్టరు వందపైన బిల్లు చేస్తాడు నా శ్రీమతి సగం [illegible]



పిల్లల కాలేజీ ఫీజులనీ, పుస్తకాలనీ, పాకెట్ మనీలనీ — టౌనులోకి ఏ కొత్త ఫ్యాషన్ వచ్చినా - అలాంటివి ప్రప్రథమంగా మా యింట్లో వెలవలసిందే! అన్ని ఖర్చులు పోను మిగిలింది ఇంట్లో వాళ్ళ తిండికే సరిపోతుంది ఇక ఆదా ఎక్కడ ? [illegible]

పెడదామన్నా అంతా కలిసి మూడు నాలుగు వేలకు మించి రాదు. ఇప్పుడే అలాంటివన్నీ తీసేసుకొంటే రేపు అనుకోకుండా ఆడపిల్ల పెళ్లి కలిసివచ్చిందనుకో — ఎవరిస్తారు ? పెద్దలు మిగిల్చిపోయిన స్థిరచరాస్తులు మనకేమైనా వున్నాయా ? వీట్ని గురించి ఆలోచించే పిచ్చివాణ్ణైపోతున్నానంటే నమ్ము. ఇందును గురించే నిన్న ఆఫీసుకు వెళ్లలేదు. రాత్రి నిద్రపట్టలేదు. ఇన్ని సమస్యలు పెట్టుకొని నేనా వుద్యోగం చేస్తున్నాను. రామనాథం! నేను కేవలం అట్టతో చేసిన పులినిరా. ఈ విషయం ఎప్పుడు నలుగురిముందుకూ వెళ్తుందో, నే నెప్పుడు

సామాన్యుని సణుగుడు

అందరం ప్యాసింజర్లమే !

మద్రాసు నగరంనుంచి చాలా రోజులక్రితం ఆంధ్ర దేశానికి సర్కార్ ఎక్స్‌ప్రెస్ యెక్కి వద్దామనుకున్న ప్రయాణికుడు—తన పెట్టె పట్టుకుని రైలు ఖాళీగా వున్నదన్న ఆనందంతో ఒక పెట్టెలోకి యెక్కి అందులో తమిళ పత్రిక మాసిన పుటలు పరిచివున్న ఐదారు సీట్లలో ఒక్కటి తొలగించి కూర్చున్నాడు ప్రయాణీకులు ఒకరే ఒకరేగా రైలు బండీ నిండుతున్నది ... అంతలో కొంచెం మాసిన దుస్తులు, రేగిన క్రాఫింగూ, నోట్లో పొగాకు కిళ్లీ పెట్టుకున్న నడి వయస్కుడొకడు వచ్చి 'రూపాయి'మ్మన్నాడు — టిక్కెట్ కలెక్టర్‌గాని టిక్కెట్ చూపెట్టమన్నట్లు — "ఎందుకేం ?" అన్నాడు ప్యాసింజర్ — 'ఈ సీటు నాది దీన్ని నేను రూపాయి యిచ్చినవాడికే యిస్తాను' అన్నాడు— కాస్త ముష్కరంగా వున్న ఆ 'ఆసామీ' ప్యాసింజర్‌కి వొళ్ళు మండింది. టిక్కెట్ తీశాడు — "చూడు యిది వుందా ? నీదగ్గర లేదుకదూ యిది వున్నవాళ్ళకే యిందులో సీటు" అన్నాడు విజయగర్వంతో. "పోవయ్యా ! టిక్కెట్ చూపిస్తున్నావు ... యిది మదరాసు పైకం యిచ్చి మరీ మాట్లాడమన్న" అర్ధంలో గలగలా వదరాడావతలి మనిషి — ఘర్షణ ప్రారంభమైంది—తోటి పాసింజెర్‌లు "యిచ్చేయండి మాష్టారూ ! రూపాయి డబ్బులికి వాడితో ఘర్షణ ఎందుకు ? మనం ప్యాసింజెర్‌లం. మేమూ అలాగే కొనుక్కున్నాం జాగాని .. ఏం చేస్తాం లోకం తీరే అంత . ప్రయాణం అన్నాక యిలాంటివి మామూలే" అని హితబోధ ప్రారంభించారు. జులుం, దారుణం, అన్యాయం, అక్రమంలాంటి ఎన్నో మాటలు వాడాడు మొదటి ప్రయాణీకుడు. చివరికి పోలీసు రిపోర్టు యిస్తానన్నాడు. "రా ! యిద్దువుగాని" అంటూ సీటు నాదంటున్నవాడు రెక్కపట్టుకు లాగాడు "అయ్యా పోలీసు వస్తే యిద్దర్నీ దింపేస్తాడు . ఆనక రైలు వెళ్లిపోయాకా, మీకు రూపాయికి బదులు మరో పాతిక చేతిచమురు వదుల్తుందన్నా"రు తతిమ్మావాళ్లు — సో ... ప్రయాణికుడు .. అవును "ప్యాసింజెర్లం" అనుకుంటూ వాడి మొహాన రూపాయినోటు విసిరేశాడు .. రైలు కదిలింది ... ప్యాసింజెర్‌లు సర్దుకున్నారు

ఒక్క రైల్లోనేనా ? మనం ప్యాసింజెర్లం కాఫీ హోటల్లో కూడా ప్యాసింజెర్‌లమే. అందాకా ముక్కులో వేలెట్టుకుని, రాత్రి సినిమా నెమరు వేస్తూవున్న సర్వారావుని పిలిచి "ఓ పెసరట్టు - కాస్త రోస్టుగా — అంటే మరీ రోస్టుగా కాదు — వో మోస్తరుగా వేసి దాని మీద - ఏదీ ... కాస్త జీలకర్ర, కొంచెం వుల్లిపాయ . పచ్చి మిర్చి మరీ జాస్తీ వద్దు అల్లంకూడా తగిలించి పట్రా" అంటాం .. అంతా విని .. సర్వర్ "ఓ వుల్లి పెసర్రా . . ట్" అన్న కేకవేసి పోతాడు మంచినీళ్ల గ్లాసులతో నీళ్లు పెట్టేవాడు తన చేతి వ్రేళ్లన్నీ గ్లాసుల్లోకి గ్రుచ్చి తెచ్చి నీళ్లు పారేస్తాడు ఇదేం మన యిల్లా! మనం అక్కడ ప్యాసింజెర్‌లం.. సర్దుకుపోతాం .. ముక్కుమూసుకు జిహ్వాచాపల్యం తీర్చుకుని కళ్లు మూసుకుని దాహం తీర్చుకుని పోవాలి మరి ..ప్యాసింజెర్‌లు అన్నాకా కొన్ని కష్టాలు తప్పవు మరి.

మనం రిక్షాలో ప్యాసింజర్లం సిటీ బస్‌లో ప్యాసింజర్లం ... కండక్టర్‌లు అతని హెల్పర్‌లు సదరు హెల్పర్‌ల హంగుదారులు మనల్ని ఒక్కోసారి శాల్తీల క్రింద, మంచి మూడ్‌లో వున్నప్పుడు ప్యాసింజర్‌ల క్రిందా జమకట్టేసి . లెక్కపెట్టేసి "రాయిట్ పోనీయ్" అంటారు సినిమాలకి డైలాగులు రాసేటంత నేర్పరితనంగా వాళ్లు రెండర్థాల తెనుగు జానపదజాలం అంతా వాడుతూ మాట్లాడుతూవుంటే ఏం చేస్తాం, మనం ప్యాసింజర్‌లం కదా !

అంతే మరి అనుభవిస్తాం . నిజానికి యివాళ రైళ్లు బస్సులు యివన్నీ వచ్చాయి. పూర్వం కాశీకి కాళ్లమీదనేగా పోయేవాళ్లూ అని తృప్తి పడతాం ... అక్కడేనా ? మనం ప్యాసింజర్‌లం .. సినిమా హాల్లోకూడా మనం ప్యాసింజర్‌లమే... పబ్లిల్లోని కిళ్లీ కొట్లు దగ్గర మన స్టేటస్ అదే ప్యాసింజర్‌లమన్నదే... అంతేకాదు తెనుగు సినిమాల ధర్మమా అని యీ మధ్య ఏది. . అదే... దాన్నే మంటారు... "మెరకవీధి"యా? కాదు రెడ్ లైట్ ఏరియావా ?... వుహుం అదేనండి బాబూ !.. అక్కడకూడా మనల్ని ప్యాసింజర్‌లుగానే రిఫర్ చేస్తారని చలనచిత్రముల వల్లనూ అధునిక సాహిత్య పఠనము కారణముగానూ మనం తెల్సుకుంటున్నాం. . అక్కడా బస్ స్టాండులోను, రోడ్డుమీదా అన్ని చోట్లా మనం ప్యాసింజర్లమే... పంచదార కార్డు పట్టుకుని క్యూలో నిలబడతాం - అక్కడ మనం "... ... . ." అలాగే సూపర్ బజారుకి నెయ్యికి, బియ్యానికి, వెళ్తాం అక్కడా మనం "... ... .." పోస్టాఫీసుకి వెళ్తాం... "చిల్లర లేదు ఫో" అంటాడు... లేదా యీ నోటు మాసిపోయింది ఫో అంటాడు. అదీ యిదీ అనకపోతాడా? తాపీగా మనం అడిగిన పదార్థం లేదన్న యదార్థం వెల్లడిస్తాడు ఎందుకనీ మనం ప్యాసింజర్‌లం కనుక... ప్యాసింజర్ అనేవాడు ప్రయాణాల్లో యిబ్బందుల్ని మొదలే వూహించి అనుభవించటానికి సిద్ధంగా రావాలి కనుక... మనం ప్రయాణంలో వుండిపోతామా ? ఉండం .. మన గమ్యంవేపు సాగిపోతాం అవునా ? అంటే మనది గమ్యంమీది 'ఆశ' అన్నమాట. అదే మనం ప్రజాస్వామ్యంలో కూడా ప్యాసింజర్‌లమే లక్ష్యం ఏమిటీ! సామ్యవాదం. అంచేత ప్యాసింజర్‌లుగా మనకి కలిగే యిబ్బందుల్ని "కేర్" చేయకూడదన్న మాట. గమ్యంవేపు .. మనం ధైర్యం గల ప్యాసింజర్‌లుగా... పోవాలన్నమాట. ఎంచేతా మనకి తెల్సు... ప్రయాణంలోనే ఎవ్వరూ వుండిపోరు అంతా యీ చరాచర ప్రపంచంలో పుట్టుట నుంచి గిట్టుట అను గమ్యానికి పోయే ప్యాసింజేరులే.

— [వీరాజీ]

కాలమిచ్చిన తీర్పు

బయట అందరిలో అవహేళన పాలవుతానో అని నాలో నేను మథనపడి చస్తున్నానంటే నమ్ము."

రామనాథం సుబ్బరామయ్య స్థితికి జాలిపడి,

"ఒక్కోసారి మనకు - ఆకాశంనిండా కారు మబ్బులు అల్లుకిపోయి కనిపిస్తాయి. ఇవి ఇలాగే స్థిరంగా ఉండిపోతాయా ? వెలుగు కనిపించదేమో మనకు ఇక అనిపిస్తుంది. కానీ, తర్వాత వాటంతట అవే విడిపోతాయి మబ్బులు అసంభవం అనుకున్న వెలుగూ సంభవం అవుతుంది అలాగే సమస్యలు — వాటి తీవ్రతనుబట్టి చూసుకొంటే మనకు అంతా శూన్యంగానే కనిపిస్తుంది. అలా అని ఊరుకోం. మనసు ఉంది కాబట్టి వాట్ని పరిష్కరించటానికి ప్రయత్నిస్తాం. అయితే కొన్ని కొన్ని సందర్భాల్లో మన ఆలోచనలు ఏం పని చేయవ్. ఆశించినదానికి భిన్నంగా మరేదో జరుగుతుంది. ఏదైనా సుబ్బరాముడూ, నేనొక మాట చెబుతాను — ఇది మనవల్ల కాదు అని దేన్నిగురించైతే అనుకుంటామో దాన్ని విధికి వదిలివేయటమే మంచిది. మనుషులు చేసేవి కొన్ని ఉంటాయి. కాలం నిర్ణయించేవి కొన్ని ఉంటాయి." అంటూ తనకు తోచిన మాటలతో మిత్రుణ్ణి శాంత పరచాలని చూశాడు.

అలాగే సుబ్బరామయ్యా తన మనసును కొంత స్థిమితపరుచుకొన్నాడు.


4

ఆవేళ ఉదయం ఏదో పనిమీద తన అన్నగారింటికి వచ్చింది సీతమ్మ. తీరా వచ్చి చూస్తే ఆ ఇల్లు ఎప్పటిలా కళకళలాడుతూ కనిపించలేదు

తనను చూసీ చూడటంతోనే "వచ్చావా అమ్మా, సీతా ! రా " అంటూ ఆప్యాయంగా పలకరించే అన్నయ్య, "ఏదో ఇంత కాలానికి అంతా ఒక ఊరు చేరుకున్నాం అనుకొంటే — నువ్వు ఊళ్ళో ఉండికూడా మరీ నల్లపూసవైపోతున్నావ్ స్వంత అన్నగారింటికి రావటానికి కూడా నీ వింత భిడియపడతావేం సీతా ?" అని అభిమానంగా మందలించే వదిన, "అత్తయ్య వచ్చిందోచ్" అంటూ తనను చూసి చిందులు వేసే పిల్లలు - అంతా మూగవోయిన దేవుళ్ళలా ఉండటంలో ఆమె మనసు చివుక్కుమంది... 'అన్నయ్యవాళ్ళు ఇప్పుడు ఏవో సమస్యల్లో ఉన్నారు. అవేమిటో ? . అయినా తను ఇటువంటి సమయంలో ఇక్కడికి వచ్చిందేమిటి ?' అని లోలోపల మథనపడుతూ తను ముందు ఎవరి దగ్గరకు వెళ్ళాలో, ఏమని మాట్లాడించాలో తోచక- వచ్చిన దారినే తిరిగి పోదామా, వద్దా ? అన్న సందేహంలో కొట్టుకులాడుతూ హాలులోనే ఒకచోట నిలబడిపోయింది సీతమ్మ.

ఇంతలో లోపలినుంచీ సుజాత వచ్చి, "రా అత్తయ్యా... వచ్చి ఇక్కడ నిలబడిపోయావేం ? అమ్మ లోపల ఉంది." అంటూ సీతమ్మ చెయ్యి పట్టుకొని తల్లి ఉన్న దగ్గరకు తీసుకువెళ్లింది ఆమెను.

(28వ పేజీ చూడండి)


ఏదో ఒక గుడ్డ అని జ్ఞాపకం మాత్రమేనా?
లేక జ్ఞాపకం ఉంచుకోదగిన గుడ్డయా!
జ్ఞప్తి ఉంచుకోండి: నూలుమన్నిక, నూలుగట్టిదనం కలిగిన బిన్నీ కాటన్సు మాత్రమే, ఏడువకుండా వాడినా కూడా, బాగా తట్టుకోగలవు.
బిన్నీ-పటుత్వంతో, తాజా ఫాషన్‌గల నూలు దుస్తులు!
బిన్నీ
BCCM 39 73 TEL

★ సినిమా విశేషాలు ★



'భక్త కన్నప్ప'లో జయమాలిని

తెలుగులో కాళీచరణ్

హిందీలో బాగా ప్రదర్శింపబడుతున్న "కాళీ చరణ్" చిత్రాన్ని తెలుగులో నిర్మించే హక్కును ఒక యాక్టర్... ప్రొడ్యూసర్ కొన్నారని తెలిసింది.

ఒక భక్తుడి పాత్రను అపురూపంగా పోషించిన ఆ నిర్మాత ఎవరో మీరే వూహించండి?

ఆజానుబాహు ఆణిముత్యం!

హీరో కృష్ణంరాజును ఆజానుబాహు అంటే ఎవ్వరికీ అభ్యంతరం వుండదనుకుంటా. ఎందుకంటే అతను ఆరడుగుల మనిషి. ఎత్తుకుదగ్గ అవయవపుష్టి గల భారీ విగ్రహం. ప్లీజింగ్ పర్సనాలిటీ, నవ్వుతూ మాట్లాడడం అతని మంచి లక్షణం. టేస్టుగల నిర్మాత, టాలెంట్ వున్న నటుడు.

కృష్ణంరాజు మాంచి టేస్టుకు మరో నిదర్శనమే "భక్తకన్నప్ప" చిత్ర నిర్మాణం. పురాణ చిత్రాన్ని పూర్తి అవుట్‌డోర్‌లో నిర్మించడం అతని వుత్తమ అభిరుచికి తార్కాణం. కృష్ణంరాజు "భక్తకన్నప్ప" చిత్రం ఆణిముత్యం అన్న నా మాటలతో, అది ముమ్మాటికీ సత్యం అని ఏకీభవించే వాళ్ళు వుండకపోరు.

మూడు పాత్రల్లో కృష్ణంరాజు

అర్జునుడు, తిన్నడు, కన్నప్ప అనే మూడు పాత్రలను కృష్ణంరాజు పోషించారీ చిత్రంలో. మూడు పాత్రలంటే, వేర్వేరు పాత్రలు కాదు. పాశుపతమును కోరి పరమశివుని గూర్చి తపస్సొనరించిన అర్జునుడే ఆ భగవదేచ్ఛవల్ల తిన్నడిగా జన్మించి, కొంతకాలం కండసిరి, కంటెగురి ఆ రెండే ప్రధానంగా జీవించి, శ్రీకాళహస్తీశ్వరునకు ముదమార తన కనులను అర్పించి, అనితరసాధ్యమైన శివసాయుజ్యమును బడసి, "కన్నప్ప" అనే సార్థక నామధేయుడౌతాడు. మనోవాంఛల ఫలసిద్ధి కోసం కఠోర తపస్సుచేసే అర్జునుడిగా. కండసిరి, కంటెగురి అని మొండిగా వాదించిన తిన్నడిగా, సర్వకాల సర్వావస్థలయందు ఆ సదాశివుని స్మరిస్తూ, తన భక్తితత్పరతకు నిదర్శనముగా నిండుమనసుతో తన రెండు కన్నులు ఆ మూడుకన్నుల దేవునికి అర్పించిన భక్తశిఖామణిగా కృష్ణంరాజు నటన అమోఘం. అతని చలనచిత్ర చరిత్రలో యిది మరచిపోలేని అధ్యాయం.

మూఢుడైన తిన్నడికి, ప్రగాఢ భక్తిపరాయణుడైన తిన్నడికి గల వ్యత్యాసాన్ని విశదంగా చూపెట్టిన కృష్ణంరాజు అభినందనీయుడు, ప్రశంసలకు అర్హుడు.

సమవుజ్జీల సరిసమాన నటన

కృష్ణంరాజు కన్నప్ప అయితే, ఆ కన్నప్ప సతిగా అగ్రనటి వాణిశ్రీ, మల్లన్నగా శ్రీధర్, పూజారిగా రావుగోపాలరావు, కోయదొరగా ప్రభాకర రెడ్డి, శివుడిగా బాలయ్య, తదితర పాత్రలను పోషించిన జయమాలిని, ఝాన్సీ, గిరిజారాణిల నటన చక్కగా సాగింది, గొప్పగా కుదిరింది.

సారధికి ప్రత్యేక ప్రశంస!

చిత్రంలో కాశీ పాత్రధారి సారధికి ప్రత్యేక ప్రశంసలివ్వాలి. అతడు పలికిన ప్రతి పలుకు ప్రేక్షకులను గిలిగింతలు పెడుతుంది.

బాపు...రమణలు టాప్!

"భక్తకన్నప్ప" చిత్రాన్ని ఒక మనోహర కావ్యంగా రూపొందించడంలో బాపు, రమణీయ రచనతో రమణ, మనోజ్ఞమైన సంగీతంతో సత్యం, కన్నులపండువైన ఛాయాగ్రహణంతో స్వామి పోటీపడి పనిచేసిన ప్రతిఫలమే ఒక ఆణిముత్యం ఆవిర్భవించడం జరిగింది. "హ్యాట్స్ ఆఫ్ టు బాపు, ది గ్రేట్."



'మనవూరి కథ'లో ఒక సన్నివేశం

ముచ్చటయిన మూడు చిత్రాలు

ఆడపడుచు, కథానాయకుడు చిత్రాలను జనరంజకంగా రూపొందించిన కె. హేమాంబరధరరావు ప్రస్తుతం మూడు ముచ్చటయిన చిత్రాలకు దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

లావణ్య పిక్చర్స్‌వారి "ముగ్గురు మూర్ఖులు" చిత్రానికి, ఆర్. కె. ఆర్ట్స్‌వారి "మన వూరి కథ" చిత్రానికి, సుభాషిణీ కంబైన్స్‌వారి "మహామ భావుడు" చిత్రానికి చిత్రానికీ వున్న వ్యత్యాసం ఎంతటిదో, ఆ చిత్రాలన్నిటినీ జనరంజకంగా మలచడంలో హేమాంబరధరరావు అంతటి కౌశల్యాన్ని ప్రదర్శిస్తున్న నిజాన్ని ప్రేక్షకులు అవునవకమానరు.





శ్రీశ్రీ రాసిన సర్కస్ పాట!

ఎన్నో అభ్యుదయ గీతాలను, విప్లవ గీతాలను రచించిన శ్రీశ్రీ పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్ వారి "రామరాజ్యంలో రక్తపాతం" చిత్రానికిగాను ఒక సర్కస్ పాటను సృష్టించారు."

"జగమంతా ఒక సరకస్సు
జనులందరికీ శుభమస్తు" అనెడి పాటను, మహదేవన్ సారధ్యంలో బాలు బలేగా పాడారు.

"రామరాజ్యంలో రక్తపాతం" వర్ణ చిత్రం షూటింగు మార్చి 17న ప్రారంభం. జూన్‌లో విడుదల అని, ద్విపాత్రాభినయం చేస్తున్న కృష్ణ చెప్పారు. ఈ చిత్రానికి పుష్పాల, కోటగిరి గోపాలరావు, మోదుకూరి జాన్సన్ సాంకేతిక శాఖలకు ఆధిపత్యం వహిస్తున్నారు. కథ, దర్శకత్వం పి. సాంబశివరావుగారిది. చిత్రంలోని ముఖ్య పాత్రలను విజయనిర్మల, లత, జయమాలిని, జగ్గయ్య, గుమ్మడి, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, చలం మరియు 'షావుకారు' జానకి పోషిస్తున్నారు.

హీరో కృష్ణకు బాలు, రామకృష్ణ ప్లేబాక్ పాడగలరని, నిర్మాత జి. ఆదిశేషగిరిరావు చెప్పారు.

కృష్ణ అంటె ప్రజలకు ఎంత ఇష్టమో

ఈమధ్య ఆంధ్రదేశం పర్యటించాను. వారం రోజులు అనేక కేంద్రాలకు వెళ్లాను. హీరో కృష్ణ అంటె ప్రజలకు ఎంత యిష్టమో తెలుసుకున్నాను. కృష్ణపట్ల లక్షలాది ప్రజలకు సదభిప్రాయం వున్న నిజాన్ని చెవులారా విన్నాను. ఇందరి ప్రేమకు పాత్రమయిన కృష్ణను "నాచురల్ స్టార్" అనడం న్యాయమేగదా!

కొత్త చిత్రాల జోరు

హీరో కృష్ణ అంగీకరించిన కొత్త చిత్రాలలో విభిన్న మనస్తత్వం కలిగిన పాత్రలను ఆయన పోషిస్తున్నారు. ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ అధినేతలు సుబ్బానాయుడు, సుధాకర్ నిర్మిస్తున్న చిత్రంలో కృష్ణ, శారద నటిస్తున్నారు. కె. బాపయ్య దర్శకుడు.

వెంకటరమణా పిక్చర్స్ అధినేత భాస్కరరావు నిర్మిస్తున్న "జన్మ జన్మల బంధం" ప్రారంభమైంది. కృష్ణ, వాణిశ్రీ నటిస్తున్న యీ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

శ్రీ బాలాజి వెంకటేశ్వర ప్రొడక్షన్స్

భాగ్యనగరం నివాసి "సౌభాగ్యవతి" చిత్ర నిర్మాత నాగభూషణం నెలకొల్పిన చిత్ర నిర్మాణ సంస్థ ఒక వర్ణచిత్రాన్ని తలపెట్టింది. మోదుకూరి జాన్సన్ రాసిన కథను ఎంపిక చేసింది. మాటలను ఆయనే రాస్తారు.

హీరో కృష్ణ ప్రధాన పాత్రను పోషించ, సహాయ పాత్రలను మురళీమోహన్, జగ్గయ్య, గుమ్మడి, రాజబాబు, మంజుల, జయసుధ, రమాప్రభ, శాంతకుమారి, ఛాయాదేవి నిర్వహించగలరని, నిర్మాత నాగభూషణం చెప్పారు.

ఈ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, లక్ష్మణగోరే ఛాయాగ్రహణాన్ని చేపట్టారు. దర్శకత్వం కొత్త వ్యక్తికి యివ్వబడింది. పేరుబంగారాజు.

ఎవరీ బంగారాజు?

స్వర్గీయ హెచ్. ఎమ్. రెడ్డిగారి చిత్రాలకు సహాయ దర్శకుడుగా వుండి, కన్నడ రంగంలో దర్శకుడుగా ప్రసిద్ధి బడసిన తెలుగువారే యీబంగారాజు.

రాబోయే కృష్ణ చిత్రాలు

రాబోయే మాసాలలో విడుదలయ్యే కృష్ణ చిత్రాలు ప్రజలను ఆకర్షిస్తూ, ఆనందపరుస్తాయి.

ఎస్. వి. మూవీస్‌వారి "కొల్లేటి కాపురం" వర్ణ చిత్రంలో కృష్ణ పశువుల డాక్టరుగా, గ్రామాభ్యుదయవాదిగా నటించారు. కొల్లేరుసీమ యొక్క జీవిత విధానాన్ని, అక్కడి మనుష్యుల మనస్తత్వాన్ని దర్శకుడు తిలక్ ఎంతో నాచురల్‌గా చిత్రీకరించారు. హీరో కృష్ణ డాక్టరు పాత్రను ఎంతో హుందాగా నటించారు. ఈ చిత్రాన్ని బుజ్జి, శ్రీమన్నారాయణ నిర్మించారు.

ఆర్. కె. ఆర్ట్స్‌వారి "మన వూరి కథ" వర్ణ చిత్రంలో రైతుబిడ్డగా, మంచిని పెంచే పోరుడుగా, ఆదర్శ ప్రేమికుడుగా కృష్ణ నటించారు. రంజిత్‌కుమార్ సమర్పించు, రామచంద్రరావు నిర్మించు "మన వూరి కథ" చిత్రం అందరినీ ఆకర్షించగల కథావస్తువును బడసియుంది. ఈ చిత్రానికి కె. హేమాంబరధరరావు దర్శకుడు.



'పొరుగింటి పుల్లకూర'లో
జయచిత్ర, మురళీమోహన్



'ఆరాధన'లో జగ్గయ్య

అమరా రామసుబ్బారావు నిర్మించిన "మనస్సాక్షి" చిత్రం కృష్ణ నటనకు పేరు నార్జించిపెడుతుంది. ఈ చిత్రానికి పి. సాంబశివరావు దర్శకుడు.

చిత్ర చిత్ర ప్రవర్ధమానుడు

"తిరపతి" చిత్రంలో మురళీమోహన్ నటించే రోజుల్లో, ఒక్క దాసరి తప్ప, తతిమ్మా వాళ్లందరూ చప్పరించిన సంఘటన నాకు బాగా గుర్తుంది. అలా చప్పరించినవాళ్ళే, యీనాడు మురళీమోహన్ ప్రగతిని ప్రశంసిస్తున్నారు.

కార్యదీక్ష, పట్టుదల వున్న మనిషి తన ధ్యేయంలో విజయాన్ని సాధించగలడని మురళీమోహన్ నిరూపించాడు.

ఇప్పుడు మురళీమోహన్‌కు పరిశ్రమలో డిమాండ్ వున్నదంటె, ప్రేక్షకులు అతడ్ని లైక్ చేస్తున్నారన్నమాట. చిత్ర చిత్ర ప్రవర్ధమానమవుతున్న మురళీమోహన్ 1977 నాటికి అగ్రశ్రేణి హీరో కాగల సమర్థతను పొందియున్నాడు.

ప్రస్తుతం మురళీమోహన్ నటిస్తున్న చిత్రాలు: "నిజం నిద్దరపోదు, జ్యోతి, ముద్దబంతి పువ్వు, పొరుగింటి పుల్లకూర, మంచి మారాజు, నేరం నాదికాదు, ఓ మనిషి తిరిగి చూడు, దేవుడు చేసిన బొమ్మలు, ఆమె ఆడదే, వస్తాడే మా బావ, వెలుగొచ్చింది, భారతనారీ వర్ధిల్లు." ఇవిగాక మరో నాలుగు వున్నాయి.



'ఉత్తమురాలు'లో రాజశ్రీ

సినిమా

"సెక్రటరీ" చలనచిత్ర జగత్తులో కని, విని, ఎరుగని సంచలనాన్ని సృష్టించడం తథ్యము.

సెక్రటరీ

వేలాది పాఠకుల అమోఘ ఆదరణకు పాత్రమయిన "సెక్రటరీ" నవలను, విఖ్యాత చిత్ర నిర్మాత రామానాయుడు వర్ణ చిత్రంగా నిర్మిస్తున్న విషయం ప్రేక్షకులకు తెలుసు.

అగ్రనటుడు - అగ్రనటి

అక్కినేని, వాణిశ్రీ కలిసి నటిస్తున్న "సెక్రటరి" వర్ణ చిత్రం తెలుగు చిత్రాల కలెక్షన్లను (లోగడ చిత్రాలు) అధిగమించగల అర్హతను బడసియున్న నిజాన్ని ప్రేక్షకులు నిజం చేస్తారు.

రాజశేఖరంగా "నటసమ్రాట్" అద్వితీయంగా నటించ, జయంతిగా "కళాభినేత్రి" అద్భుతంగా నటిస్తున్నారు. సహాయ పాత్రలను గుమ్మడి, సత్యనారాయణ, రాజబాబు, అల్లురామలింగయ్య, గిరిబాబు, కె. వి. చలం, జయసుధ, కాంచన, గిరిజ, రమాప్రభ మరియు శాంతకుమారి పోషిస్తున్నారు.

టెక్నికల్ పవర్

"సెక్రటరీ" చిత్రానికి ఆచార్య ఆత్రేయ, మహదేవన్, విన్సెంట్, జి. వి. సుబ్బారావు తమ పూర్తి పవర్‌ను ప్రదర్శిస్తున్నారు. సురేష్ అధినేతకు "సెక్రటరీ" సూపర్‌హిట్ చిత్రం అవుతుంది. నవయుగ విడుదల.



'ప్రేమబంధం'లో శోభన్, వాణిశ్రీ



'జ్యోతి'లో జయలక్ష్మి, గిరిబాబు

ఒకే చిత్రంలో నలుగురు హీరోలు

హిందీ చిత్రాలవలె, తెలుగు చిత్రాలలో కూడా భారీ తారాగణం పాల్గొనే సంఘటన జరిగింది.

శ్రీరామకృష్ణ చిత్ర (ఎన్. మనోహర్ నిర్మాత) ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న చిత్రంలో నలుగురు కథానాయకులు నటిస్తున్నారు.

"నటరత్న" ప్రధాన కథానాయకుడు, మిగతా మూడు పాత్రలను కృష్ణంరాజు, రామకృష్ణ, శ్రీధర్ పోషిస్తున్నారు.

ఈ చిత్రం యొక్క రెండవ షెడ్యూలు మార్చి 9 నుండి వరుసగా పది రోజులు జరిగితే, ఏడు రీళ్ల తయారవుతుంది.

కథ, మాటలను ఆరుద్ర వ్రాయ, సినిమా అనువాదం, దర్శకత్వంను సి. ఎస్. రావ్ నిర్వహించ, ముత్యాల ముగ్గు హీరో ఇషాన్‌ఆర్య ఛాయాగ్రహణాన్ని చేపట్ట, రాజేశ్వరరావు సంగీతానికి, కృష్ణారావు కళకు సారథ్యం వహిస్తున్నారు.

పై చిత్రంలో నలుగురు హీరోలతోబాటు, నాగభూషణం, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, పద్మప్రియ, ప్రభ, శరత్‌బాబు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్ర నిర్మాణ కార్యక్రమాలను విజయా జగన్నాథ్ నిర్వహిస్తున్నారు.

సురేష్‌లో రాజేష్

"సోగ్గాడు" చిత్రాన్ని రాజేష్‌ఖన్నా చూచి అన్న మాటలను యధాతథంగా పాఠకులకు తెలుపుతున్నాను

"క్యా కియా, రామానాయుడుజీ. మై జరూర్ కామ్‌కర్తాహూ : ముజే బహుత్ అచ్ఛీ రోల్‌హై ఏ సోగ్గాడు." అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.

అన్నపూర్ణా స్టుడియోస్‌లో "సెక్రటరీ" వర్ణ చిత్ర నిర్మాణం రాకెట్‌వేగంతో జరుగుతూ వుంది. ఏప్రిల్‌లో "సెక్రటరీ"ని విడుదలచేసి, ఒక నెలంతా హిందీ "సోగ్గాడు" స్క్రిప్టుమీద పనిచేసి, జూన్ నుంచి చిత్ర నిర్మాణం చెయ్యడానికి రామానాయుడు నిర్ణయించారు.

అభిరుచి వున్న నిర్మాత, మంచి మనసున్న మనిషి గాబట్టే, నాయుడుగారికి పట్టిందల్లా బంగారం అవుతూంది

'ప్రేమాయణం'లో రోజా, రాజబాబు





జెమినీ టీ

రుచికి రాజమకుటం ఈ టీ



ఇదుగో సిరులెన్నో ఉప్పొంగే జెమినీ టీ.
రాజదర్బారు యొక్క అనుభవం చవిచూస్తారు మీరు.
ఆ దర్జా రాసికి చెందిన చిక్కని టీ.
అందుకే మీకు మరిన్ని కప్పులనిస్తుంది
ఇది మీరు ఉత్సవం జరుపుకునేలాంటి పొదుపు.
ఇంకనుంచి ఉత్సాహంతో ఉవ్విళ్ళూరండి, జెమినీటీతో.

జెమినీటీ టాటా-ఫిన్లే వారిది.

dCA/TFGT/2c Tel.

సినిమా

సత్యం, శివం, సుందరం


ఇది శ్రీ కళా మందిర్ కంబైన్స్ నిర్మిస్తున్న చిత్రానికి పెట్టిన పేరు పాత, క్రొత్త నటీనటుల కలయికతో తయారయ్యే ఈ చిత్రం తొలి పాట రికార్డింగ్ మార్చి 11న జెమినీ రికార్డింగ్ థియేటర్లో జరిగింది "ప్రేమంటే సత్యం, శివం, సుందరం, మనసుంటే ప్రతి హృదయం ప్రేమ మందిరం" అనే పాటను బాలసుబ్రమణ్యం పాడగా, చక్రవర్తి రికార్డ్ చేసారు

ఉగాది నుంచే షూటింగ్

తెలుగు సంవత్సరాది, ఉగాది పర్వదినాన "సత్యం – శివం – సుందరం" చిత్రం షూటింగ్ ప్రారంభమౌతుందని, ఒకే షెడ్యూల్లో మొత్తం చిత్రాన్ని పూర్తి చేయాలనుకుంటున్నామని నిర్మాతలు వి నారాయణమూర్తి, పి వి రమణ చెప్పారు నట ప్రపూర్ణ కాంతారావు, పద్మనాభం, మాడా, హలం, రాజశ్రీ, లక్ష్మీకాంత్, శేఖర్, రాజేంద్ర ప్రసాద్, కుమారి స్వాతి మరియు ఇంకొందరు క్రొత్త తారలు నటించే ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతం, ప్రకాష్ ఛాయాగ్రహణం, వీరప్ప కూర్పు సమకూరుస్తున్నారు

పాటల రచయితగా, మాటల రచయితగా వేటూరికి మాంచి పేరుంది ఎన్నో పెద్ద సంస్థలకు అజ్ఞాతంగా, పరోక్షంగా తన కలాన్ని అందించారు వేటూరి ఇమాజినరీ బ్రెయిన్ వుంది అనుభవం వుంది ఎన్ని వున్నా వాడుకునేవాళ్లు కరువైనపుడు, ప్రతిభ బయటపడే అవకాశ మెలా వుంటుంది? వేటూరి లాంటి విద్వత్తు వున్న వ్యక్తిని తగు రీతిలో వుపయోగించుకోవాలనే ఆలోచన శ్రీ కళామందిర్ కంబైన్స్ అధినేతలకు కలిగింది దాని ఫలితమే వేటూరి ఈ చిత్రానికి రచన, దర్శకత్వం నిర్వహించే సదవకాశం కల్గింది జీవితంలో చిన్నా, పెద్దా తప్పని సరిగా, తెలుసుకోవల్సిన పరమసత్యాన్ని ప్రబోధించడమే ప్రధానాంశంగా గల ఈ చిత్రానికి కై. యం నాయుడు సమర్పకులు

– శ్రీనివాస్



'అల్లుడొచ్చాడు'లో రామకృష్ణ, జయసుధ

కాలమిచ్చిన తీర్పు

(22వ పేజీ తరువాయి)

మేనకోడలి చొరవకు అభిమానానికీ ఎంతో సంతోషించినా – ఆ పిల్ల ముఖంలోకి ఎక్కువసేపు చూడలేకపోయింది సీతమ్మ ఎందుకంటే సుజాత దగ్గరయినప్పుడల్లా తానేదో నేరం చేసినట్లు తోస్తుంది ఆమెకు 'దానిమీద ప్రేమ, జాలీ ఉండి కూడా తాను ఏ సహాయం చేయలేని అసహాయ స్థితిలో ఉన్నానేమా?' అన్న చింత వెంటనే పునరంకుర మవుతుంది మనసులో

"సమయానికి వచ్చావు రా సీతా" అని మరదల్ని మామూలుగానే పలకరించి పీట వేసి కూర్చోబెట్టింది సుందరి

"ఏమిటి వదినా, ఈవేళ ఇంట్లో అందరూ అలా ఉన్నారు?" మనసులో మాటను దాచుకోలేక అడిగేసింది సీతమ్మ

"ఎలా ఉన్నాం? అందరం బాగానే ఉన్నాంగా?" జీవం లేని నవ్వు నవ్వింది సుందరి

"రోజూ మీ యిల్లు ఎలా వుండేదీ నాకు తెలియదనుకుంటున్నావేమిటి వదినా? అన్నయ్య ఎన్నడైనా తన యింటికి వచ్చిన నన్ను చూసీ చూడనట్లు ఊరుకుండేవాడూ? నువ్వుమాత్రం? లేని ఉత్సాహాన్ని నటించి నన్ను మాటలతో మభ్య పరచాలని చూడటంలేదూ? వదినా! నామాట విని విషయమేమిటో చెప్పు మీ కష్టసుఖాలలో పాలుపంచుకోకపోవటానికి నేనేమీ పరాయిదాన్ని కాదు కద? అన్నయ్య నాకు దేవుడితో సమానం ఆయన నన్ను ఎన్ని ఆపదల్లో ఆదుకోలేదూ? నీ హృదయమూ మంచిదికాబట్టి అన్నయ్యతో సహకరించ గలిగావ్ లేకపోతే నేనేమైయుండేదాన్ని వదినా?" గతాన్ని తలుచుకొని కన్నీటి పర్యంతమైంది సీతమ్మ

"జరిగిపోయింది ఎందుకులే సీతా! అనుకుంటున్నావే కానీ – అసలు నిన్ను మేం ఏమాదుకున్నామని? యేదో నీ భర్త మిగిల్చిపోయిన ఆ కొద్ది ఆస్తితో నీ బ్రతుకేదో నువ్వు బ్రతుకుతున్నావ్, ఆ ఒక్క మగబిడ్డను పెట్టుకొని అంతేకాని ఇందులో మా మెహర్బానీ యేముందని? నీకు మామీద అంత విశ్వాసం వుండటానికి కారణం–నీది వెన్నపనసు సీతా!" వున్న మాటేమో దాచుకోకుండా అనేసింది సుందరి

వాళ్ళిద్దరూ యెప్పుడు కలుసుకున్నా ఒకళ్ళ మంచితనాన్ని ఒకళ్లు స్తుతించుకోవటంతోనే సరిపోతుంది అదేమిటో లోకసహజంగా వదినా మరదళ్ళ మధ్య వుండే సూటిపోటి మాటలు, ఎద్దేవాలు, హేళనలు వాళ్ళిద్దరి మధ్య మొదట్నుంచీ కూడా లేవు లోగడ సీతమ్మ భర్త ప్రవర్తనకు విసిగిపోయి తం. బిడ్డతోసహా వచ్చి అన్నగారింట్లో చాలారోజులు వుంది అప్పుడూ ఆ యిద్దరిమధ్య యెలాంటి పనస్పర్థలు తలయెత్తలేదు అందుకు కారణం ఒకవిధంగా సీతమ్మేనేమో ఆమెకు బిడియంతోపాటు సహనము యెక్కువే లోలోపల తాను బాధపడుతున్నా ఎటువంటి సందర్భంలోనూ ఎదటివాళ్ళు నొచ్చేట్లు మాట్లాడదు కొన్ని కొన్నిసార్లు సుందరే తొందరపడి ఒకమాట అన్నా సీతమ్మ ఓర్పు వహించేది తర్వాత ఆ మరదలి మంచితనంచూసి వదినగారే లోలోపల పశ్చాత్తాప పడేది తిరిగి మనసువిప్పి మాట్లాడటం మొదలు పెట్టేది

అప్పటి ఆ యింటి సంగతులు ఒకటికి రెండుసార్లు అడిగేసరికి సీతమ్మకు అసలు విషయం చెప్పక తప్పిందికాదు సుందరికి

"ఇంతకాలం ఏమోకానీ, సీతా, యిపుడు మాకు ప్రతి ఒక్కటీ సమస్యగానే తయారయి కూర్చుంటోంది పెద్దపిల్ల పెళ్ల ఒకటా?"

సుందరి ఆమాట అనటంతోటే సీత ముఖం నల్లగా మారిపోయింది ఇక వదినగారి ముఖంలోకి చూడలేక తల దించేసుకొంది ఆమె

లోగడ సుజాతను గురించి సీతమ్మను అడిగాడు సుబ్బరామయ్య అప్పుడు రమేష్ చదువుసంధ్యలు లేక జులాయిగా తిరుగుతున్నాడు తన కూతురు సుజాతను చేసుకొనేటట్లయితే అతడి చదువు పూర్తిచేయించి ఏదో బ్రతుకుతెరువు చూపిస్తానన్నాడు

రమేష్‌ది ఏదో కుర్రతనం ఇప్పటి యీ దురలవాట్లు, చేయివాటంతనం పెద్దయ్యాక వాటంతట అవే పోవచ్చునన్న ఆశ, ఏదోవిధాన తన పెద్దకూతురికి పెళ్లయిందనిపిస్తే చాలు ఆ తర్వాత దాని నుదుటి గీతలో యెలా వుంటే అలా జరుగుతుందన్న మొండినమ్మకం – ఇవి మనసులో పెట్టుకొనే చెల్లెల్ని అలా అడిగాడు సుబ్బరామయ్య

అందుకు సీతమ్మ విలవిలలాడిపోయింది "కళ్ళతో చూస్తూ – నీ బిడ్డను ఊబిలోకి



Creative Unit A 2215 Tel

దింపొద్దు అన్నయ్యా'' అంటూ హెచ్చరించింది ''కన్నతల్లిని — నేనే వాడి విషయంలో నిరాశ చేసుకున్నాను పూర్తిగా అన్నీ తెలిసి నీ అంతరంగాన్ని నువ్వు మొనం చేసుకోవద్దన్నయ్యా'' అంటూ ప్రాధేయపడింది

''అదికాదమ్మా సీతా, నేను సుజాతకు కన్న తండ్రిని ''

''నిజమే అన్నయ్యా సుజాత పెళ్లి నీకు ఎలకు మించిన సమస్యే కాదనను అయినా ఎవరి అదృష్టం ఎవరు చూడవచ్చారు సుజాత స్వభావం నాకు తెలుసు అదెంతో ఉత్తమురాలు అలాంటిది నా కోడలు అవుతుందంటే నేనెంతో సంతోషిస్తాను కానీ, చూస్తూ చూస్తూ దాని గొంతు కొయ్యటానికి నేను ఒప్పుకోను ''

''రమేష్ ఏదో ఒకనాటికి మారదంటావా సీతా ?''

''వాడి కొన్ని కొన్ని అలవాట్లు మారితే మారవచ్చు నన్నయ్యా ఎందుకంటే నేను ఇప్పుడు వాడి చేతికి డబ్బు అందకుండా ఏర్పాట్లు చేశాను చుట్టపక్కాల ఇళ్ళకు ఎవరూ రానివ్వటంలేదు వీడి వెయ్యివాటం చూశారుగా ? అందుకే ఎవరి జాగ్రత్తలో వాళ్ళు ఉంటున్నారు డబ్బు కటకట వచ్చేసరికి వాడు ఇరకాటాన పడిపోతాడు ఇపుడున్న దురలవాట్లు కొన్ని తగ్గిపోవచ్చు అయితే, అన్నయ్యా, మనస్తత్వం! — ఇప్పుడు మనందరి వత్తిడివల్ల వాడు సుజాతను కట్టుకున్నా తర్వాత వాళ్ళ కాపురం ఎంతో కాలం సాగదు ఇది నేను రూఢిగా చెప్పగలను పెళ్లి లేకపోయినా అది నిశ్చింతగా ఉంటుంది నీ ఇంట్లో అంతేకానీ దాని మెడకు ఈ ఉరితాడు తగిలించి బలవంతాన ప్రాణం తియ్యకు ''

సీతమ్మ తన మేనకోడలి మంచి కోరే అలా చెప్పింది సుబ్బరామయ్య కూడా చెల్లెలి మాటల్లోని నిజా నిజాలను గుర్తించి అంతటితో ఆ ప్రసక్తి వదిలేశాడు

మేనత్త అయిన తనే అలా నిర్మోహమాటంగా మాట్లాడింది ఇక సుజాతకు ఎలా పెళ్లవుతుంది? ఎవరు చేసుకుంటారు ? — ఈ ఆలోచన వచ్చే తన పెద్ద మేనకోడలి మాట వచ్చినప్పుడల్లా వలలో పడ్డ చేపలా గిలగిల కొట్టుకుంటుంది సీతమ్మ మనసు

మరదలి ముఖ కవళికలనుబట్టే ఆమె అంతరంగాన్ని తేలిగ్గానే గ్రహించుకొంది సుందరి అందుకే మాట మార్చివేసింది

''ఏదో మాట వరసకు అన్నాను తప్పితే ఆడపిల్లల పెళ్లిళ్ళు మా కంత పీకెలమీద లేవనుకో పోతే ఇప్పుడు వచ్చిన చిక్కల్లా సుధ చదువు వాడికి మొదట్నుంచీ డాక్టరీ చదవాలని ఉంది అది చదవాలంటే ముందు ఎంట్రెన్స్ పరీక్షకు వెళ్లాలి ఆ పరీక్ష ఫీజు కట్టేది రేపే ఆఖరి రోజట 'ఆ చదువు నావల్ల కాదు ఎంట్రెన్స్ పరీక్ష ప్యాసయినా మెడికల్ కాలేజీల్లో సీటు దొరకటమే పెద్ద సమస్య చాలా డబ్బు ఖర్చవుతుంది.' — అంటారు వాళ్ళ నాన్న లేదు నేను అదే చదవాలి అంటాడు వాడు ఇద్దరూ పట్టుబట్టి కూర్చు

కాలమిచ్చిన తీర్పు

న్నారు రాత్రి ఎవళ్ళం భోంచేయలేదు '' ఉన్న విషయం చెప్పింది

''అలాగా! అంత మనసు పడుతున్నప్పుడు వాడు కోరుకున్నది చదివించటమే ఉత్తమం వదినా నిజంగా మీవాడు ఎంతో తెలివికలవాడు! నా బిడ్డే ఇలా చదువుమీద శ్రద్ధ చూపించి ఉంటే వాడు కోరుకున్నది నా సర్వస్వం ధారపోసయినాసరే చెప్పించే దాన్ని కానీ, నాకా అదృష్టం లేదనుకో ''

''నువ్వన్నమాట నిజమే సీతా కానీ, మా ఇంటి పరిస్థితి నీకు తెలియందేముంది ? కడుపు చించుకొంటే కాళ్ళమీద పడుతుంది ఆయన అంత సంపాదిస్తున్నా మేం ఇతరంగా పైసా వెనక వేయలేకపోయాం! నేనా శారీరకంగా ఆనారోగ్యాల పాలయ్యాను ఆయనేమో మానసికంగా కృంగిపోతున్నారు ఒక్క మగపిల్లడి చదువు గురించే ఇంత తల్లక్రిందులైపోతుంటే రేపు ఆ ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్ళు జరిగేదెట్లా సీతా ?'' — ఇక సుందరికీ కన్నీళ్ళు ఆగలేదు

''ఇలా అధైర్యపడి చేసేదేముంది వదినా ? అల్లుకున్న చిక్కుల్లోంచీ బయటపడే మార్గం వెదుక్కోవాలిగాని '' అంటూ తనకు తోచిన విధంగా ధైర్యం చెప్పింది సీతమ్మ

ఇంతలో అక్కడికే వచ్చి సీతమ్మ పక్కనే మరో పీట వాల్చుకొని కూర్చున్నాడు సుబ్బరామయ్య

''ఏం చేద్దామనుకుంటున్నా వన్నయ్యా మరి సుధ విషయం ?'' తన అన్నయ్యను అడిగింది సీతమ్మ

''అదే తోచటంలేదు సీతా !'' అన్నాడు సుబ్బరామయ్య అయోమయంగా

''ఒక ఆఫీసరువైయుండీ — నువ్వు నీకొడుకు విషయంలో ఉపేక్ష వహిస్తున్నావేం అన్నయ్యా ? రేపు వాడు ఆ ఎంట్రెన్స్ ప్యాసైతే — మనకు దగ్గర — గుంటూరులో సీటు దొరకదంటావా ?''

''నేను ఆఫీసరునైతే నా ఆఫీసువరకే అంతే కానీ, బయటకూడా నామాట చెల్లాలంటే ఎలా ? అదీకాకుండా సీతా, ఇపుడు వెనకటిలాలేదు పరిస్థితి చదివేవాళ్ళు వేలసంఖ్యలో వుంటే కాలేజీల్లో వుండే సీట్లు వందల సంఖ్యల్లో ఇక వీట్నే గురించి రికమండేషన్లు, పోటీలు — ఎంత హంగామా అని! పైకి యెలా మాట్లాడుతున్నా సుధమీద నాకు మాత్రం ప్రేమ లేదనా ? ఒక్కగానొక్క మగబిడ్డ—వాణ్ణి చదివించి, రేపు వాడు ప్రయోజకుడై నలుగురిలో నిలబడితే చూసి ఆనందించాలని నాకు మ్మాత్రం లేదా ? ఉందమ్మా! అయితే చెరువులో గేదెను పెట్టి కొమ్ములు చూసి బేరం చేయకూడదు ఒక పని చేయ సంకల్పించినప్పుడు దాని పూర్వాపరాలు ఆలోచించాలి నిరుడేమయిందో తెలుసా ? యీ వూరి తహసీల్దారు కొడుకు యిలాగే మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షకు వెళ్లి — ప్యాసైయ్యాడుకూడా

వాళ్ళది వున్నత కుటుంబం పెద్ద పెద్ద హోదాలు కలవాళ్ళు బంధువులు అయినా గవర్నమెంటు కాలేజీలో సీటు దొరికిందా ? చివరకు డబ్బున్నవాడు కాబట్టి కొన్నివేలు డొనేషను కట్టి కాకినాడ కాలేజీలో చేర్పించాడు అన్ని హంగులు వున్నవాళ్లే అంత తిప్పలుపడితే మనలాంటివాళ్ళు ఎంత ? ఇపుడు సుధని ఎంట్రెన్స్ పరీక్షకి పంపితే అన్ని విధాల చెడతాడు దాని రిజల్ట్సు వచ్చేసరికి ఏ జూన్నెలో అవుతుంది అప్పటికి డిగ్రీ కాలేజీల్లో ఎడ్మిషన్లు పూర్తయిపోతాయి ఉభయభ్రష్టత్వం యీడాది చదువు వృధా అయిపోతుంది అయినా మనదగ్గర సొమ్ముతు లేనప్పుడు వెర్రి ఆశలకు పోతే ఎలా ? ఒకనెల్లో జీతం అందటం నాలుగురోజులు ఆలస్యమైతేనే ఇంట్లో నానా యిబ్బందులూ పడే నేను ఒక్కసారిగా అంత మొత్తం ఎలా తేను ? సుధకు నేను నయానా భయానా చెప్పిచూస్తు న్నాను కానీ, వాడు నామాట వినటంలేదు నువ్వయినా ఒకసారి చెప్పిచూడు సీతా !'' అంత చెప్పాడు సుబ్బరామయ్య

''నాకెవరూ చెప్పనక్కరలేదు ఇంత చేతకాని తల్లిదండ్రుల కడుపున పుట్టినందుకు ఏడుస్తూ కాలం గడుపుతాను '' అని చటుక్కున అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు సుధాకర్ ఇందాకటిన్నుంచీ అతడు గోడ ప్రక్కన నిలబడి అంతా విన్నాడు ఇక పట్టలేక తను అనదలుచుకున్నదేమిటో అనేశాడు

'తమ మాటలు విన్నాడు వాటి సారాంశమూ గ్రహించేవుంటాడు వివేకం వుంటే వాడే యీ ఇంటి పరిస్థితుల్నీ, తన మనసును అర్థం చేసుకుంటాడు ఇదీ ఒకందుకు మంచిదేలే' అనుకున్నాడు సుబ్బరామయ్య అతడి మనసుకు కొంత తెరిపి దొరికినట్లైంది అంతటితో

సీతమ్మ — యెటూ యేమీ మాట్లాడలేక పోయిందిక


ఎలాగైతేనేం ఆ యింట్లో చెలరేగిన తుఫాను యెంతవరకు వెళ్తుందో అని అందరూ భయపడ్డారు కానీ, వచ్చినట్లే వచ్చి చివరకు దానంతట అదే తగ్గిపోవటంతో కొంత ప్రశాంతత ఏర్పడిందక్కడ

తన యింటికి సీత మామూలుగా రాదు ఏదో ముఖ్యమైన పనుంటేనే వస్తుంది అలాంటిది ఆవేళ ఆకస్మాత్తుగా వచ్చిందామె మరి అది వచ్చిన పనేమిటో ? సీత విషయంలో సుందరి ఏమీ అనుకోకపోయినా ఆమె కొన్ని సందర్భాలలో మాట తూలుతూంటుంది సీత మనసు ఎక్కడ చివుక్కుమంటుందో ? పరిస్థితి అంతవరకు వెళ్లటం దేనికనే ''రా సీతా, గదిలో మాట్లాడుకుందాం'' అని లేచాడు

''అయ్యో, మరిచేపోయాను రాకరాక మా యింటికివస్తే నీకు కనీస మర్యాదకూడా చేయకుండా కూర్చుండిపోయాను సీతా, వెళ్లి నువ్వు, మీ అన్నయ్య మాట్లాడుకొంటూవుండండి నేనిలోగా కాఫీ తయారుచేసి తెస్తాను'' అంటూ సీతతోపాటు సుందరి లేచింది

ఇద్దరూ గదిలోకి వచ్చారు సుబ్బరామయ్య రేడియో టేబిల్ముందు కూర్చొని, ప్రక్క కుర్చీలో సీతను కూర్చోమన్నాడు

[ఇంకా వుంది]


రమాప్రభ సమర్పించు
కరుణా-చిత్ర
లక్ష్మీదీపక్ దర్శకత్వంలో
వింతయిల్లు-సంతగోల
నిర్మాతలు
కె.కమలాకరరావు
ఆనంద్
నిర్వహణ: ఎం.దయానంద్‌రావు
రఘురామా ఫిలింసు తారకరామా
శ్రీ సీతారామా ఫిలింసు
(శ్రీ తారకరామ)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వై. ఆర్. ఎస్. నూజివీడు

అక్షరజ్ఞానంలేని ఆడది అన్నీ వున్న విస్తరిలాగా అణిగి మణిగి, చదువుకున్న ఆడదైతే ఏమీలేని విస్తరిలాగా మిడిసిపడుతుంది తమరూ ఏకీభవిస్తారా ?

ఎలా ఏకీభవించను తెలుక్కీలాంటి తప్పు టర్దాలిస్తే ?! అంటే అక్షర జ్ఞానం విలువ మీ నూజివీడులో ఇలా దించేశారా ?!

జి కె. కె రాజమండ్రి

ఆడపిల్లలనుకన్న మాతృమూర్తి మనసునూ మమతకూ అద్దంలా వున్న మీ 'సౌభాగ్యవతికి లేఖ' చదివి మిమ్మల్ని అభినందించకుండా వుండలేకపోతున్నాను. ప్రతి ఆడపిల్లా కొత్త జీవితంలోకి అడుగుపెట్టబోయే ముందు తెల్సుకోవలసిన విషయాలెన్నో తెలిపినందుకు ధన్యవాదాలు. ఇన్నాళ్లనుంచి యీ అనురాగాన్ని ఎక్కడ దాచి వుంచారు ?

మీకా వ్యాసం నచ్చినందుకు సంతోషంగా వుంది నాతల్లి చదువుకోనిది. నాకు చెప్పలేనివి, చదువుకున్నందుకు నేను చెప్పాలని పించింది అనురాగం అంటారా ? క్రమశిక్షణలో దాచి వుంచాను

ఎ వి ఆర్. విజయనగరం

మీ సమాధానాలు చదివిన తరువాత మాకు కోపంతో ఒళ్లు మండి ఇక చదువకూడదు అనుకుంటాము కాని తరువాత ఆలోచిస్తే మీ సమాధాలు మేలే చేస్తున్నాయనిపిస్తుంది మీరేమంటారు.

గట్టిగా ఈ మాట పైకి అనకండి రావుగారూ మీ వాళ్లు కోప్పడకలరు!

ఎ. ఎస్ ఆర్. సాలూరు

మీ జవాబులు చూస్తే ఒళ్లుమండుతోంది. ఏమి చేయమంటారు ?

కొన్నాళ్లు చదవడం మాని చూడండి మంట తగ్గితే మళ్లీ ప్రారంభించవచ్చు!

వి. కె. ఆర్. విజయవాడ

"ఆడవాళ్లు పోరాడవలసింది హక్కులకోసం కాదమ్మా, బాధ్యతల కోసం."

ఇదేదో గడుసరి దాసరి డైలాగులాగా గారడీలా వుంది హక్కులు లేని బాధ్యతలనే బరువులంటారు ఫలితం లేని మోత బారం అనిపిస్తుంది భారం అనిపించినప్పుడెపనైనా విసుగనిపిస్తుంది. విసుగు సాంసారిక జీవిత సౌధానికి పట్టే తొలి చెదపురుగు నిర్లక్ష్యం చేస్తే కొంపకూల్చేస్తుంది

ఎస్ ఆర్. ఎ. పి తుంగభద్రాడామ్

ప్రేమ దైవ స్వరూపం అన్న వాళ్లే ప్రేమ గుడ్డిది అన్నారే, ఏది నిజం:

రెండూ సత్యాలే దైవ స్వరూపమైన ప్రేమ గుడ్డిగా హృదయం తనే ప్రేమిస్తుంది

ఎమ్ ఆర్. పేరూరు

దేవుడు వున్నాడని, దెయ్యం పట్టిందని అంటారు ఎంతవరకు నిజం

ఇవన్నీ పిచ్చి నమ్మకాలు పాపం, దెయ్యం వదులుస్తామన్న నెపంలో అమానుషంగా చితక్కొట్టే పూజారులు, పుణ్యస్త్రీలు వుంటూ హాయిగా అదో వృత్తిగా బతికేస్తున్నారు మానసిక రోగాలకి మందు వేసే ప్రయత్నంచేయించాలి గానియిలాంటి భూతవైద్యాలు అనాగరికం

ఎస్ కె. ఎ. ఉదయగిరి

ఈనాడు స్త్రీకి సంపూర్ణ స్వతంత్రం యివ్వమని మహిళా మండలులు అడుగుతున్నారు మరి ఈ అగ్నిసాక్షిగా పెండ్లాడడం ఎందుకు·

అగ్నిసాక్షిగానో సాక్ష్యుల సాక్షిగానో పెళ్లిచేసుకోవడం జీవన పరిపూర్ణత కోసం కాని బానిస బ్రతుకు కోసం కాదు

వారఫలం

మహేష్

26-3-1976 శుక్రవారంమొదలు 1-4-1976 గురువారం వరకు

మేషం— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి మిత్రుల సహాయం లభిస్తుంది వారం ఆఖరులో చికాకులు ఏర్పడతాయి. లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టంరావచ్చును స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం:— ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో, గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి

మిధునం:— రావలసిన డబ్బు అందుతుంది మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలించగలవు అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు— సంతోషకరమైన వార్తలను వింటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం:— వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. ఆందోళనకు గురికాగలరు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి వ్యాపారంలో అనుకూలమైన వార్తలను వింటారు. స్త్రీలకు-ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం :— బాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది మీ ఆలోచనలు ఫలిస్తాయి వారం ఆఖరులో సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులు ఏర్పడతాయి

కన్య :— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో మాటపట్టింపులు తగవు అనవసరమైన సందేహాలు కలుగుతాయి వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.


తుల:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి— ఇతరులనిమిత్తం శ్రమకు గురికాగలరు స్త్రీలకు దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

వృశ్చికం — మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి వారం ఆఖరులో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ది సాధిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది బంధువులకు సహాయం చేస్తారు

ధనుస్సు .— వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం·— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందగలదు. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—

డాక్టర్లు చెబుతున్నారు,
3 నెలలు దాటినప్పటినుంచి
పాలు మాత్రమే చాలవు.
ఆరోగ్యకరమైన
రక్తానికి
తగినంత
ఐరన్ కలిగిన
ఘన ఆహారం
మీ బిడ్డకు
అవసరం.




మీ పెరిగే బిడ్డకు ఫారెక్స్
ఏమి సమకూర్చుతుందో చూడండి :

- ఆరోగ్యకరమైన రక్తము మరియు సత్తువకు తగినంత ఐరన్
- బలమైన పళ్ళు మరియు ఎముకలకు కాల్షియమ్ మరియు విటమిన్ $డి_2$.
- త్వరితమైన పెరుగుదలకు తోడ్పడే తేలికగా జీర్ణము కాగలిగిన ప్రొటీన్.
- అతని వయస్సు మరియు మారుతూ ఉండే అవసరాలకు అనుగుణ్యంగా తగినంత శక్తి.

మీ బిడ్డ పెరుగుదలకు అనుగుణ్యంగా ఫారెక్స్ అవసరం

మీ బిడ్డ వయస్సు	ఫారెక్స్ ఎంత కావాలి
3—6 మాసాలు	1—2 టీ చెంచాలు రోజుకు రెండు సార్లు
6—9 మాసాలు	3—4 టీ చెంచాలు రోజుకి మూడు సార్లు
9 మాసాలు— 3 సంవత్సరాలు	4—6 టీ చెంచాలు రోజుకు నాలుగు సార్లు



ఫారెక్స్

3 నెలలు దాటినప్పటినుంచి సంపూర్ణమైన పెరుగుదలకు
మీ బిడ్డయొక్క మొట్టమొదటి ఘన ఆహారం

ఉచితం : ఫారెక్స్ పుస్తకం.. దయచేసి
మీ పేరు మరియు అడ్రసు ఆస్తూ (ఏ భాష
ఏది కావాలో తెలియపరుస్తూ) 25 పైసల
తపాలా బిళ్ళం తో పాటు ఈ క్రింది అడ్రసుకు
వ్రాయండి : డిపార్ట్‌మెంట్ AP 1, పోస్టు
బాక్సు 10468, బొంబాయి 400 028

గ్లాక్సో

CMGF 47 234 TL

ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కుంభం :— వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. శుభకార్యాల

వారఫలం

విషయంలో అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

మీనం :— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. వారం ఆఖరులో ఏ కార్యక్రమాల్లో అను కూలత లభిస్తుంది. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటా

హైదరాబాద్ నోట్ బుక్

తెలుగు వారికి గర్వకారణం :

ఫిబ్రవరి నెలచివరి వారంలో తెలుగుజాతిగర్వించ దగిన సంఘటనలు జరిగాయి ఇది ఉత్తర భారత విశ్వవిద్యాలయాలు ప్రముఖ తెలుగు విద్వన్మణు లను కవులను గౌరవ డిలిట్ బిరుదంతో సన్మానిం చడంఒకవిద్వత్కవిశేఖరుణ్ని సమ్మాన్యప్రాధ్యాపక పద వితో సత్కరించడమును ఈ విద్వత్కవి వరేణ్యు లందరూ వాసికెక్కినవారు శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి బహు భాషావేత్త బహుభాషావక్త ఆయన స్మరించిన ప్రతి, సంస్కృత పదమూ గజేంద్రుని కాపాడడానికి సపరివారంగా వచ్చే శ్రీమన్నారాయణుని వలె ప్రకృతి. ప్రత్యయ ప్రక్రియాది పరివారంతో ప్రత్యక్ష మవుతుంది సంస్కృతంలో మహావక్తగా ఆయన ఉత్తరా పథమంతటా ఖ్యాతి పొందాడు ఆయనను వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వ విద్యాలయం యావజ్జీవ సమ్మాన్య ప్రాధ్యాపకుడుగా (ఎమెరిటస్ ప్రొఫెసర్‌గా) నియమించి గౌరవిం చింది ఈయన ఇకనిశ్చింతగా సంస్కృతభారతిని నవులిక రచనా భూషణాలతో కైసేయగలరని నమ్మినాను డాక్టర్ పి యశోదారెడ్డి వక్త్రిగా పరిశోధనాగ్రేసరగా పేరు పొందిన విదుషి కృష్ణని గురించి ఈమె వ్రాసినంత తెలుగు దేశంలో ఎవరూ కరులేరు ఈమెను ఆగ్రా విశ్వవిద్యాలయం డాక్టర్ ఆవ్ లెటర్స్ బిరుదంతో గౌరవించింది ప్రముఖ కవి నిజాం వ్యతిరేక ప్రజాసమర వైతాళికుడు శ్రీ దాశరథికృష్ణమాచార్యులను ఆగ్రా విశ్వవిద్యాలయం డాక్టర్ఆవ్ లెటర్స్ బిరుదంతోగౌరవించింది ప్రముఖ కవి ఆచార్య డాక్టర్ సి నారాయణరెడ్డిని మీరట్ విశ్వవిద్యాలయమూ, మహా ?, పత్రికా రచయిత, సంఘ సంస్కర్త, కవా ప్రూణ బోయి భీమన్నను బెనారస్ హిందూ విశ్వవిద్యాలయమూ డాక్టర్ ఆవ్ లెటర్స్ బిరుదంతో గౌరవించింది

అభినవ పోతన శ్రీ వానమామలై వరదాచార్యు లను సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం 'వాచస్పతి' బిరుదంతో సత్కరించింది. వీరందరూ ఉత్తరభారత ప్రజలు చేసిన సమ్మానానికి అను గుణంగా తమ రచనలతో భారత సమైక్యానికితోడ్పడు తారని నమ్మినాను. ఇటువంటి సమైక్య పథకాన్ని తొలి సారిగా అమలుపరచిన శ్రేయస్సు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పాలకుడు డాక్టర్ చెన్నారెడ్డికి దక్కినందుకు ఆయ నను అభినందిస్తున్నాను

శ్రద్ధకు చిత్తశుద్ధికి మారుపేరు మధుకర్‌రావ్ భవ్‌రాన్‌కర్


ఉద్యోగం నుంచి విరమించి సంవత్సరాలు గడి చినా, పెన్షను చేతికి అందక అగచాట్లు పడేవారు చాలామంది ఉన్నా, పెన్షనర్ల బాధలను తమపైన వేసుకొని, ఆఫీసుకు వచ్చినది మొదలు, ఆఫీసు నుంచి వెళ్ళేవరకు తలఎత్తకుండా ఫైళ్ళలో మునిగి నిమిష నిమిషానికి వచ్చే పెన్షనర్ల కష్టనిష్ఠూరా లను కనుక్కొంటూ, సాంత్వన వచనాలు పలుకుతూ ఉన్న అధికారులూ ఉన్నారు

అలాటి వారిలో ఒకరు మోతీగలీలోని పెన్షన్ పేమెంట్ కార్యాలయంలోని అధికారి మధుకర్‌రావ్ భవ్‌రాన్‌కర్, (జాయింట్ పెన్షన్ పేమెంట్ ఆఫీ సర్) ఏదో పనిమీద పెన్షన్ పేమెంట్ కార్యాలయా నికి వెళ్ళాను. శ్రీ మధుకార్‌రావ్ ఎదుట కూర్చు న్నాను గంటలు, దొర్లిపోయాయి దాదాపు50 మంది వరుసగా వచ్చారు పేరు, తండ్రి పేరు,ఏమి పనిచేశారు వయస్సెంత, అని వరుసగా ప్రశ్నిస్తూ ఫైళ్లను తిరగవేస్తూ, టిక్కులు పెడుతూ సంత కాలు చేస్తూ మధ్యన వచ్చిన వారికి మందహాసంత సమాధానాలు చెబుతూ ఉన్నారు మధుకర్‌రావ్ "ఏమిటి లంచ్‌కు పోరా ?" అనడిగాను. "పోతాను మొదట ఈ ఫైళ్ళు తిరగనివ్వండి" అన్నారు మీ వయస్సులో ఈ ఓర్పునేడు అధికారులలో చూడ లేదు అన్నాను ఈసీటులో కూర్చుంటే మీకూ ఓపికవస్తుంది పెన్షన్‌పైనే జీవితం గడిపేమూడు

(46వ పేజీ చూడండి)

యువతరం

కడప కళాశాలకి జానమద్ది విజయభాస్కర్ ఛెయిర్‌మన్‌గా ఎన్నికైన విద్యార్థి ఫైనల్ బి కామ్ లో వున్నాడు విద్యా విధానంలో విద్యార్థుల అభిరుచులకు అవకాశం కల్పింప బడాలని యితని ఆశ



యువత చైతన్యం ప్రదర్శించే అవకాశం యివ్వబడాలని కోరు తున్నాడు. వక్తృ త్వంలో బహుమతులు అందుకున్నానని చెప్పాడు సంగీత ప్రియుడు సాహిత్యాభి లాషి మోడరన్ వేషాలు అతిగా ఉండ కూడదు పాతలోని మంచినికూడా స్వీకరించాలని భాస్కర్ అంటు న్నాడు. శ్రీశ్రీ, బాలసుబ్రహ్మణ్యం, పి బి. శ్రీనివాస్‌లు యితనికి యిష్టం క్రికెట్, హాకీలు యిష్టం పైచదువులు చదవాలని యీ మంచి అభిరుచికల యువకుని ఆశయం

ఫాలాక్షుని డైరి

జేబుదొంగల ఔదార్యం !

మద్రాసులో జేబుదొంగలలో ఓ విచిత్ర మైన ఔదార్యంవున్నట్లు బుజువుతోందట జేబుల్లో తమ లాఘవంచూపి, పర్సులు కొట్టే శాక, ఆ పర్సులో సొమ్ము మాత్రమే తీసుకుని, ఆ పర్సుమాత్రం తిరిగాసొంతదారునికే యిచ్చివేయ డానికోవుపాయం ఆలోచించి, తత్ప్రకారంగా ఖాళీ పర్సులను నగరంలోని పోస్టు డబ్బాలలో వేస్తున్నారట ఇలా రోజూ కొన్ని ఖాళీ పర్సులు తపాలాశాఖకు దొరుకుతున్నాయట.

అవినీతికి శిక్ష

ఇబ్రహింపట్నంలని సబ్‌రిజిస్ట్రారు ఆఫీసుకు చెందిన ఓ గుమస్తా, ఆ ఆఫీసు సబ్ రిజిస్ట్రారుకలసి నందివనపర్తి గ్రామవాసి ఒకతనువద్ద అతనిభూముల రిజిస్ట్రేషను సందర్భంగా రెండొందల యాభై రూపాయలు లంచం తీసుకున్న నేరానికి వారి ద్దరూ అరెస్టయ్యారట అంతేకదా మరి?

సినీలోకంలో నల్లడబ్బు!

సినిమా ప్రపంచంలో నల్లడబ్బు చాలావున్న దని, నిర్మాతలు, నటీనటుల మధ్య చేతులుమారే యీ నల్లడబ్బును ప్రభుత్వం యీ అత్యవసర పరి స్థితిని పురస్కరించుకుని పట్టిస్తోంది. మద్రా సులో తమిళనాడు చిత్రనిర్మాతలు కౌన్సిల్ అధ్య క్షుడు మిస్టర్ ఎ యల్ శ్రీనివాసనన్నారట.

కేరళలో నిరుద్యోగులు

కేరళ రాష్ట్రంలో ఒ వరి ఒకటోతేదీ నాటికి తేలినలెక్కలబట్టి అక్కడ నిరుద్యోగుల సంఖ్య 6,91,242కు చేరిందట వీరిలో 4840 మంది పోస్టుగ్రాడ్యుయేట్‌లు, 44,456 మంది పట్టభద్రులు, 2,81,989 మంది యస్సెస్సెల్సి వరకూ చదివినవారూ, మిగిలిన సంఖ్య కింద వరకూ చదువుమిడికినవారూ వున్నారట మిగిలిన దెంత?

శరీరం వెలుపల గుండె!

ఆశ్చర్యకరంగా ఫిలడల్ఫియాలో పుట్టిన ఓ శిశువుగుండెకాయ అతని శరీరం వెలుపల వున్న దట. ఈ గుండెను లోపల అమర్చ వీల్లేక, ఆ గుండెపైనే చర్మాన్ని రక్షగా కుట్టి డాక్టర్లు చేసిన చికిత్సకు సత్ఫలితం కనిపించిందట ఆ కుర్రాడు క్రిస్టఫర్ జి వాల్ చక్కగా ఆరో గ్యంగా వున్నాడట ఊపిరితిత్తులకు కృత్రిమ పద్ధతుల ద్వారా శ్వాసక్రియ జరిపిన గాలి పంపుతున్నారట స్టీల్‌?యస్వా!

పార్టీకి అప్రతిష్ఠ తెచ్చిన కరుణానిధి
రాజీనామా చెయ్యాలని రాజేంద్రన్ సూచన

తమిళనాడును, ప్రజలను తన స్వలాభంకోసం తిప్పుకుని, వాడుకున్న, స్వర్గీయ అన్నాదురై పేరును ఆయన పరపతిని తన స్వలాభంకోసం వాడుకున్న

శాలాక్షుని డైరీ

అత్యవసర పరిస్థితిని, దాని స్థితిని కూడా లక్ష్యం చేయక రాజ్యం అరాజకికం చేసిన, డి ఎం కె పార్టీ పేరు గంగపాలుచేసిన మిస్టర్ కరుణానిధి డి ఎం కె పార్టీ నుండి తొలగాలని, యీ పని ఆయనకు ఆయనే చేస్తేమంచిదని, డి ఎం కె సభ్యులలో ముఖ్యులైన మిస్టర్ యస్ యస్ రాజేంద్రన్ పత్రికా ప్రతినిధులతో అన్నారట రాజీనామా చేయడం మంచిదని తాను కరుణానిధికి లేఖ ద్వారాసూచించినట్లు, కోరినట్లు కూడా ఆయన అన్నారట —



చరక సంహిత

దేశెట్టి కేశవరావ్

(గత సంచిక తరువాయి)

నిజం చెప్పాలంటే జయరాం మనస్సు యిప్పుడు రెండు వేర్వేరు భాగాలైపోయి, సినిమాలో క్లిష్ట పరిస్థితుల్లో వున్న నాయిక లాగా తెర కిరువైపులా నిలబడి ప్రశ్న — జవాబుల కార్యక్రమాన్ని కొనసాగించింది ఆ సంభాషణ యిలా జరిగింది

ప్రశ్న ఇప్పుడు నీ పని సొంతంగా చెయ్యాలని నిశ్చయించు కున్నావన్నమాట ?

జవాబు అవును

ప్రశ్న అయితే డాక్టరుగారి దగ్గరికి భయం లేకుండా వెళ్లగలవా ?

జవాబు అనే అనుకుంటాను

ప్రశ్న నీ కార్యం సఫలమౌతుందని నీకు నమ్మకముందా ?

జవాబు చెప్పలేను కావచ్చు కాకపోనూ వచ్చు

ప్రశ్న కాకపోతే ఏం చేస్తావ్ ?

జవాబు చెప్పానుగదా! ఎలాగో దాన్ని సాధిస్తాను చివరికి దొంగతనం చేసైనా సరే!

ప్రశ్న అయితే యిదేనా నీ నిర్ణయం ?

జవాబు అదే!

ప్రశ్న దీనికి తిరుగులేదా ?

జవాబు లేదు!

ప్రశ్న అయితే 'విష్‌యూ గుడ్‌లక్!' అని చెప్పమంటావా ?

జవాబు చెప్పు బాగా చెప్పు నాకిప్పుడు చాలా చాలా లక్కు కావాలి

ఇంతలోనే రెండు మనసులూ ఒకదాన్ని చూసి ఒకటి నవ్వుకుంటూ దగ్గర దగ్గరగా నడిచి ఒక్కటైపోయినై దాంతో జయరాంకి స్పృహ వచ్చి, లేచి నిలబడ్డాడు

మనోబలంతో, తీసుకున్న నిర్ణయం పోత్సాహాన్నియివ్వగా కోటవరకూ జంకూ, గొంకూ లేకుండా నడిచాడు జయరాం ముందువీధిదాటి, కెప్టెన్ గారియింటికి దగ్గర పడుతోంటే అతడి ధైర్యం జావగారి పోవడం మొదలెట్టింది డాక్టరు గురించి అందరి లాగే అతడూ చాలా విన్నాడు ఇలాటివ్యక్తితో చెలగాట మాడబోవడం పులినోట్లో తల దూర్చడం వంటిదేనా అని ఆందోళనపడ్డాడు దాంతో అతడికి వాసుదేవరావుమీద పట్టరాని కోపం వచ్చింది సులభమైన మార్గం ఆలోచించి చెబితే, తన చాతకాదంటూ చతికిల బడ్డాడా ప్రాజమ్మ కర్మడూ మొదలైన వీరులు జన్మించిన యీ దేశంలో వాసులాంటి చచ్చు దద్దమ్మ ఎలా పుట్టాడో అతడికర్థం కాలేదు

కెప్టెన్‌గారింటిదగ్గరకు వచ్చాడు గానీ, గేటు తీసుకొని లోపలికి వెళ్లడానికి ధైర్యం చాలిందికాదు జయరాంకి. ఇంటిని దాటి కాస్త ముందుకి వెళ్లాడు నాలుగు అంగలు వేసి, గిరుక్కున వెనక్కి తిరిగి మళ్లీ యిటు వేపు వచ్చాడు. పహరా కాసేవాడిలా అక్కడ గేటుకి అటూ, యిటూ ఎంతసేపు తిరిగేవాడో చెప్పలేం. కానీ అదృష్టవశాత్తూ అప్పుడే చిటపటమని చినుకులు పడనారంభించాయి ఇలాగే 'సెంట్రీ' డ్యూటీ చేస్తే వర్షంలో తడిసిపోతానని తెలుసుకున్నాడు జయరాం. ధైర్యాన్ని చిక్కబట్టుకుని, రెపరెపలాడుతున్న మనసుని అదుపులో పెట్టుకుని, చివాల్న గేటు తోసుకుని లోపలికెళ్లాడు వరండా బయట బట్లరులాగా వేషం వేసుకుని నిలబడివున్న వో వ్యక్తినిచూసి, "కెప్టెన్ గారున్నారా ?" అనడిగాడు

ఎటో చూస్తున్న బట్లరు, జయరాం కంఠధ్వని విని అతడికేసి తిరిగాడు ప్రశ్నార్థకపు మొహంతో కెప్టెనుగారి అస్తిత్వాన్ని సంబంధించిన ప్రశ్నని మళ్లీ వినిపించాడు జయరాం

"కెప్టెన్‌గారా ?" అన్నాడావ్యక్తి,

"అదే, డాక్టరుగారు!" అన్నాడు వివరించే ధోరణిలో జయరాం,

"డాక్టరుగారా ?" అనడిగా డావతలిశాల్తి

"అవును. కెప్టెనుగారు డాక్టరుగారు కెప్టెన్ డాక్టరుగారు!" అన్నాడు జయరాం మనుషులకిన్నేసి బిరుదులుంటే చాలా కష్టనష్టాలున్నాయని అతడు అప్పుడే గ్రహించాడు. దీనిపైన పత్రికలో ఒక సంపాదకీయం రాయొచ్చుననుకున్నాడు డాక్టరు కెప్టెను గారనాలో, కెప్టెను డాక్టరు గారనాలో అతడికి వెంటనే స్ఫురించలేదు.

"వస్తారు కూర్చోండి!" అని అనతలి వ్యక్తి జయరాంకి కుర్చీ చూపించి పరదాల వెనక మాయమయ్యాడు

జయరాం కుర్చీలో కూర్చొని గోడకి తగిలించిన పులిబుర్రల వంకకి చూసాడు. అవి తననిచూసి నవ్వుతున్నట్టు అనిపించింది. ఈ డాక్టరు ఒక్కడే యిన్ని పులుల్ని యిలా హతమారుస్తుంటె, ఇంకా 'వైల్డ్‌లైఫ్‌వీకు' లంటూ జరపడంలో అర్థమేమిటో అతడికి తెలియలేదు

"ఎవరూ ?" అనడిగింది కాసేపటికి వో కంఠం తుపాకి బారెల్‌లోంచి మాటాడినట్టుగా, బరువుగా వుందా కంఠం

"నేనే!" అన్నాడు జయరాం

"డేడే! అల్‌శే ?" అనడిగిందా స్వరం. వెంటనే మనిషి కూడా ప్రత్యక్ష మయాడు. అతడి కళ్లు బరువుగా వున్నాయి. మొహం— ప్రత్యేకించి ముక్కు—ఎర్రగావుంది. ఆ ఆకారాన్ని చూస్తూ ఆశ్చర్యంతో నోరు మెదపకుండా వుండిపోయాడు జయరాం. "రొంప పట్టిన మనిషి" అనే వ్యాఖ్యతో అతడి ఫొటోని పత్రికలో ప్రకటిస్తే బాగుండొచ్చుననుకున్నాడు

"డేడే అల్‌శే ఎవరయ్యా!" అని తిరిగి ప్రశ్నించాడు డాక్టరు

"నాపేరు జయరామండి!"

"జయరాబ్! సరే ఎల్దు కొచ్చారు ?"

ఈ ప్రశ్న చాలా విడ్డూరంగా వున్నట్టనిపించింది, జయరాంకి ఇంటికొచ్చిన అభ్యాగతిని కూర్చోబెట్టి ఆమాటా, యీ మాటా

జరిగిన కథ: 2 కెప్టెన్ మోహనరావు కూతురు వసుంధర ప్రియుడు వాసు, 'నగరఢంకా' పత్రికా సంపాదకుడు జయరాం స్నేహితులు. తన పత్రికలో ప్రచురింప మోహనరావు వ్రాస్తున్న వైద్యగ్రంథాన్ని ఎలాగైనా సంపాదించమని వాసుని కోర్తాడు జయరాం జయరాం కోరికని తిరస్కరించినా వసుంధరకోసం ఆమె సలహాపై మోహనరావ్ దగ్గర సెక్రటరీగా చేరతాడు వాసు

అడిగి, మెల్లగా అతడొచ్చిన పనిని తెలుసుకోవాలిగాని, యిలా మొహానే "ఏబ్ పడిబీ దొచ్చా"వని అడగడం అతడికి ఎబ్బెట్టుగా తోచింది. పైగా యీ ప్రశ్నకి అతడి దగ్గర జవాబు సిద్ధంగాలేదు, "మీ పుస్తకం మాకిచ్చేయండి! మాపత్రికలో సీరియల్‌గా వేసుకుంటాం!" అనేసి నేరుగా అడిగితే ఏం బావుంటుంది! ఈ మాట అడగటానికి ముందు ఎంతో భూమిక సిద్ధంచేసుకుని, అతణ్ని సుముఖుడిగా చేసుకున్నప్పుడు, చివరికి యీప్రశ్న అడిగితే బావుంటుందని నిర్ణయించుకున్న జయరాం, యీ ప్రశ్న వినగానే అంచనాలన్నీ తారుమారయి తికమకపడ్డాడు

"అదే పనుండి. అదేనండి...ప..ప. పనుండొచ్చానండీ!" అన్నాడు ఎలాగో లేచి నిలబడుతూ.

"సరేడోయ్! ఏబ్‌బని?" అన్నాడాయన కుర్చీలో కూర్చుంటూ ముక్కుని ఒకసారి చేతి రుమాలుతో తుడుచుకున్నాడు

"నేను 'నగరఢంకా' అనే పత్రికకి సంపాదకుణ్ణండీ!"

"టగరఢక్కా? ఎక్కడ విడ్డట్టులేదే!" అన్నాడాయన బుర్ర గోక్కుంటూ.

ఈమాట జయరాంకి చాలా బాధ కలిగించింది అయినా బాధ కనబరచడానికి అది సమయం కాదు అందుచేత నవ్వుతూ "మీరు విని వుండరులేండి! మాది స్థానిక పత్రిక. ఇప్పుడిప్పుడే సర్క్యులేషన్ పెరుగుతోంది!" అన్నాడు. అతడి నవ్వులో 'మీరెంతో గొప్పవారు! మీరు చూసి గుర్తుంచుకోవాల్సిన పత్రిక కాదు నాది!' అన్న భావం వుంది. "మీరు గొప్ప గ్రంథం రాస్తున్నారని తెలిసి, మా పత్రిక తరఫున మిమ్మల్ని ఇంటర్వ్యూ చేయడానికొచ్చానండీ! మీ గురించీ, మీ పుస్తకాన్ని గురించీ తెల్పితే, మీ పరిచయాన్ని మా పత్రికలో ప్రచురిస్తాం. మా పాఠకులకి మీతో పరిచయం చాలా వుత్సాహాన్ని కలిగిస్తుందనడంలో సందేహం లేదు" ప్రాక్టీసు చేయుడు చెప్పవలసిన మాటలని, విస్పష్టంగా తొణక్కుండా చెప్పేశాడు జయరాం

డాక్టరు కుర్చీలో జారిగిలబడి కప్పువంకకి చూశాడు "పరిచయబ్! బంచిది! బుందుగా బీ పాఠకులకి నా శుభాకాంక్షలు తెలుపు. డేడు రాయబోయే పుస్తకబ్ పేరు 'రోగడిదాడాలూ—వైద్య విధాడాలూ', దీట్లో ప్రాచ్య, పాశ్చాత్య వైద్య విధాడా లడ్డిటిడీ కలబోసి రాస్తుడ్డాడు అల్లోపతి, హోబియోపతీ, ఆయుర్వేదబ్, యుడాడీ, చివరికి యిళ్లలో అబ్బబ్బలు వాడే చిట్కాల దగ్గర్డిడ్చి—అడ్డీ తెలిపాడు. చరకుడ్డి చదివావా? లేదూ! చరకసంహిత తర్వాత యిల్లాంటి గ్రంథం రాలేదు లవిసెట్టా చూశావా? చూసివుల్లవులే! అవి సెట్టా గ్రంథాలన్నీ దీడిముల్డు బలాదూర్. ఈ దెబ్బకిడాకు పద్మభూషడ్ రావచ్చు ఎల్లకడిష్ట బధుకుడ్డా భారత వైద్య సమితి బహుబాడబడ్డా రావాలి ఇది డా అడుభవాడ్డె వడపోసి రాసిడ గ్రంథబ్ త్వరలో 'వుత్తబ సాహితీ' వాళ్లు వేస్తుడ్డారు" అన్నాడు డాక్టరు, మధ్య మధ్యలో ముక్కు తుడుచుకుంటూ.


త్వరలో డాక్టరుగారి గ్రంథాన్ని 'వుత్తమ సాహితీ' వాళ్లు వేస్తున్నారని వినేటప్పటికి జయరాం ఆశలన్నీ బుగ్గిపాలయ్యాయి. పైగా యీాయనకి ఊర్ధ్వదృష్టేగాని. అధోదృష్టి లేదన్నది బాగా రూఢీ అయింది ఒక్క పుస్తకం రాసి పద్మభూషణో, భారత వైద్య విజ్ఞాన సమితి బహుమానమో కొట్టెయ్యాలని వున్నాడు అల్లాటి వాణ్ణి 'నా పత్రికలో మీ గ్రంథాన్ని వేసుకుంటాను, నాకివ్వండీ!' అని ఎట్లా అడగటం? అబ్బే, యిది పద్ధతి గాదు గొడ్డలి వుపయోగించవలసినచోట, గోటిని వుపయోగిస్తే ఫలితాలెలా వస్తాయి?

జయరాం లేచాడు. "వస్తానండీ! చాలా ధన్యవాదాలు మీ పరిచయం ప్రచురించిన తరువాత పత్రిక ప్రతిని పంపిస్తాను వీలైతే మరోసారి మీ దర్శనం చేసుకుంటాను ఇంతకీ మీ పుస్తకం చూపారేగారు!" అన్నాడు పుస్తకాన్ని ఆయన ఎక్కడ వుంచుతుంటాడో తెలుసుకుంటే బాగుండు ననిపించిందతడికి. డాక్టరు తల అడ్డంగా వూపాడు "పూర్తి కాకుల్డా ఎవ్వరికీ చూపలచుకోలేదు!" అన్నాడు ఈ మాట వినేసప్పటికి చటుక్కున కూర్చున్నాడు జయరాం

"ఆఁ! తమాషా కంటున్నారు గాని, మీ టేబుల్ మీద ఉండగా ఎందరో చూసే వుంటారు దాన్ని!" ఆయనకి అనుమానం కలగకుండా వుండేట్టు సర్దాకి అంటున్నట్టు మాటాడాడు కాని అతడికి పుస్తకం ఆచూకీ



ఇన్నాళ్లుగా మీరు
ఎదురుచూస్తున్నది ఇదిగో..



అనువుగా
ఉండే సీసాలో
అంతర్జాతీయంగా
పేరుపొందిన
కాఫీ

ప్రపంచమంతటా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టంట్ కాఫీ
A NESTLÉ

నెస్‌కాఫీ
-100% పరిశుద్ధమైన కాఫీతో
తయారయ్యే ఒకేఒక్క ఇన్‌స్టెంట్ కాఫీ


ముఖ్యం అనక దాంతో పని బడొచ్చు

"ఎవ్వరూ చూడరు బీరువాలో పెట్టి లాక్ చేస్తా!" అన్నాడు డాక్టరు.

"వెరీగుడ్! ప్రశస్తమైన వస్తువుని భద్రంగానే దాచాలి! ఇంతకీ ఆ బీరువా జాగ్రత్తగానే వుంది కదా! ఎక్కడవుంటుంది ఆ బీరువా ?"

"హాలు ప్రక్క. అదేగది!" చూపించాడు కెప్టెన్.

"మంచిది. అక్కడైనే భద్రంగా వుంటుంది దాని తాళం జాగ్రత్తగా వుంచుకోండి అజాగ్రత్తగా ఎక్కడేనా పారేశారంటే, చాలా ప్రమాదం కావచ్చు సామా



వ్యంగా ఎక్కడుంచుతారు ఆ తాళాన్ని ?" అనడిగాడు జయరాం. ఆయన పుస్తకం యొక్క భద్రతే తనకి ముఖ్యమయినట్టు మాట్లాడాడు.

డాక్టరుగారికి ముక్కు బాధకరం కాగా మాటాడలేక "సెక్రటరీ !" అని గావుకేక పుట్టారు. ఆ కేకకి లోపలిగదిలో వసుంధరతో నిమషం క్రింద నించీ బాతాఖానీ కొట్టుచున్న వాసు పరుగెత్తుకుని వచ్చాడు. "ఏం,సార్!" అంటూ. వాసుని చూడగానే జయరాం కంగు తిన్నాడు. కుర్చీలోంచి పడబోయి సర్దుకుని కూర్చున్నాడు. వాసు జయరాంని చూసి కన్ను కొట్టాడు. అది చూసి జయరాం మరింత కంగారు పడ్డాడు.

" పిలిచారా, సార్ ? " అన్నాడు వాసు వినయంగా డాక్టరుతో.

చేతిరుమాలుతో ముఖాన్ని దాచుకుని, డాక్టరు మాటాడలేక జయరాం కేసి చెయ్యి వూపాడు. జయరాం "అహ! ఏంలేదూ !" అన్నాడు సర్దుకుని." మీరు డాక్టరు గారి సెక్రెటరీయా ?" అనడిగాడు వాసుని.

"ఔను !" అన్నాడు వాసు.

"ఎన్నాళ్ళ నించీ పని చేస్తున్నావిక్కడ?" 'ఘుంకా' అన్న మాట నాలిక దాకా వచ్చింది.

"నిన్నటి నుంచే !" అని వాసు జవాబిచ్చాడు.

జయరాం బరువు తగ్గిన వా డి లా గా వూపిరి పీల్చుకున్నాడు..

"నిన్నటి నించేనా ? అంటే వుదయం నించా, సాయంత్రం నించా ?" అనడిగాడు.

"సాయంత్రం నించీ ! వసుంధర గారి — అదే అమ్మాయిగారి — పట్టుదల వల్లే నేనీ వుద్యోగంలో చేరవలసి వచ్చింది ! అదీకాక ..."

"హాచ్ఛి !" ఇది డాక్టరు తుమ్ము.

"చిరంజీవ !—అయమ్ సారి! — సత్యం ! అదీకాక, కెప్టెన్‌గారికి కరస్పాండెన్సులోనూ, ఆయన రాసే పుస్తకం జాగ్రత్తగారక్షించడం లోనూ సహాయం కావాలని, అవసరమని, అమ్మాయిగారు అభిప్రాయ పడ్డారు. కాబట్టి మీరు యీ విషయమై నిశ్చింతగా వుండ వచ్చును!" అన్నాడు వాసు. అంటే జయరాం వుద్దేశాలేవీ డాక్టరుకు తెలియవని వాసు మిత్రుడికి సజెస్ట్ చేశాడన్నమాట.

జయరాం అనుమానం పూర్తిగా తొలగి పోయింది. నిన్న వుదయం తనతో మాటాడిన

చరకసంహిత

తర్వాతే యిక్కడ కొత్త అవతార మెత్తాడన్న మాట యీ కుంక! అయితే తన పని మరింత క్లిష్ట మయినట్టుంది, తన కార్యం నెరవేర్చుకోవడంలో మిత్రుడితోనే తలపడ వలసి వచ్చేటట్టుంది. 'సరే, కానీ' అను కున్నాడు జయరాం. కార్యదీక్ష స్వ, పర భేదా లని ఎరగదు కదా!

"అదే, పుస్తకం విషయమే డాక్టరు గారితో మాటాడుతున్నాను. ఆయన పుస్తకం భద్రంగా పరిరక్షింప బడటం అత్యవసరం. ఇంతకీ ఆయన పుస్తకాన్ని వుంచే బీరువా తాళాలవి ఎక్కడ వుంచుతారు?" 'వెర్రి నాగన్నా' అని పిలవబోయి సర్దుకున్నాడు.

జయరాం మాటలకి వాసు అశ్చర్యంగా కనుబొమలు పైకెత్తాడు "జాగ్రత్తగానే, రహస్యమైన ప్రదేశంలో వుంచుతాం!" అన్నాడు. నిజానికి ఆతాళం ఎక్కడ వుంటుందో అతడి కింతవరకూ తెలియలేదు.

ఎంతో సంతోషపడినట్టు "భేష్! భేష్! అదే నాక్కావలసింది. ఆ పుస్తకాని కేమన్నా అయితే భాషకెంతో నష్టం కలుగుతుందని నా అనుమానం!" అన్నాడు. "మరింక వస్తానండి! శలవ్!" అని జయరాంలేచాడు.

మరొక తుమ్ము తుమ్మబోయి, ఆపుచేసు కుని, నీళ్లు నిండిన కళ్లతో చూస్తూ, చెయ్యి వూపాడు డాక్టరు. వాసుకూడా చెయ్యి వూపాడు.

జయరాం వెళ్లిపోయాడు "వాడు దొంగ వెధవలా గున్నాడు. వాడ్ని ఓ కంట కనిపెడ్తుండు!" అని వాసుకి హుకుంజారీ చేశాడు కెప్టెన్ మోహనరావు.

* * *


దీప్తి ప్రచురణాలయం అధిపతి, పరంధాం కాఫీ ఒక్కొక్క గుటకే సేవిస్తూ, మధ్యే మధ్యే పకోడీలు నములుతున్నాడు ఆ రోజే పోస్టులో తమ్ముడు పంపిన పత్రిక కాపీ అందింది. దాన్ని ఓమాటు తిరగేసి చూస్తున్నాడు. ఒకంట కస్టమర్లు వస్తారేమోనని కనిపెడ్తున్నాడు.

దీప్తి ప్రచురణాలయం వారి కార్యాలయం చాలా అందంగా వుంటుంది. ఒకవేపు అందమైన అల్మారాలలో ఆకర్షణీయంగా అమర్చ బడిన పుస్తకాలు. మరోవేపు యజమాని కూర్చోవడానికి మేజా, కుర్చీ. బయట ఖాతా దార్లు కూచోడానికి విశాలమైన బెంచీలు. వెలుతురు బాగా వచ్చేలా అమర్చబడిన లైట్లు మంచి గాలికోసం విద్యుత్ పంకాలు. హంగులు బాగానేవున్నా వ్యాపారం గొప్పగా జరుగుతున్నట్టులేదు. నష్టం రాకూడదన్న మనస్తత్వం కలవాడుగానీ, నష్టం వచ్చినా గొప్ప కష్టమేమీ లేదు పరంధాంకి.

ఇంతలో ఎవరో వచ్చి "సహదేవ కీర్తి రాసిన కవితా సంపుటం 'మణిపుష్పకం' వుందాండి?" అనడిగాడు.

పరంధాం పేపరుమూసి ముందుకి వచ్చాడు. "నవ విక్రాంతి వాళ్లు వేసిందేగా? లేదు!" అన్నాడు.

"పోనీ, 'గర్జించిన మబ్బులు' అనే నవల



వుండా? చండవిల్లి రంగనాథమూర్తి రాసింది!''

''చిదంబరం పబ్లికేషన్స్ వాళ్లదేకదూ!


లేదు!!'' అన్నాడు.

''సిద్దంవాడ సుమిత్రా చందన్ రాసిన 'ప్రేమ సామ్రాజ్యం' వుందా?''

''నవలా బుక్ హోం వాళ్లది! లేదు!''

'పోనీ, మీదగ్గర దొరికే పుస్తకాలేమిటి?'

''ఇది బుక్‌స్టాల్ కాదు మేం మా కంపెనీ



చ ర క సం హి త

ప్రచురణలుతప్ప యితర పుస్తకాలు అమ్మం" లని వివరించాడు పరంధాం

"అలాగా! ఏమేం పుస్తకాలున్నాయి మీదగ్గర?"

"డాక్టర్ రాధారమణ్ రాసిన 'గృహ చికిత్సా విధానం' అనేది దొరుకుతుంది!"

"సరే, ఇంకా ఏం పుస్తకాలు దొరుకుతాయి?"

"గృహ చికిత్సా విధానం' అనేది కాలికో బైండులో కూడా దొరుకుతుంది"

"ఇంకా?"

"గృహ చికిత్సా విధానం' మేలు ప్రతి దొరుకుతుంది"

"అది సరే! ఇంకా?"

"గృహచికిత్సా విధానం' పేపరు బాక్ లోనూ డీలక్స్ ఎడిషన్‌లోనూ దొరుకుతుంది!"

"ఇంకేం పుస్తకాలు లేవా?"

"గృహ చికిత్సా విధానం' చిత్తుప్రతులు కొన్ని వున్నాయి చౌక కూడా!" ప్రోత్సాహం కలిగించేలా అన్నాడు పరంధాం

"సరే!" అన్నాడా వ్యక్తి వెళ్లబోతూ.

"చూస్తారా? లోపలికొచ్చి పుస్తకాలు చూడండి కావలిస్తే!" అన్నాడు పరంధాం

"వద్దు, వద్దు! వెళ్లాలి!" అనేసి త్వరత్వరగా వెళ్లిపోయాడా వ్యక్తి

పరంధాం విసుగ్గా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. మంచి పుస్తకం చూసి పోల్చుకోలేని వాళ్లంటే అతడికి జాలి ఇలాంటి వాళ్ళు ఆంధ్ర దేశంలో కోకొల్లలు ఈ లెక్కని ఈ దేశం బాగుపడేదెప్పుడో అతడి కర్థంకాలేదు

బల్లమీదున్న పేపరు విప్పగానే మూడో పేజీ వద్ద తెరుచుకుంది బాక్సు కట్టి ప్రచురించిన యీ విశేషం అతణ్ణి ఆకర్షించింది

"నూతన వైద్య గ్రంథం మిలటరీ డాక్టరుగా పని చేసి విశ్రాంతి వేతనం పొందుతూన్న మన నగరంలోని ప్రముఖ వైద్యులు కెప్టెన్ (డాక్టరు) మోహనరావుగారు ఆంధ్ర భాషలో ఒక వైద్య గ్రంథాన్ని రాస్తున్నట్టు మా విలేఖరికి వెల్లడించారు తెలుగులో వైద్య గ్రంథాలు లేని కొరతను డాక్టర్ కెప్టెన్ మోహనరావుగారి 'రోగ నిదానాల్నూ, వైద్య విధానాల్నూ' అనే గ్రంథం తీరుస్తుందని ఖచ్చితంగా చెప్పవచ్చు త్వరలో ప్రచురింపబడనున్న యీ గ్రంథం మన రాష్ట్రానికి—ప్రత్యేకించి మన నగరానికి—గర్వకారణమవుతుందనడంలో సందేహంలేదు

ఈ సందర్భంగా మన పత్రిక విలేఖరికి యిచ్చిన యింటర్వ్యూ విశేషాలు వచ్చే సంచికలో ప్రచురిస్తాం ఆశాభంగం పొందకుండా యిప్పుడే మీపత్రిక కాపీని రిజర్వుచేసుకోండి"

ఈ వార్త చదివేటప్పటికి మెరుపు మెరిసినట్టుగా ఒకే ఒక్క క్షణంలో దాని ప్రాముఖ్యత పరంధాంకి బోధపడి పోయింది జీనియస్సంటే యిటువంటిదే గదా! ఇతర్లకి తెలియడానికి గంటలు పట్టే విషయం, మేధావంతుడికి క్షణంలో అంతుపట్టేస్తుంది

"నారాయణా! కొట్టు కట్టెయ్! అర్జంటుగా వూరి వెళ్తున్నా!" అని నౌకరుకి పురమాయించి లేచాడు పరంధాం.

అతడి ఆలోచనలు ఒక కొలిక్కి రాలేదు ఇంకా నయం! దైవికంగా ఆ వార్త తన కంట బడింది అసలిలాంటి సంఘటనలన్నీ దైవికంగానే జరుగుతాయిట యాదృచ్ఛికంగా తను ఆ వార్తని చూడబట్టి గానీ, లేకుంటే ఎంత ప్రమాదం అయిపోవును ఒక గ్రంథమే సరిగా పోవడంలేదీ దేశంలో — అలాంటిది మరొకటి కూడానా! పై పెచ్చు ఆ మోహనరావు పేరు విన్నట్టు వుంది కూడానూ అతడూ యితడూ వొకడేనా? మిలటరీలో పని చేశాడంటున్నాడే! తనకు తెలిసిన వ్యక్తి కాకపోవచ్చు యీ మోహనరావు అయినా అన్ని సంగతులూ తేల్చేసుకోవడం మంచిది. తమ్ముడక్కడే వున్నాడుగా వాడి ఆఫీసులో యిప్పటికే యింటర్వ్యూ తాలూకు మేటరంతా వుంటుంది వాడికి మోహన్‌రావును గురించిన విషయాలు తెలిసే వుంటవి తనకు కావలసిన వ్యక్తే ఆ మోహనరావు అయితే, కొంత రఫ్ వర్క్ చెయ్యాల్సి వచ్చేటట్టుంది. కాకపోయినా రఫ్ వర్క్ తప్పేట్టులేదు ఈ పుస్తకం మాత్రం ప్రచురణ కాకూడదు దానికి ఏం చెయ్యాల్సి వచ్చినా సరే, చెయ్యడానికి తను సంసిద్ధుడు

బస్సుస్టాండు కొచ్చేటప్పటికి సిద్ధంగా వున్న బస్సులో కష్టపడి సీటు సంపాయించి కూర్చున్నాడు పరంధాం

* * *

"అదేటన్నయ్యా! ఉత్తరంముక్కైనా లేకుండా" అకస్మాత్తుగా మేఘం లేని

పర్జన్యంలాగా వూడిపడిన పరంధాంని చూసి తత్తరపడిపోయాడు జయరాం

"రావల్సి వచ్చిందిలే! ఎలా వుంది నీ పేపరు?" అనడిగాడు పరంధాం

"నేనీ పత్రికను నడపలేనన్నయ్యా! ఎత్తేస్తాను!"

"ఏం?"

"నష్టం మాట అలా వుంచు! సంపాదకీయంనించి, పాఠకుల లేఖల వరకూ అన్నీ ఒక్కడే రాయాలంటే ఎంత కష్టమో వూహించు. అందుకే ఎత్తేస్తాను!"

"ఎత్తేసి ఏం చేస్తావురా, చవటా? మగవాడన్నాక ఏదో ఒక వ్యాపకం వుండాలి!"

"వూళ్లో వ్యవసాయం చేస్తానన్నయ్యా!"

"వ్యవసాయం చెయ్యడానికి చాలినంతగా బుద్ధి వికాసం చెందలేదురా, నీకు! . సరేగాని ఆ మోహన్‌రావెవడు?" అన్నాడు అసలు విషయానికొస్తూ పరంధాం


జయరాం తనకు తెలిసిన విషయాలు వివరించాడు.

"నాకొక మోహన్రావు తెలుసురా! వాడూ వీడూ ఒకడో కాదో తేల్చుకోవాలి. వాడే వీడైతే, అతణ్ణి కొన్ని విషయాలడగాలి వాడు నాకు కొన్ని విషయాల్లో ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి కాదంటావా. సరే! అప్పుడు నాకు తెలియవలసిన ముఖ్య విషయాలు కొన్ని తెలియవనుకో. అయినా వీడితోకూడా పనుంది ఏమంటే ముందు వాడి పుస్తకం ప్రచురణ కాకుండా ఆపాలి. దానికి సవాలక్ష కారణాలున్నాయ్!" అన్నాడు పరంధాం.

"అలాగే" అన్నాడు జయరాం. సవాలక్ష కారణాలేమాటెలావున్నా, కనీసం మూడువేల కారణాలైనా వుంటాయని వూహించాడతడు అన్నయ్య వేసిన పుస్తకం ప్రతులు, చెల్లుబడి కానివి, మూడువేలయినా వుంటాయని అతడి అంచనా. "ముందు సౌమ్యంగా చెప్పి చూస్తాను విన్నాడా, సరి! లేదా, ఏపనికైనా వెనుకాడను. ఆఖరికి ఆ పుస్తకాన్ని దొంగతనం చేసైనాసరే, ప్రచురణ కాకుండా నిలిపేస్తాను!" అన్నాడు పరంధాం.

"వెరీగుడ్, అన్నయ్యా! దటీజ్ ది రైట్ స్పిరిట్. దాన్ని ఎలాగో తీసుకొచ్చి, నా మొహాన పారెయ్ నా పత్రికలో సీరియల్‌గా వేసుకుంటాను!" సంతోషం పట్టలేక పరంధాం చేతిని పట్టుకుని అన్నాడు జయరాం.

"నోర్ముయ్యరా, చవటా!" చేతిని విది



లించుకుని అన్నాడు పరంధాం "నువ్వు దాన్ని ప్రచురిస్తే నా వ్యాపారం ఏంగాను ?" అన్నాడు, మిగిలిపోయిన మూడువేల ప్రతులని తలచుకుంటూ.

"మరి నా పత్రిక... ?"

"పోరా, నీపాట్లేవో నువ్వు పడు! నాగొడవనాదీ !" అన్నాడు పరందాం.

"అంతేనా, అన్నయ్యా !"


"ఏమిట్రా ? అంతగాక ఏంతను కున్నావ్ ?"

"సరే, అయితే !" అన్నాడు జయరాం.

"నేనలా వెళ్లివస్తానూ !! కారియర్ తెప్పించి వుంచు రాత్రికి !" అనిచెప్పి చెప్పు లేసుకుని బయటికి నడిచాడు పరంధాం.

డాక్టరుగారి యింటిదగ్గరికొచ్చి, గేటు తీసుకుని లోపలికెళ్లి, దర్జాగా కుర్చీలో కూర్చున్నాడు పరంధాం. వరండాలో ఎవ్వరూ కనపడకపోయేటప్పటికి "మోహనావుగారిల్లు యిదేనా ?" అని యింట్లోకి అరిచాడు. సింహం నిదురిస్తున్నదే మంచి సమయ మను కొని గంతులేసే లేళ్లలాగా, వాసూ వసుంధరా వెనకగదిలో పిచ్చాపాటీ చెప్పుకుంటున్నారు. బయటినించి వినవచ్చిన కేకని వాసు విని పరుగెత్తుకుని వచ్చాడు వరండా దగ్గర ఆగి "ఎవరండీ మీరు ?" అనడిగాడు వాసు.

(ఇంకా వుంది)



హైదరాబాద్ నోట్ బుక్

(35 వ పేజీ తరువాయి)

క్కాళ్ల ముసలివారి కోసం ఎవరైనా ఓపిక లలవరుచు కుంటారు. ఆ బెంచీల మీద కూర్చున్న వారిని చూడండి" అని గది వెలుపల వరుసగా విసిగిడిగా కూర్చున్న వృద్ధనరనారీసందర్శకులను చూపారు. అపుసు అపుసు ; ఆత్యయిక పరిస్థితి ఉన్నా, లేక పోయినా, కర్తవ్య నిష్ఠులు ఇలాటివారు ఉంటారు ఎప్పుడూ వారికి ఆర్తుల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి. మధు కర్‌రావ్ భవ్‌తాన్‌కర్ చిరాయువుగా, ప్రజాసేవ చేస్తారు. ఆయనకు, ఆయన శ్రద్ధా శక్తులకు నిత్యశ్రీ: నిత్యమంగళం.

అండమాన్ ఆదిమవాసులు

రామాయణంలోని లంక ఎక్కడుంది, అసలు ఉందో లేదో అని పండిత ప్రకాండులు తలలు బద్దలు గొట్టుకుంటున్న సమయంలో అండమాన్ నుంచి ఆదిమవాసులు భారతదర్శన్ యాత్ర చేయడం నామట్టుకు నాకు విచిత్రంగా ఉంది రావణుడు గోండ్వానా దాటలేదని ఒకరు, గోదావరి దాట లేదని మరొకరు సిద్ధాంతాలు చేస్తున్నప్పుడు అండమాన్ అనేపదం హనుమాన్ నుంచి వచ్చిందని, హనుమంతుడు సీతాన్వేషణ కోసం అండమాన్ దీవులన్నిటినీ గాలించాడనే ఆదిమవాసుల ఐతిహ్యం విన్నవారికి మరీ ఆశ్చర్యం కలుగుతుంది మన పురాతత్వాది శాస్త్రజ్ఞులలో విశేషం పాశ్చాత్య దేశాల ఐతిహ్యాలను నమ్మడం, మన ఐతిహ్యాలను నమ్మక పోవడం పురాతత్త్వవేత్తల పురస్కృతకృత్యం ఏమయినప్పటికీ అండమాన్‌వాసులు తమ దీవులు హనుమంతుని ఉనికి వల్లనే పేరు పొందాయని నమ్ముతున్నారు సమ్మోహింపజేసే ఆదిమవాసులు ఫిబ్రవరి 26, 27 లలో ఒంటు నగరానికి వచ్చి ఆనందించారు విశాఖపట్నం వెళ్లారు అక్కడి నుంచి స్వద్వీపాలకు వెళ్లిపోతారు వారు రాష్ట్రంలోని అనాది జాతుల సంక్షేమ కార్యక్రమాల పట్ల, శిక్షణపట్ల ఎక్కువ ఆసక్తి చూపారు వారిని గిరి జన సంక్షేమ శాఖామంత్రి శ్రీ బాట్టం శ్రీరామ మూర్తిని కలుసుకున్నారు తమ లాటి ఆదిమవాసుల ఎడల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధకు హర్షించారు

ఉపశ్రుతి

"ఏమండీ, మీకు ఇటీవల ఏదో బిరుదు వచ్చిందట ?" అని ప్రశ్నించారు ఒక నాయకుడు ఒక రచయితను "అయ్యా, ఎవరు ఏమి ఇస్తేనేమిసార్ మీ అమృతహస్తాలనుంచి రావాలి, దానిని నేను అలంకరించుకోవాలి" అన్నారు రచయిత, గొంతు తగ్గించి, చుట్టుప్రక్కలవారు వింటారేమోననే అనుమానంతో.

— తిరుమల రామచంద్ర

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S Radhakrishna



వికాసం: ఫోటో బి.పి. రెడ్డి

Regd. No. H/VJ. 41 ANDHRA SACHITRA VARA PATRIKA

ప్రేమబంధం





ప రి ధి

తలిదం్రడుల్నే కాక తమ్ముళ్లని, చెల్లెళ్ళని కూడా తీసుకొని వెళ్లాడు అందుకని మీ అన్నయ్యకి మీ అమ్మగార్ని కూడా తీసుకెళ్లమని ఉత్తరం రాయి''

''మా అమ్మ వెళ్ళదేమో!''

''వెళ్తారేమో, ఉత్తరం రాస్తే తప్పేమి లేదు కదా!''

''అమ్మా; అమ్మమ్మని మనం తెచ్చుకుందాం. మామ్మా, తాతగారు ఇక్కడున్నారు కదా! అమ్మమ్మ కూడా ఉంటుంది'' అంది బుజ్జమ్మ.

''అమ్మమ్మ రాదమ్మా! అమ్మమ్మ మావయ్యదగ్గరేఉండాలి'' అంది బాధగా లక్ష్మి.

''ఏం అమ్మమ్మ నీకు మాత్రం అమ్మ కాదా? అమ్మమ్మ అచ్చంగా అంతా మావయ్యకే ఎందుకుండాలి?''

మనదేశంలో తలిదం్రడులు కొడుకుదగ్గరే ఎందుకు ఉంటారో కూతురి దగ్గర ఎందుకుండరో బుజ్జమ్మ కర్థమయ్యేలా ఎల్లా చెప్పాలో లక్ష్మికి తెలియలేదు. కాని నిజంగా అన్నపూర్ణమ్మ వచ్చేటట్లుగా ఉన్నా తన యింటికి పిలిచి అట్టేపెట్టుకొనే స్వతం్రతం

తనకుందా? తన అత్తగారు మావగారు ఏమనుకుంటారు? రఘు ఏమనుకుంటాడు? తనేమీ చెయ్యలేదు!

సింహానికి తను ఉత్తరం వ్రాయటం ఎందుకైనా మంచిది.

అన్నయ్యకు నమస్కారములు,

నువ్వు, వదిన, బాబు కెనడా వెళ్తున్నారని వ్రాసిన ఉత్తరం అందింది. చాలా సంతోషం. అమ్మనికూడా తీసుకెళ్లకూడదా? అల్లా తీసుకెళ్ళిన వాళ్లు చాలా మందున్నారని మీ బావగారంటున్నారు. మీరు వెళ్ళటానికి వ్యవధి చాలా ఉంది కనక వీలు చూసుకొని వస్తాం.

ఇట్లు,
లక్ష్మి.

లక్ష్మి ఉత్తరం వ్రాసిన పదిహేనో రోజున "అమ్మకి సీరియస్‌గా ఉంది వెంటనే రండి" అన్న టెలిగ్రామ్ నరసింగరావ్ దగ్గర్నుంచి, లక్ష్మికి అందింది. టెలిగ్రామ్ అందగానే లక్ష్మి ఏడుపు మొదలు పెట్టింది. లక్ష్మి అత్తగారు లక్ష్మిని ఓదార్చినా లక్ష్మి దుఃఖం ఆగలేదు. లక్ష్మి మావగారు, రఘు ఆఫీసుకి ఫోను చేసారు. ఫోనులో విషయం వివరించి వెంటనే రమ్మన్నారు. రఘు వచ్చాక మొదటి రైలుకి విశాఖపట్నం ప్రయాణం అయింది లక్ష్మి రఘుతో కలిసి దారిపొడుగునా లక్ష్మి "మా అమ్మ కెలా ఉందోనండి" అంటూ ఏడుస్తూనే ఉంది.

"ఏమీ అవదు నువ్వు కంగారు పడకు" అంటూ రఘూ లక్ష్మికి ధైర్యం చెప్తూనే ఉన్నాడు

రైలు దిగి ఇంటికి వెళ్లేవరకు లక్ష్మి మనస్సు కీడని శంకిస్తునే ఉంది. ఇంటికి వెళ్లి, మంచంమీద నీరసంగా పడుక్కొని ఉన్న తల్లిని చూసాకగాని లక్ష్మి ఆందోళన తగ్గలేదు. అన్నా వదిన ఇంట్లోనే ఉన్నారు.

"అమ్మకేమైంది?" అని లక్ష్మి నరసింగరావ్‌ని అడిగింది జోళ్లయినా విప్పకోకుండా.

"నాకేమిటి? దుక్కలా ఉన్నాను" అని అన్నపూర్ణమ్మ జవాబు చెప్పింది. నరసింగరావ్ జవాబు చెప్పలేదు

"ఏం జరిగింది? ఎందుకలా టెలిగ్రాప్ ఇచ్చారు?" అని లక్ష్మి మళ్లీ అడిగింది.

"చెప్తాలే!" అన్నాడు నరసింగరావ్.

సుభద్ర కాఫీ తెచ్చి యిచ్చింది. రఘు లక్ష్మి కాఫీ తాగుతుంటే నరసింగరావ్ జరిగిన విషయం చెప్పటం మొదలుపెట్టాడు.

"నువ్వు ఉత్తరం రాసినప్పటినుంచీ, నేనొక్కత్తినే ఉండలేను. నేనూ కెనడా వస్తానని అమ్మ గొడవ మొదలు పెట్టింది. నేను వద్దన్నాను."

"ఎందుకన్నావ్?" లక్ష్మి అడిగింది.

"మనమాట కాదు. మన పద్ధతులు కావు. నువ్వక్కడ ఇమడలేవు అన్నాను. మరీ రోజు రోజుకీ గొడవ ఎక్కువైపోతే నేను తీసుకు వెళ్తానని నువ్వు ఆశ పెట్టుకోకు అని ఖండితంగా చెప్పాను. అది అయిదు రోజుల క్రితం చెప్పాను. అప్పటినుంచి మౌనంగా ఆలోచిస్తూ నిద్రన్నా పోకుండా కూర్చోడం మొదలు పెట్టింది. దాంతో వ్రరీకి బాగా గాస్ తయారై గుండెలకెగదన్ని గుండెనొప్పి పట్టుకుంది. మొదట్లో హార్ట్ ఎటాక్ ఏమోనని భయపడ్డాను. డాక్టర్లు కాదన్నారు. ట్రాన్‌క్విలైజర్స్, నిద్రమాత్రలు రాసి ఇచ్చారు. మాటిమాటికి బజారుకు వెళ్లడం అంటే ఈ ఊళ్లో మాటలు కాదు కదా! అందుకని మాత్రలు ఒకేసారి ఎక్కువ కొని స్టోర్ చేసాను. మొన్న రాత్రి అవి నేను ఎక్కడ పెడుతున్నానో అమ్మ చూసినట్టుంది ఓ గుప్పెడు మాత్రలు మింగింది. నిన్న పొద్దున్న ఎంతలేపినా లేవలేదు."


"ఎంతపని చేసింది అమ్మ" అంది లక్ష్మి.

రాత్రి లక్ష్మి తల్లి గదిలో పక్కవేసుకొని పడుక్కొంది రఘు నరసింగరావ్ పైన ఆరుబయట మంచాలు వేసుకొని పడుక్కొన్నారు. సుభద్ర పిల్లలు మరో గదిలో పడుక్కొన్నారు.

"ఎంతపని చేసావమ్మా! నా కిరవై నిండకుండా నాన్నగారు పోయారు. ముప్పై ఏ అయినా నిండకుండా నువ్వూ పోదామనుకున్నావా? మాత్రలు మింగేటప్పుడు నేను గుర్తు రాలేదా అమ్మా!" అంటూ వాపోయింది.

"ఏం చెయ్యమ తల్లీ! సింహానికి ఈ ఇంగ్లీషురాని తల్లి అక్కర్లేకపోయింది. ఈ ముసలితనంలో ఈ యింట్లో నేను అద్దె డబ్బులు పెట్టుకొని దేనికోసం బతకాలని పించింది. ఆమాటే వాడితో అంటే నేనేదో డబ్బు సరిపోదని అంటున్నానుకొని 'అక్కడ నుండి నీకు నెలకు మరో వంద పంపుతానమ్మా. మనేదేశంలో డబ్బుంటే మహారాజుల్లా బతకచ్చు' అన్నాడు. మనుషులు డబ్బుకోసం బతుకుతారా? కన్న కొడుకే అభిమానం లేకుండా మాట్లాడుతుంటే ఆ తల్లి బతుకెందుకు? 'పోనీ నీ డబ్బు పెట్టుకొని లక్ష్మి దగ్గరుందూగాని' అన్నాడు.

ఇంత బతుకు బతికి ఆడపిల్ల యింట్లో ఉండనా? నా చావుతో అన్ని సమస్యలూ తీర్తాయనుకున్నాను. ఈ పాపిష్టిదంటే అఖరికి యములాడికి కూడా లోకువే! సింహం నా గొడవ తను పటించుకోనూ పట్టించుకోడట



నా చావు నన్ను చావనివ్వడట'' అంటూ అన్నపూర్ణమ్మ బాధ వెళ్లబోసుకుంది

మర్నాడు కాఫీవేళ ''పోనీ అన్నయ్యా! అమ్మని తీసుకువెళ్తే ఏం?'' అని అడిగింది లక్ష్మి.

''ఎల్లా కుదురుతుంది చెప్పు. 'మాఅమ్మ నన్ను విడిచి ఉండలేదు అందుకని కూడా తీసుకువచ్చా'నని మీ అన్నయ్య చెప్పాల్సి వస్తుంది. అల్లాచెప్తే అందరూ నవ్వరూ!'' అంది సుభద్ర.

''స్వర్గానికి పోయినా సవితిపోరు తప్పలేదని నాకు దూరంగా ఆది అమెరికాకు పోతుంటే నన్ను తీసుకువెళ్ళమంటావేమిటే పిచ్చితల్లీ!'' అంది అన్నపూర్ణమ్మ

''మీ అబ్బాయి ఎందుకు వద్దంటున్నారో చెప్పానుగాని. మధ్య నన్నంటారేం?''

''ఇవన్నీ ఎందుకుగాని, అమ్మకి అక్కడికి వచ్చినా యావంతా ఈ ఊరుమీద, ఈఇంటి మీదే ఉంటుంది అమ్మకి దిగులు పుట్టుకొచ్చినప్పుడల్లా పంపించటానికి దగ్గరా దాపు కాదు. మూడేళ్ల కోసారి మేము కెనడానుంచి వచ్చి చూస్తూ వుంటాం అమ్మకేమన్నా కావాలంటే చూడటానికి నువ్వు ఈ దేశంలోనే ఉంటావు కదా!'' అన్నాడు నరసింగరావ్ లక్ష్మితో

''దానికి నన్నంటగట్టి నువ్వు నీ పెళ్ళాంతో వెళ్లి కెనడాలో కులుకు!'' అంది అన్నపూర్ణమ్మ నిష్ఠూరంగా.

''చూడండి నరసింగరావ్ గారూ! ప్రస్తుతం అత్తగారు, మీరు కెనడా వెళ్తే మళ్ళీ తొందర్లో మిమ్మల్ని చూడలేరుగదా! ఆవిడ ఆ బాధనే ఆకరకాలుగా వెళ్ళబెడుతున్నారు. ఆవిడకి నెమ్మదిగా నచ్చచెప్పండి'' అన్నాడు రఘు

''ఇంక ప్రయాణం రెండు నెలల్లోఉంది. ఏం నచ్చచెప్పను? ఈవిడ ఏ అఘాయిత్యం చెయ్యకుండా ఈవిడనే కనిపెట్టుకొని కూర్చోనా? ప్రయాణపు ఏర్పాట్లు చేసుకోనా'''' అన్నాడు నరసింగరావ్ నిస్పృహగా.

''ప్రస్తుతానికి ప్రయాణం వాయిదా వేసుకొంటే?'' రఘు అడిగాడు

''సెషన్ సెప్టెంబర్ చివరికి మొదలవుతుంది కనీసం ఓ నెల ముందైనా వెళ్ళి యిల్లూ వాకిలి చూసుకోవాలి కదా! ఒక నెలైనా ఎక్లమటైజ్ అయితే యూనివర్శిటీ తెరిచేవరికి సులబంగా ఉంటుంది. పాఠాలు

ప రి ధి

ప్రిపేర్ అవడాని కిబ్బంది ఉండదు అసలే ట్రావెల్ ఎరేంజిమెంట్స్‌తో చాలా స్ట్రెయిన్ అవుతున్నాను దానికితోడు మనస్సుకు శాంతి లేకుండా ఈవిడ గొడవ ఒకటి''

''అయితే అత్తగారిని ఊర్లోవదలి వెళ్లక మీకు తప్పదంటారా?''

''ఆల్టర్ నేటివ్ లేదు''

''సరే! అయితే అత్తగార్ని మేము మా ఊరు తీసుకెళ్తాం''అని రఘు తన నిర్ణయం తెలియజేసాడు.

''కాని మీ అమ్మగారితోను, నాన్నగారితోను ఒకమాటైనా అనకుండానే...'' లక్ష్మి భయపడింది.

''ఫరవాలేదు. మీ అమ్మగారు మావాళతో పాటే వాళ్ళకి చెయ్యడం మనకెంత విధో ఈవిడకి చెయ్యటం అంతే''

''కానీ. '' అంటున్న అన్నపూర్ణమ్మతో.

''అనవసరపు అనుమానాలు పెట్టుకో

బ్యాలట్ కోసం వేస్తున్న దీపావళి సీరియల్ కథ

కండి. లక్ష్మిని వదిలేసి వెళ్తాను మీఆరోగ్యం కుదుటబడగానే వచ్చేయండి'' అన్నాడు రఘు.

''నువ్వు లక్ష్మితో వెళ్లేటట్లయితే ఇల్లంతా ఏకంగా అద్దెకిస్తాను అద్దెలో మూడువందలు నీకు ప్రతినెలా లక్ష్మి వాళ్ల ఊరు పంపే ఏర్పాటు చేస్తాను నీ డబ్బు ఖర్చు పెట్టుకొని నువ్వుంటే లక్ష్మికి నువ్వు భారం అనిపించవు'' అన్నాడు నరసింగరావ్ సంతోషంగా.

''ఈ రోజుల్లో డబ్బుకెంతో విలువుంది కాదనను అసిస్టెంటింజినీరుగా నా జీతం తక్కువే అదీ కాదనను నాకున్న బాధ్యతలు ఎక్కువే ఒప్పుకుంటాను కాని ఆవిడకు మీరు నెలనెలా మూడువందల రూపాయలు కాక మూడు రూపాయలే పంపే ఏర్పాటు చేసినా ఆవిడ నాకు భారం అనుకోను మేంతిన్నదే ఆవిడకి పెడ్తాను మేము పస్తుంటే ఆవిడని పస్తు పెడ్తాను'' అన్నాడు రఘు నొచ్చుకొంటూ

''నేను డబ్బు పంపే ఏర్పాటువల్ల మీరు నొచ్చుకునేటట్టయితే మానేస్తాను'' అన్నాడు నరసింగరావ్ గడుసుగా.

-' ఆగడుసుదనం గమనించి ''డబ్బుతో అవసరం నాకున్నాలేకపోయినా అత్తగారికీ వయస్సులో తప్పకుండా ఉంటుంది. ఆవిడ వద్దంటే తప్పించి ఆవిడకు మీరు పంపడమే న్యాయం. ఇందులో నా మనస్సు నొచ్చుకునే మాట ప్రసక్తేలేదు'' అన్నాడు రఘు

ఆ సాయంత్రం రఘు వెళ్లిపోయాడు. అతను వెళ్లిపోయాక ''ఆడపిల్లకి ఆస్తిలో వాటా ఇవ్వకుండా బాధ్యతమాత్రం అప్పచెప్పిపోతున్నావురా!'' అంది అన్నపూర్ణమ్మ బాధగా.

''రఘు ఏమీ అమాయకుడు కాదులెండి అత్తగారూ! మీకంటూ నెలకి మూడువందల ఖర్చు ఏమీ ఉండదని అతనికి తెలుసు అందుకని అదెల్లాగో మీరు వాళ్లమీదే ఖర్చు చేస్తారని అర్థం చేసుకొన్నాడు అందుకనే నెపం మీ మీద పెట్టి, డబ్బు మాత్రం పంపమన్నాడు '' అంది సుభద్ర

''నెలకి మూడువందలు ఆదాయం ఉన్న అందర్నీ నీ యింట్లో ఉంచుకుంటావా? వదినా!'' అనబోయి లక్ష్మి, దేశం విడిచి వెళ్లిపోయే వాళ్లతో మాటలు పెంచుకోడం ఇష్టంలేక ఊరుకొంది.

అన్నపూర్ణమ్మ లక్ష్మి ఇంట్లో ఉండటానికి మొహమాటపడ్డా మొదట్లో, తరువాత ఆ కుటుంబంలో పెద్ద ప్రయత్నం లేకుండానే కలిసిపోయింది జీవితం సాఫీగానే గడుస్తున్నా కొడుకు దగ్గర లేడన్న బాధ అప్పుడప్పుడు తలెత్తుతూనే ఉండేది కెనడా నుంచి సుభద్ర అప్పుడప్పుడు వ్రాసిన ఉత్తరాలు ఆ బాధని ఉపశమింపజేసేవి

వెళ్ళిన నాలుగున్నర ఏళ్లకి నరసింగరావ్ ఇండియా వస్తున్నట్టు ఉత్తరం వ్రాసాడు. తను మార్చిలో వస్తానని సెప్టెంబర్ చివరి వరకు ఉంటానని వ్రాసాడు తను సెబాటికల్ లీవ్‌లో రాబోవడంవల్ల విశాఖపట్నంలో ఉన్నన్ని రోజులు తను యూనివర్శిటీకి వెళ్లి వస్తూ ఉండాలని వ్రాసాడు — అన్నపూర్ణమ్మ సంతోషానికి అవధుల్లేవు రెండు నెలలు ముందుగానే అద్దెకున్న వాళ్లచేత యిల్లు ఖాళీ చేయించింది ఇంటికి రంగులు వేయించింది. పెరడు శుభ్రం చేయించింది రఘు సలహా పాటించి యూరోపియన్ పద్ధతిలో మరుగుదొడ్డి కట్టించింది

నరసింగరావ్ వాళ్లు రావటానికి ముందే లక్ష్మి రఘు, పిల్లలు బుజ్జమ్మ, బుజ్జిలను



రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు
B
R
I
T
A
N
N
I
A
Glaxo
BISCUITS
BRITANNIA
Glaxo
BISCUITS
పెరిగే పాపాయిలకు
రుచివంతమైన తోడు
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు మరీ అంత ప్రత్యేకమైన రుచి గలిగి ఉండటానికి ఏమిటి కారణం? వాటిలో గల సమృద్ధినిచ్చే, సంపూర్ణమైన పుష్టినిచ్చే లక్షణాలే పిల్లలకు యివి యిష్టం, పెరుగుతారు ఎంతో బాగా వాటితో. బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎదిగే మీ పిల్లలకు ఎంతో మంచివి.
బ్రిటానియా
బిస్కట్లు అత్యుత్తమమైనవి
లింటాస్-BBC GLX 6-140 TL

తీసుకొని విశాఖపట్నం వెళ్లారు. నరసింగరావ్ వచ్చేరోజున ఒక ప్రైవేట్ టాక్సీ తీసుకొని రఘు, లక్ష్మి వాల్తేరు స్టేషన్‌కి వెళ్లారు. ట్రెయిన్ వచ్చి ఆగింది. నరసింగరావ్, సుభద్ర, లక్ష్మిని రఘుని చూసి చెయ్యి ఊపారు. చెయ్యి ఊపినవాళ్లు నరసింగరావ్ సుభద్ర అని గుర్తుపట్టటం లక్ష్మికి రఘుకి కష్టం అయింది. నరసింగరావ్ నోట్లో పైపు పిల్లిగడ్డం, కళ్లకోటు, భుజాన్న కెమెరాలతో దిగాడు సుభద్ర భుజాలదాకా జుట్టు కత్తిరించుకొని విరబోసుకుంది. మాక్సీ వేసుకొంది. పెదిమలకి గోళ్లకి రంగు వేసుకొంది.లక్ష్మి రఘు వాళ్లదగ్గరగా వెళ్లారు.

"ఎలా ఉన్నావ్ లక్ష్మిడియర్?"అంటూ చనువుగా భుజంమీద చెయ్యివేసి దగ్గరికి తీసుకొంటూ అడిగాడు నరసింగరావ్ లక్ష్మికది ఏమిటో కొత్తగా అనిపించింది, ఆపైన "హౌ ఆర్‌యూ!" అంటూ రఘు చెయ్యి కుదిలించి పారేసాడు. సుభద్ర లక్ష్మిని చేతులు పుచ్చుకొని పలకరించి, రఘుని నవ్వుతూ పలకరించింది.

పలకరింపులయ్యాక "బాబేడి?" అని అడిగింది లక్ష్మి

"ఇంటికి వెళ్లి మాట్లాడుకుందాం" అంటూ గేటు బయటికి దారితీసాడు నరసింగరావ్.

ఇంటికి వెళ్లగానే అన్నపూర్ణమ్మ "బాబేడిరా?" అని అడిగింది.

"వాడు రాలేదు" అన్నాడు నరసింగరావ్.

"ఎందుకుట" అని వెంటనే అడిగింది.

"నన్ను గుమ్మంలో నిలబెట్టేసావ్! అన్నీ తాపీగా చెప్తాను. నన్ను లోపలికిరానీ! ఇంతకూ నువ్వెలాఉన్నావ్?" అని నరసింగరావ్ మాట మార్చేసాడు.

భోజనాలు అయ్యాక పెట్టెలు తెరిచాడు. "ఇదిగో అమ్మా! ఈ ట్రాన్‌సిష్టర్ రేడియో నీకు పక్కలో పెట్టుకొని పడుకుంటే భక్తిరంజని పాటలు వినిపిస్తాయి ఈ టేప్ రికార్డర్‌కూడా నీకే! అందులోవున్న టేప్ ఆన్‌చేసి మాడు ..అల్లాకాదు. ఇల్లా"అంటూ నరసింగరావ్ దాన్ని ఆన్ చేసాడు.

"మామ్మా! నేనిక్కడ ఉన్నాను. ఉద్యోగం చేస్తున్నాను. నువ్వెలా ఉన్నావ్? జానెట్ నీగురించి అడుగుతూ ఉంటుంది ఏప్పుడూ! మేమిద్దరం వస్తాం ఎప్పుడో." అంటూ బాబు గొంతుకు వినిపించింది.

పరిధి

"జానెట్ ఎవర్రా?" అని అన్నపూర్ణమ్మ ఆశ్చర్యంగా అడిగింది.

"వాడి వైఫ్" అన్నాడు నరసింగరావ్.

"కుర్రవెధవ వాడికి వైఫేమిట్రా!"అంది అన్నపూర్ణమ్మ

"బాబుకి పంధొమ్మిదున్నాయే మోకదా" అన్నాడు రఘు

"అంతే! అంతకంటే ఉండవు." అన్నాడు నరసింగరావ్.

"బాబు లాస్టియర్ గ్రేడ్యుయేట్ అయ్యాడు. గ్రేడ్స్‌కూడా బాగానే వచ్చాయి. నరసింగ్ వాడిని పోస్టు గ్రేడ్యుయేషన్ చెయ్యమన్నారు వాడు చదవనన్నాడు నీకుద్యోగం చెయ్యాల్సిన ఖర్మేమిట్రా అంటే 'నాకు చదువు కోవాల్సిన ఖర్మేం' అన్నాడు. పైగా 'మీరింకా ఇండియాలో లాగే థింక్

పనివేళల్లో బాతాఖానీ
మనకీ దేశానికీ నష్టం

చేస్తున్నారు. డిగ్రీలు పోగేసుకుంటే గౌరవం అని ఇక్కడ ఎవరూ అనుకోరు ఇక్కడ చదువంటే ఇంట్రెస్టుంటేనే పై చదువులు చదువుతారు. నాకు మంచి జాబ్ వచ్చింది. నేనందులోనే పైకొస్తాను. డాడీ మీద డిపెండై చదవటానికి నాకేం ఖర్మ నన్ను నేను సపోర్టు చేసుకోగలను" అన్నాడు వాడు మాట్లాడటం ఆలోచించడం అంతా కెనేడియన్సు లాగానే చేస్తాడు ఆఖరికి అమ్మాయిలతో డేటింగ్ విషయంలోకూడా అంతే! "ఇవన్నీ వద్దనుకుంటే ఇండియావెళిపోదాం. అక్కడ మార్కెట్‌లో ఏదో ఒకడాకి నన్ను అమ్మేద్దురుగాని అంతేగాని కెనడాలో ఇండియన్స్‌లా ఉందామంటే కుదరదు. అన్నాడు." అంది సుభద్ర,

"ఇంతకూ జానెట్ ఎవరు?" అన్నపూర్ణమ్మ అడిగింది.

"వాడు అక్కడ అమ్మాయినే పెళ్లిచేసుకున్నాడు. ఆ పిల్ల కార్లు బాగుచేసేవాడి కూతురు. నేనేదో అనబోతే 'తెలుగు సినిమాల్లోలాగా వంశగౌరవం కబుర్లు చెప్పకు. పైగా ఇక్కడ నల్లవాళ్లమైన మనం తెల్లవాళ్లైన జానెట్‌వాళ్ల కంటే తక్కువ కులం వాళ్లం' అన్నాడు. ఇంకేం అనలేకనోరు మూసుకున్నాను"అని సుభద్రకథ ముగించింది.

సుభద్ర వేషంలోనేగాని భావాల్లో పెద్దగా మారలేదు అనుకొంది లక్ష్మి తన మనవడి పెళ్లి తను మాడలేదని అన్నపూర్ణమ్మ బాధపడింది.

"పోనీ దాన్ని తీసుకొనే రాకపోయాడా?" అని అడిగింది అన్నపూర్ణమ్మ

"వాళ్లది కొత్త కాపురం కదా! కొంత డబ్బు దాచుకొన్నాక వస్తారు. వాళ్ల టికెట్స్‌కి నేను పే చేస్తానన్నా, వాళ్లు వద్దన్నారు" అన్నారు నరసింగరావ్

"జానెట్‌కి వాడు ఇండియావస్తే తనకి దక్కడేమోనని భయం" అంది సుభద్ర

కొద్ది రోజులుండి లక్ష్మి, రఘు పిల్లలు వెళ్లిపోయారు బాబు పెళ్లి చేసుకొని విడిపడటం మగవాడైన నరసింగరావుని ఎక్కువ బాధ పెట్టలేకపోయినా, సుభద్రని బాగా బాధ పెటిందని లక్ష్మి గుర్తించింది

"బాబు ఇంప్రెషబుల్ వయస్సులో కెనడా వెళాడు అతను కెనేడియన్‌లా ఆలోచించటం ప్రవర్తించడంలో ఆశ్చర్యం లేదు' అన్నాడు రఘు లక్ష్మితో

"ఇది సుభద్రకి పెద్ద దెబ్బే! పాపం" అంది లక్ష్మి.

12

నరసింగరావ్, సుభద్ర తిరిగి కెనడా వెళ్లిపోయారు వెళ్లిన కొన్ని నెలలదాకా ఉత్తరాలు మామూలుగానే అందాయి లక్ష్మికి. తరువాత ఓ ఆరు నెలల పాటు ఉత్తరాలు ఆగిపోయాయి అన్నపూర్ణమ్మ ఆందోళనపడి ఎన్ని ఉత్తరాలు వ్రాయించినా వాళ్ళు జవాబు వ్రాయలేదు. అల్లాంటిది ఒకరోజు సుభద్ర దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది.

లక్ష్మికి,

ఏం రాయను? నారాత గురించి రాయాలి, మీ అన్నయ్య తన దగ్గర పి హెచ్ డి. చెయ్యటానికి వచ్చిన పంజాబీ అమ్మాయితో అతిగా ప్రవర్తిస్తుంటే "మన బాబు అమ్మాయయి ఉంటే అంతే వయస్సుండును మన అమ్మాయికి" అని మందలించను దాంతో నాకు ఆయనకి ఘర్షణ జరిగింది

ఆయనకి మొదటినుంచి ఈ వాతావరణంలోని ఉద్రిక్తత నచ్చింది ఆయన మొదట్లో ఆడ మగా అందరితోను కలిసి తాగుతుంటే వద్దనేదాన్ని. దానికాయన, "నువ్వూ తాగు" అనేవారు, ఆయనకోసం నేను సోషల్

(44వ పేజీ చూడండి)


డిపీస్
ఆనందానికి
అతిముఖ్యం
అమ్మయ్య, ఎట్లాగైతేనేం, యింటికి విందు భోజనానికి
రావడానికి బాస్ ఒప్పుకున్నారనుకోండి అయితే వచ్చిన -
చిక్కల్లా యిప్పుడేం చెయ్యాలా అన్న సందిగ్ధావస్థలో
పడ్డారు మీరు. అవునా !
నానారకాల వంటకాలు విందుకు సమకూర్చారనుకోండి.
అది మరీ విచ్చల విడిగా ఖర్చు పెట్టినట్లు
కనిపించవచ్చు అలా కాకుండా కాస్త సంసార
పక్షంగా విందు అమర్చారనుకోండి—అది
పిసినిగొట్టుతనం అనిపించవచ్చు
మరి మీరు చిక్కులోనే పడ్డారు.
ఫరవా లేదు లెండి బాస్‌లో ఉషారు
పుట్టించేందుకు డిపీస్ లైమ్ జ్యూస్ కార్డియల్
యివ్వండి వారి శ్రీమతి కోసం అంటారా?
రుచి గలిగిన డిపీస్ పళ్ళ రసాలు
రకరకాలు ఉండనే ఉన్నాయి—
టొమాటో, అనాస,
ఆరెంజ్, మామిడి
విందును, అప్పటికప్పుడు వడ్డించేందుకు వీలైన
డిపీస్ టొమాటో సూప్ లేదా డిపీస్ స్వీట్ కార్న్‌తో
తయారైన సూప్ వడ్డనతో మొదలు
పెట్టండి చిటికలో తయారు
చేయవచ్చు వాటిని.
మీరు వండేటప్పుడు డిపీస్ వస్టర్ షైర్‌సాస్ గనక కొంచెం తగిలిస్తే
వంటకాలు మరింత రుచిగా
తయారవుతాయి వానిని టొమాటో
కేచప్ లేక 8 ఓ. 8 సాస్ కలిపి
వడ్డిస్తె మరింత రుచి
డిపీస్ ఫ్రూట్స్ మరియు జెల్లీన్‌తో రుచిలో
మంచి తేడాగల ఆహారపదార్థాలను
తయారు చేయవచ్చు లోపలి భాగాలను
అలాగే వుంచి ఆరెంజ్ పెచ్చులు
తీసి వేయండి ఆ ముక్కలను డిపీస్
ఆరెంజ్ జెల్లీతో కలపండి వానిపై
క్రీమ్ వేయండి అపైన వడ్డించండి ఎంతో సరదాగా,
పసందైన విందుకు అది ఉత్తేజకరమైన ముగింపే మరి!
Dipy's BAKED BEANS
Dipy's TOMATO SOUP
Dipy's SWEET CORN
Dipy's TOMATO KETCHUP
Dipy's LIME JUICE CORDIAL
Dipy's WORCESTERSHIRE SAUCE
Dipy's ORANGE JELLY CRYSTALS
డిపీస్ సమకూర్చే రకరకాల ఆహారపదార్థాలను వాడండి—వాని రుచిని మర్చిపోలేరింక
Dipy's LIVE HAPPY FOODS
Interpub/HL/8/75 Tel



గోపీ మొహం చూస్తే మోహం కనిపిస్తుంది అతని ఆలోచనలన్నీ అమ్మాయిలపైనే! అతని కళ్లల్లో మెదిలేది చదువు ఒకప్పుడు— అతను కలవరించేది యింజనీరింగులో సీటు ఒకప్పుడు కాని యిప్పుడు— యింజనీరింగు స్టూడెంటుగా— అతని ఆలోచనలన్నీ అందమైన అమ్మాయిలు తాకట్టు కి పట్టేరు, మంచి మంచి రంగు రంగులచీర, దానికి మాచ్ అయే జాకెట్టు, సూదిముక్కు కళ్లకు కాస్త ఎక్కువగా కాటుక, తెల్లని కోలమొహం, అందులో కళ యివంటే అతను అడక్కపోయినా చెవికోసుకుంటాడు. అతనికి గుర్తుకురాని అమ్మాయిలు పాపులు! అతనితో అప్పుడప్పుడు కొంచెం కొంచెంగా మాట్లాడె అతని క్లాస్‌మేట్ వనజ చిన్నప్పుడు అతని క్లాసులో ఫస్టు బెంచీలో కూర్చున్న ఒకానొక అందం! అతన్ని ఆమె గుర్తుంచుకున్నా లేకపోయినా అతనికిమాత్రం తలుపుకొచ్చే సరళ! అతనితో ఎప్పుడూ మాట్లాడని నీరజ అతను కనిపిస్తేచాలు రెండు మొహాలతో పలకరించే రాధ అంతా అతనిహృదయంలో టిక్కెట్టు లేకుండా పయనిస్తున్నారు. అతని హృదయం పుష్పక విమానం!

అతను విన్నాడు కాలేజీలో ఆడవాళ్ళ సంగతి యింజనీరింగులో చేరేదాకా అతనికి తెలీదు ఆడవాళ్లు అలా ఉంటారని వాళ్ళ స్నేహాన్ని పొందడం అంత సులభమని! నూరిపోసేరు అతని క్లాస్‌మేట్స్. దసరా శెలవల్లో సరదా చెయ్యమన్నారు థీరీ అంతా చెప్పేరు. ప్రేస్ చెయ్యడానికి కావలసిన కిటుకులన్నీ టూకీగా ఎఫెక్టివ్‌గా చెప్పారు "శెలవలయే నా ప్రోగెస్ రిపోర్ట్ యిస్తా యిక చాలు—" అన్నాడు గోపీ వాళ్లతో "దట్స్ ఫైన్— గుడ్ లక్" అన్నారు వాళ్లు

ఆ విశ్వాసంతోటే ఉరకలు వేస్తూ ఇంటికొచ్చేడు అయిన ఊర్లో తెలుసున్న ఆడవాళ్ల లిస్టుని పరికించి పరికించి చూసేడు రాధ, జానకి, సరోజ ముగ్గురిలో ఎవరో ఎవరో ఒకరు అయితే ముగ్గురూను కాని సూర్యంగాడు పానకంలో పుడకలా తగిలేడు చదువుకి వాడు పెర్సానిఫికేషను చదువుమీదున్న శ్రద్ధ యింజనీరింగులో చేరేక వాడికి సడలించలేదు వాడి మనసులో అమ్మాయి అనే పురుగు బాధపెట్టడంలేదు శెలవలయేక సెషనల్సు అందుకోసం రోజూ పొద్దున్నే "ఏం చదువుతున్నావ్? ఆ చాప్టరు నోట్సుందా? ఈ చాప్టరు కష్టంగా ఉందిగురూ—" అంటూ గోపీని వేపుకు తింటున్నాడు గోపీ నాన్నగారికి సూర్యం అంటే అభిమానం తెలివైనవాడు కనుక అతను కనిపెట్టేసేడు గోపీ సిన్సియర్ స్టూడెంటు కాకుండా పోతున్నాడని రెండు మూడుసార్లు అతను ఆ కారణంచేత గోపీని మందలించేడు కాని గోపీ అంతగా లక్ష్యపెట్టలేదు సూర్యంమీద ఒళ్ళుమండి, గోపీ ఆరోజు పొద్దున్నే "చదువు ప్రసక్తి తీసుకు రాకింక" అన్నాడు అతనితో సూర్యం దానికి బాధపడి "నువ్వేనా యిలా అంటున్నావు?" అని స్నేహితుడి కంఠంతో అన్నాడు "సరే నీ యిష్టం నీఖర్మ" అనకూడా అని వెళ్లిపోయేడు "ఛఛ ఏమిటిలా చేసేను" అని గోపీకి అనిపించక పోలేదు కోరికల కోయిల గానం అతన్ని పరవశింపచేస్తూంటే అతని మాటలు అంతగా పట్టలేదు "మూడ్రోజులు చాలు వేధన పరీక్షలకి—" అని తన్నుతాను సముదాయించుకొని సూర్యంగాడి మాటలు తెచ్చిన బాధని ధైర్యంగా ఎదుర్కొన్నాడు

జానకికోసం రెండ్రోజులు తిరిగేడు ఊర్లో లేదని వాళ్ల తమ్ముడిద్వారా అతి కష్టంమీద తెలుసుకున్నాడు సరోజకోసం బీట్లు వేసేడు కాని వాళ్ల మామయ్య ఒకతను వస్తాడులా ఉండడంచూసి ఏమైనా జరిగితే వీపు విమానం

మోత అవుతుందని గ్రహించి ఆమె ఊసుకి పోకూడదనుకున్నాడు. యిక మిగిలింది రాధ! ఆ అమ్మాయి వాళ్ళ అమ్మగారు, అతని తల్లి గారు స్నేహితులు. వాళ్ళింటికెళ్తే ఆమె ఆప్యాయంగా పలకరిస్తుంది. అనుకున్నట్టు ట్రిప్‌గా తయారై బసంతమాలతి పౌడరు బాగా బుగ్గలకి పట్టించి వెళ్లేడు వాళ్ళింటికి.

"ఓఁ ... అయితే పెద్దవాడివై పోయావోయ్ ... మాయింటికి రావటం మానేసావ్" అంది ఆవిడ కుర్చీలో కూర్చోమంటూ. గోపీ మొహమాటం, సిగ్గు కలిసిన నవ్వు నవ్వేడు.

"అమ్మాయ్ రాధా, ఎవరొచ్చారో చూడు ... కామాక్షమ్మగారి కొడుకు ... యింజనీరు!!' అంటూ రాధని పిలిచింది ఆవిడ.

"గుర్తున్నానా?" అంది రాధ వస్తూనే నోట ఏ మాటా రాక ఉన్నావన్నట్టు మొహం పెట్టేడు గోపి. అందంగా రాధ

(32వ పేజీ చూడండి)



డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

బి ఆర్. డి. – పెద్దాడ.

మా పాపకు 12 సం. లు. ఒకటిన్నర సం. ల క్రిందట జ్వరం, తలనొప్పి, గుండె నెప్పి, కీళ్ల నలుపులు వాయుటం వచ్చినది. 6 మాసముల నుండి ఇంజక్షనులు, మందులు వాడుతున్నాము. అన్ని జబ్బులు తగ్గినాయి కాని గుండె నెప్పి తగ్గలేదు. ఈ జబ్బు ఆరంభంలో వారానికో మారు గుండె నెప్పి వచ్చేది. ఇప్పుడు రోజూ వచ్చుచున్నది. బడికి వెళ్ళుటకు కష్టముగా ఉన్నది.

'రుమాటిజమ్' అనే రోగం కొందరికి చిన్న వయసులో ఏర్పడి తగిన గమనింపు లేక వదలి వేయబడినప్పుడు ఈ రోగ ప్రభావం హృదయానికి దానిలోని కవాటములలోనికి (వాల్వ్స్) ప్రవేశించటం సహజమే కదా! దీనివలన తరచూ గుండె నెప్పి ఏర్పడుతుంది. ఆయాసం రావటం కూడా ఈ రోగలక్షణాలలో ముఖ్యమైనది. ఈ పరిస్థితులలో మన దేశంలోనే ఉమలులో ఉన్న హృదయ చికిత్స(శస్త్ర) మంచి మార్గం.

ఎమ్. కె. ఎమ్. జి. సంతగుడిపాడు.

మా అమ్మగారికి 3 నెలల క్రిందట జ్వరము వచ్చినది. ఆ జ్వరములో చెవిలో శబ్దములాగా వినిపించింది జ్వరం వచ్చిన రోజులలో కొన్ని ఇంజక్షన్లు వాడారు. మొదట కుడిచెవి అసలు వినిపించలేదు. తర్వాత 15 రోజులు రెండు చెవులూ బాగా వినిపించినవి. ఆ తర్వాత రెండు చెవులూ బాగా శబ్దం అవుతున్నాయి. రెండు చెవులలో రైలు ఇంజను శబ్దం లాగా టకటక శబ్దం వస్తోంది. ఇ. ఎన్. టి. స్పెషలిస్టుకు చూపించగా 'ఎక్స్‌రే' తీసి ఏమీ లోపంలేదన్నారు.

చెవులకి ఏవైనా రోగాలు రావటం అంటూ జరిగితే, ఆ రోగం ఎక్స్‌రే తీసినంత మాత్రాన రోగ నిర్ధారణ జరుగుతుందని, అనుకోడము చాలాసహజంగా జరిగేదే! ప్రత్యక్షంగాను మరికొన్ని ఆయుధాలు ద్వారాను, కొన్ని పరికరాల ద్వారా శబ్దాలనుఒక కాగితంమీద రికార్డు చేయుటం ద్వారాను, మరికొన్ని ఇతర పరీక్షల ద్వారా కూడా రోగనిర్ధారణ తప్పక జరుగుతుంది కాబట్టి మీరు ఆ "ఎక్స్‌రే" గొడవ మాని, పెద్దపెద్ద వసతులు గల వైద్యకళాశాల ఆస్పత్రులలో చూపించండి అక్కడ మీకు కావలసిన సహాయం తప్పక లభిస్తుంది

కె ఆర్. బద్వేలు

నాపళ్ళు శుభ్రముగాఉంటాయి. కాని చెడువాసన వస్తుంది పళ్ల డాక్టరుగారు పళ్లలో ఏమీలోపము లేదన్నారు. శ్వాసకోశములోనో, జీర్ణాశయములోనో ఏమైనాతేడాఉన్నదా? దీనికిఏమైనామందులున్నాయా

'పళ్ళు" (దంతములు) పరిశుభ్రంగా ఉన్నాయని, దంతవైద్యులు చెపితే ఈ దుర్వాసన దంత సంబంధమైనది కాదని తెలుస్తూనే ఉందిగా!

మీరే వ్రాసినట్లుగా, శ్వాసకోశంలో, చీము వంటి కఫం పేరుకొని ఉన్నా (లంగ్ యాబెస్, ఎంపయీమా బ్రాంకియెక్టేసిస్), జీర్ణాశయంలో కొన్ని జీర్ణధాతువులు లోపించగా తద్వారా ఆహారం సరిగా జీర్ణంకాక, పిత్తరసం ప్రభావంవల్ల ఇలా చెడువాసన మాటాడినప్పుడు రావటం జరుగువచ్చును.


వైద్య పరీక్షవల ఎందువల్ల అయింది తెలుసుకొని, దానికి తగినచర్యలు తీసుకుంటే మంచిది! అంతవరకూ నోటిని, లిస్టరిన్, డెట్టాల్ మొదలయిన వాటితో 2, 3సార్లైనా ప్రతిరోజూ శుభ్రపరచటం మంచిది. ●

* సినిమా విశేషాలు *

బంగారు మనిషి

బడిపంతులు" చిత్రాన్ని అందించిన త్రివేణి అధినేత పేరాజుగారి ద్వితీయ చిత్ర రాజమే బంగారు మనిషి' వర్ణ చిత్రము

నటరత్న నటన అందరినీ ఆకట్టుకునే విధంగా బంగారు మనిషి పాత్రను పోషించారు బాధ్యతగల ఆఫీసరుగా, కర్తవ్యం తెలిసి కుమారు



'బంగారు మనిషి'లో ఎన్.టి.ఆర్., లక్ష్మి

...గా నందమూరి అద్వితీయంగా నటించారు.

జిల్లా కలెక్టరుగా రామారావు, అదే ఆఫీసులో బంట్రోతుగా గుమ్మడి (తనయుడు కలెక్టరు; తండ్రి ప్యూను) తారసపడే ఘట్టాల్లో రామారావుగారి ...నతో గుమ్మడి పోటీ పడిన సన్నివేశాలను ప్రేక్ష...యి కరతాళ ధ్వనులతో ఆనందించగలరు.

మహదేవన్ మధుర సంగీతం, గొల్లపూడి ...భీర రచనా శైలి, విఠల్‌రావ్ విశిష్ట ఛాయాగ్రహణం, భీంసింగ్ దర్శకత్వ ప్రాభవం "బంగారు మనిషి" చిత్రానికి ధన వర్షాన్ని కురిపించగలదు.

చిత్రంలో లక్ష్మి, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, శరత్‌బాబు, శ్రీధర్, ...ర్మల గిరిజ, రమాప్రభ, హేమాచవుదరి వారి పాత్రలకు పూర్తి న్యాయం చేకూర్చారు.

మంచి మనిషి" పేరాజుగారికి "బంగారు మనిషి' రామారావుగారి సహకారం ఎంతేని లభించింది.

ప్రతి కుటుంబం చూడదగిన వుత్తమ అంశాలు ...ండిన "బంగారు మనిషి" చిత్రం శ్రీ ఫిలింస్‌కు శ్రీ'...ి ఆర్జించగలదు.

దీవార్‌లో ఎన్టీఆర్

సుపర్బ్ అనెడి ఏకగ్రీవ ప్రజా ప్రశంసను అందుకునే విధంగా "నటరత్న" ఆ పాత్రకు రూప కల్పన, జీవకల్పన చేస్తున్న విజాన్ని రషస్ చూచిన విమర్శకులు వెల్లడించారు.

"అమితాబ్‌బచన్" నటించిన దానికన్నా మిన్నగా రామారావుగారు ఆ పాత్రను పోషిస్తున్న నిజాన్ని నేను కళ్లారా చూశాను.

జూబ్లీ చిత్రం

రాజ్యం కంబైన్స్‌కు శుక్రదశ ప్రారంభమైనది నిజం గాబట్టే, "దీవార్"లో రామారావుగారు అంగీకరించడం జరిగింది.

నా వూహ నిజం అయితే, "దీవార్"కు జూబ్లీ తథ్యము. నా వూహకు కారణం లేకపోలేదు.

ఏ పాత్రకు ఎవరు సరితూగగలరో, వారిని ఎంపిక చేసినందుకు, ఫలితం ఆరోగ్యకరంగా వుండక పోతుందా?

"నటరత్న"తోబాటు అంజలీదేవి, రామకృష్ణ, మంజుల, లత, ప్రభాకరరెడ్డి, త్యాగరాజ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

రచనకు డి. వి. నరసరాజు, సంగీతానికి మహదేవన్, ఛాయకు శ్రీకాంత్ సారధులు.

"యాక్షన్ విత్ సెంటిమెంట్" కథలకు ...ల్ సమర్థుడు అని చెపితే, అతిశయోక్తి కాదేమో!

సుందర్‌లాల్ నహతా సమర్పించు యీ కాస్ట్లీ వర్ణచిత్రాన్ని లక్ష్మీరాజ్యం, శ్రీధరరావు నిర్మిస్తున్నారు.

శ్రీ ఫిలింస్‌లో ఎన్టీఆర్!

పది + ఒకటి సంవత్సరాల తరువాత ఎన్టీ రామారావుగారికి, శ్రీ ఫిలింస్‌కు బంధుత్వం కుదిరిన పర్యవసానమే 'నటరత్న' నటిస్తున్న రెండు వర్ణ చిత్రాలు శ్రీ ఫిలింస్‌కు వెళ్లాయి.

త్రివేణి పేరాజుగారి "బంగారు మనిషి", దాసరిగారి "మనుషులంతా ఒక్కటే" శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలవుతాయి.

"మనసున్న మనిషి గాబట్టే, ఎన్టీఆర్ ఎవ్వరిని నొప్పించలేరు. కోరి వచ్చిన వారిని కాదనలేరు. ఈ రెండు సుగుణాలే ఆయనకు శ్రీరామ రక్ష."

ఎన్టీఆర్‌కు అపజయమా?

రాబోయే రామారావుగారి చిత్రాలన్నీ ఆయనకు జయ శబ్దాన్ని, స్వీట్ సౌండును వినిపిస్తాయి. అపజయం ఎరుగని "ఎదురులేని మనిషి"గా రామారావుగారిని పేర్కొనవచ్చు.

"వేములవాడ భీమకవి" చిత్రంతో ప్రారంభమయ్యే విజయనాదం "బంగారు మనిషి, మనుషులంతా ఒక్కటే, దీవార్" చిత్రాలతో మారు మ్రోగడం తథ్యం.

పై నుదహరించిన చిత్రాలన్నీ రామారావుగారి అద్భుత నటనతో, అద్వితీయ కౌశలంతో సర్వజన సమ్మతిని పొందగలవు గాబట్టే 'నటరత్న'కు అపజయమనేది సంభవించదు.

చిత్ర నిర్మాతగా శారద

ఇంతవరకు నటిగా యావద్భారత ఖ్యాతి నార్జించిన శారద చిత్ర నిర్మాత అయ్యింది.

"ఊర్వశి" చిత్రాన్ని తమిళ భాషలో నిర్మించడంతోబాటు, "నల్లమ్మాయి... తెల్లమ్మాయి" పాత్రలను పోషిస్తున్నది.

రోజూ తమిళం ప్రాక్టీస్ చేస్తూ, తన వాచకంపట్ల ఎవరూ వేలెత్తి చూపలేని విధంగా శారద తమిళం నేర్చుకుంది.

నిర్మాత అయ్యారు కదా, దర్శకత్వం కూడా చేపట్టలేకపోయారా అని ప్రశ్నించాను.

ఎవరు చెయ్యాల్సిన పని వాళ్లు చేస్తేనే, ఏ విద్య అయినా రాణిస్తుంది అనెడి ఆమె సమాధానం అక్షరాలా నిజమనిపించింది.

"ఊర్వశి" చిత్రంలో ముత్తురామన్ నాయకుడు. ఆయనతో "బలిపీఠం" తమిళ వెర్షన్ కూడా నటిస్తున్నట్టు శారద చెప్పింది.

(29 వ పేజీ చూడండి)



'కక్ష—శిక్ష'లో రాజకోకిల, జయశంకర్

సీరియల్

మనుగడలో మలుపులు

జీడిగుంట రామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

> **జరిగిన కథ 2** · తన చిన్నవాడే తమతో సంబంధం తెంపుకున్న మేనమామ వెంక[్రటామయ్య యింటికి వచ్చిన సూర్య ప్రకాశరావు తనెవరో చెప్పుకోవాల్సి వచ్చి నందుకు బాధపడ్డాడు వెంక్రటావ్ భార్య వర్ధనమ్మ కూతురు రాధ తన తల్లి బ్రతి కున్నపుడే తన పెళ్లాంగా ముద్ర వేయించు కున్న రాధ ఎలా వుంటుందో తెలీకపోయినా ప్రాణప్రదంగా ప్రేమిస్తాడు సూర్యం సూర్యానికి రాధ నిచ్చి పెళ్లి చేయటం తన కిష్టం లేదని వెంక్రటామయ్య వర్ధనమ్మతో అంటూన్న మాటలు వింటాడు సూర్యం

మర్నాడు పొద్దున్న, కాఫీ కప్పుతో గదిలోకి అడుగు పెట్టిన రాధ, సూట్‌కేసులో బట్టలు సర్దు కుంటున్న సూర్యాన్ని చూసి ఆశ్చర్యపోయింది

"అదేమిటి బావా ? పొద్దున్నే సూట్‌కేసు సర్దుకుంటున్నావ్ ?" అంది కాఫీ కప్పును స్టూలు మీద పెడుతూ !

"నేను వెళ్లిపోతున్నాను రాధా" – ఆమెవైపు చూడకుండానే అన్నాడు సూర్యం

"నిన్న సాయంత్రం మా నాన్న అన్న మాట లకు కోపం వచ్చిందా ?" –

"కోపం ఎందుకూ ? మామయ్య కొత్తగా ఏమీ అనలేదుగా ! ఉన్నమాటే అన్నాడు విరిగి పోయిన మనసుల్ని కలపాలని ప్రయత్నించటం బుద్ధి తక్కువ కాక మరేమిటి ? "–

"ఏమిటో నువ్వేం మాట్లాడుతున్నావో నా కర్థం కావటంలేదు 'నువ్వింకా పండుగ వెళ్లే వరకూ వుంటావూ, నాతో కబుర్లు చెబుతావూ' అనుకున్నాను" – రాధ కళ్లల్లో నీళ్లు నిలిచాయి

"నువ్వు వుత్త అమాయకురాలివి రాధా' – సూట్‌కేస్ తాళాలు వేసేసి కాఫీ కప్పు తీసుకుంటూ అన్నాడు సూర్యం

"అవును ! మా నాన్న కూడా అలాగే అంటాడు అందరూ, అస్తమానం నన్నలా అంటూంటే నాకు ఏడుపు వస్తుంది తెలుసా ?"

"ఎందుకూ ? – అంతటి అమాయకత్వంగా వుండటం కూడా అదృష్టమే రాధా ! అహం భావం అనేది మనిషిని అగాధాలకు లాగేస్తుంది అమా యకత్వం పదిమందిని ఆకట్టుకుంటుంది ఇన్నాళ్లూ నిన్ను ఆరాధించాను ఇప్పుడు నీ అమాయకత్వాన్ని ప్రేమిస్తున్నాను అంతే " – అంటూ ఖాళీ అయిన కాఫీ కప్పును ఆమె చేతికిచ్చి 'సూటుకేసు' లందుకున్నాడు

వంటగది దగ్గరకు వెళ్లి గుమ్మం దగ్గరే నిలబడి –

"నేను వెడుతున్నాను అత్తయ్యా ! మామయ్య పొలం వెళ్లిపోయినట్లున్నాడు రాగానే చెప్పు !" అంటూ గబగబా అడుగులేస్తూ బయటకు నడిచాడు సూర్యం

వంట గదిలోవున్న వర్ధనమ్మ, మధ్యగదిలో వున్న రాధ, కొయ్యబొమ్మల్లా అలాగే నిలబడి పోయారు

వసారాలో వున్న రాజు అందరివైపు అయో మయంగా చూశాడు వాడి గొంతే కాదు, మనసు కూడా మూగవోయింది ఆ క్షణాన !!

4

సిరిపురం నుంచి సూర్యం రాక కోసం ఎదురు చూస్తున్న శేషగిరికి ఏ పనీ చేయబుద్ధి కావటం లేదు

ఆ వారం రోజులూ ఏ పనీ కాకపోవటం, తన కొడుకు మీద వున్న ఆప్యాయతను గుర్తు చేయటం కంటే, తనకున్న చాపల్యం తనను వెక్కిరించినట్టని పించింది

'ఇలా అయితే రేపు వాడు డాక్టరై, వైద్యం చేయటానికి మరో ఊరు వెడితే, తను బెంగతో రోగి కావల్సిందేనా ?' అనుకుంటూ చెఱువు చప్టాకి వెయ్యాల్సిన సున్నాన్నీ ఇసుకనూ తెప్పించి, మళ్లీ ఆ పనిలో నిమగ్నమయ్యాడు

కానీ –

నిర్మలమైన మనసు కలిగి ఆత్మాభిమానం ఘాటుని అన్నయ్యకే చూపించిన సున్నం లాంటి శాంతా, ఆమె తోడుగా వుంటే ఎన్ని కష్టాలనైనా భరించి శారీరకంగా మానసికంగా ఇసుకలా నలుగు తున్న తనూ !

తిరుగుతున్న గానుగలో శేషగిరి మనసు పదే పదే నలుగుతోంది తను సాధించిన సూర్యం చదువు, ఇసుకను త్రవ్వి దప్పిక తీర్చుకున్నట్టు అవుతుందేమో సన్న బాధ కలుగుతోంది

శేషగిరి మనసులో గతం సుళ్లు తిరుగు తోంది !

*　　*　　*

ఆ రోజు తనకి బాగా గుర్తు పట్నంలో చదువుకునే వెంకట్రామయ్యని స్టేషన్లో వదలిపెట్ట టానికి కావిడేసుకుని ఓ చెంప అతని బట్టలున్న సూట్‌కేసునూ మరోవైపు పుస్తకాలున్న పెట్టెనూ మోకాటి లోతు బురదలో, పక్కనున్న టౌనుకు, మోసుకుంటూ వెళ్లాడు తను !

వెంకట్రామయ్య ఎక్కిన తరువాత రైలు సాగిపోతూంటే – ఆ స్టేషను పేరును కూడబలుక్కుని కూడా చదువుకోలేకపోయాడు ! 'నేనుకూడా చదువుకుంటే ఎంత బావుణ్ను' అని కూడా అనుకున్నాడు

'దారి ఖర్చులకు ఉంచుకోరా' అని ఆదిశేషయ్య ఇచ్చిన రెండు రూపాయలతో మరచిపోయిన చదు వును నెమరవేసుకోవటానికి, మళ్లీ పెద్దబాలశిక్ష కొనుక్కున్నాడు తను

ఓసారి పనిమీద సావిట్లోకి వచ్చిన ఆదిశేషయ్య నెమరువేస్తున్న పోట్లెద్దు వీపు నానుకుని తను పెద్దబాలశిక్ష పెద్దగానే చదువుతూంటే ఎంతసేపో విన్నాట్ట అది తెలుసుకున్న తను సిగ్గుపడి పోయాడు ఆదిశేషయ్య పొగడ్తకోసం అంటున్నా డేమోనని సర్దుకున్నాడు

శేషూ' అని ఆ మర్నాడు ఆప్యాయంగా పిలిచి, పుస్తకాలు తెప్పించి చదువుకోమన్నాడు మరో మంచి లాంతరు కూడా కొనిచ్చాడు అయన తన చదువు సంగతి దేవుడెరుగు దాని పుణ్యాన సావిట్లో వెలుతురికి ఎద్దులు విశ్రాంతిగా కునుకు తీసేవి !

వీధి బడికి పోయి వచ్చే శాంత, అప్పట్లో తను చదివే తప్పులు చెప్పి వెక్కిరించేది శాంత పెద్ద దయింతర్వాత చదువు మాన్పించేశారు కానీ వీలు దొరికినప్పుడల్లా ఏదో ఒక పుస్తకం చదవటం తను మాత్రం మానలేదు

ఆదిశేషయ్య అప్పుడన్న మాటలు గుర్తుకు వస్తే ఇప్పటికీ ఆయన తన ముందున్నట్లుగా అనిపి స్తుంది "అల్లుడా నువ్వూ చదివి వూళ్లేలితే నీ ఎద్దులు అరకెత్తుకోనంటాయి అయినా చదు వనేది సంస్కారం కోసం ! నువ్ చదువుకొని నేర్చుకోవాల్సిన సంస్కారం నీకు పుట్టుకతోనే వచ్చింది" – అని ఆయనంటే తను ఉప్పొంగి పోయాడు

ఆదిశేషయ్య ఎవరితోనూ ఆట్టే మాట్లాడడు అలాంటివాడు, ఆ యింట్లో అడ్డమైన చాకిరీ చేసే తనను 'అల్లుడా' అని పిలిస్తే, తనే కాదు తోటి కమతగాళ్లూ – నెమరవేసే ఎద్దులూ ఉలిక్కిపడ్డాయి

సెలవల్లో వెంకట్రామయ్య పెళ్లి జరిగితే తన కంటికి కునుకు రాలేదు

ఆ తోరణాల నీడన, 'శాంత పెళ్లెప్పుడ'ని ఆదిశేషయ్యని పెద్దమనుషులు అడిగితే, – 'శేషూ' అని ఆయన తనను పిలిచినప్పుడు తన గుండె గుభేలుమంది అంతమందిలోనూ తననే చూపించి 'నాకు తగ్గ అల్లుడు నా దగ్గరే వున్నాడు నేనూ శాంతా పని కట్టుకుని వెతకనవసరంలేదని' అంటూంటే, సిగ్గుతో చితికిపోయాడు

అన్నమాటని నిలబెట్టుకునే ఆదిశేషయ్య పదిమందిలోనూ అన్నమాటను చెల్లించుకోకుండ వుండగలడా ? ఏమో ? !

తను 'శాంతకి తగినవాడినేనా' అని సావిట్లో తలపోస్తూంటే ఆదిశేషయ్య తన భుజంమీద చెయ్యి వేసి 'అల్లుడూ, నా ఆస్తీ, పొలం, పుట్రా, చూసి ఆవురావురు మంటున్న వాళ్ల కళ్లల్లో ఇవాళ కారం కొట్టాను నీకు దిష్టి తగిలిందేమో–' అంటూ మిరపకాయలు మంత్రిస్తే, నిజంగా తన కప్పుడు ఆదిశేషయ్య ఒళ్లో తనివితీరా ఏడ్వాలనిపిం చింది ఆయన మంచితనం తననలా పిరికివాడ్ని చేసింది అలాంటి వ్యక్తిత్వం వున్న ఆదిశేషయ్య తన పెళ్లి ఎంతో నిరాడంబరంగా చేసి మరింత గొప్పవాడనిపించుకున్నాడు !

అలా తన సహచర్యాన్ని పంచుకున్న శాంత ఎంత మంచిదో చెప్పుకునే కంటే, ఆదిశేషయ్య నోట్లోంచి ఊడిపడ్డ అమృతవాక్కు అనుకుంటే మంచిది!

అస్తమానం 'శేషూ' 'శాంతా' అని తిరుగుతూ, ఇక తిరగలేని వయసొచ్చాక 'నేనింక తిరగలేనే, ఓ పిల్లాడ్ని స్తే ఆడుకుంటానని' ఆదిశేషయ్య ఆశగా అంటే శాంత ఆదోళనవ్వింది తనలో చోటు చేసుకున్న సూర్యాన్ని గురించి చెప్తే, మళ్ళీ ఆ సంవత్సరం ఎదురు లేకుండా అన్ని పనులకీ ఆయనే తిరిగాడు సూర్యాన్ని చూపించిన రోజున గంతులేశాడు 'తన ముద్దుల మనుమడి కోసం ఓ పెళ్ళాన్ని కనలేదేం?' అని కోడలు వర్ధనమ్మను నిల దీసేవాడు! పట్నంలో చదువుకుంటున్న వెంకట్రామయ్య ఎప్పుడైనా శలవలకు ఇంటికి వస్తే 'ఉత్తి చేతులతో వచ్చి మనవడ్ని అవమానపర్చావ్' అని వెంకట్రామయ్యను తిట్టిపోసేవాడు!

హోటలు తిండి, రూము పడక, వంటబట్టని చదువు, — వీటితో వచ్చినప్పుడెల్లా తననీ శాంతనీ వర్ధనమ్మనీ, వీళ్ళైతే తన తండ్రినీ విసుక్కునే వెంకట్రామయ్యకి వచ్చువెప్పాలనిపించేది అక్కడికీ ఒకసారి శాంత, అన్నయ్యతో అంది — "ఏవిట్రా అన్నయ్యా — నువ్విక్కడ లేనప్పుడు నిన్ను తల్చుకోందే అన్నం ముట్టేవాళ్ళం కాదు నువ్వొచ్చాక నీ చిర్రుబుర్రులతో, మమ్మల్నేడిపిస్తున్నావ్ మమ్మల్ని ఏడిపిస్తే ఏడిపించావ్ కానీ నాన్ననేమీ అనకు!" — అని

'కావలసినవాళ్ళనీ, కన్నవాళ్ళనీ అంటే వాడి కళ్ళే పోతాయిలెద్దూ' అని అప్పుడు ఆదిశేషయ్య కూడా శాంతను సమర్థించాడు ఆ సందర్భంలోనే వెంకట్రామయ్య దూకుడుగా అన్న మాటలు తనూ విన్నాడు

"అవున్లే! నీ బాబు మెచ్చింది రంభ, నువ్ మునిగింది గంగ! పెంపుడు కుక్కలా సాకి ఇంటి కెక్కించాడుగా నాన్న! నీకూ మీ ఆయనకీ ఉన్నంత ప్రేమా భక్తీ — నాన్నమీద నా కెందు కుంటాయి — ఎక్కడో ఏదో తిని బ్రతికేవాడిని" — వెంకట్రామయ్య అలా మాట్లాడినందుకు శాంత చలించిపోయింది

ఆ రాత్రి ఆమెను ఓదార్చాడు తను 'ఏవండీ! మనకో ఎకరం ఉందన్నారుగా! అది పండదా? మన సూరీడు కింత అన్నం దొరకదా? మనం విజయనగరం వెళ్లిపోదామండీ' — అంటూ తన ఒళ్ళో ఏడ్చింది శాంత

విషయమంతా ఆదిశేషయ్యకు తెలిసేవుంటుంది అందుకే తను విజయనగరం వచ్చేస్తానంటే ఆయన కాదన్లేదు! 'వ్యక్తిత్వం వున్నవాడివిరా శేషూ! నువ్వెక్కడున్నా నా శాంతకి దిగులుండదు. కాకపోతే నేనే సూరిగాడి జ్ఞాపకాలతో చనిపోతాను. ఎంతపని వున్నా వాడు ఏడిస్తే ఎత్తుకోండి' అంటూ పసి పిల్లవాడిలా కంటతడి పెట్టుకున్నాడు! ..

సూర్యం అదృష్టమో, శాంత తన కిచ్చిన ధైర్యమో, రాజారాంగారి రూపంలో కనిపించి, తన పొలాలన్నీ చూడమన్నాడు 'ఆదిశేషయ్య వంటి మనిషిని మళ్ళీ చూడగలనా' అనే అధైర్యాన్ని తన నుంచి దూరం చేశారు

తనతో అలా విజయనగరం వచ్చేసిన శాంతను మళ్ళీ రాధ బారసాలకు సిరిపురం పంపించాడు పని ఒత్తిడివల్ల తను వెళ్లలేకపోయాడు అక్కడ నుంచి తిరిగొచ్చిన శాంత, ఎన్నిరోజులైనా తరగని కబుర్లు చెప్పింది రాధని సూర్యానికిచ్చేస్తానని నాన్న చెప్పాడంటూ నిద్రలో కూడా కలవరించేది పిచ్చిశాంత!

ఆదిశేషయ్య వున్నంతవరకూ ఆస్తి ఎవరిదవు తుందన్న ఆలోచనే రాలేదు అలాంటి ఆలోచన తెచ్చిన శాంతని కోప్పడ్డాడు 'కాదండీ! అన్నయ్య సంగతి మీకూ తెలుసు నాన్న పేరు నిలబెట్టే వాడైతే తను పంపిన కాలేజీలోనే నెగ్గుకొచ్చేవాడు చదివాడు కనుక పని చెయ్యలేడు! ఆ పొలమంతా ఇక కమతగాళ్ల పాలేనేమో' అని వాపోయింది ఆ సందర్భంలోనే — నాన్న తవని పంపించేటపుడు 'సగంవాటా ఇస్తానని' వాగ్దానం చేసిన వైనం కూడా చెప్పింది

కానీ తనే శాంతతో కటువుగా చెప్పాడు 'ఆస్తి పంపకం విషయాలు ప్రస్తావించి ఆయన చివరి రోజుల్లో మీరు అవస్థ పెట్టకండి మీరు చెప్పవలసినవాళ్లూ కాదు ఆయన మీ మాట వినవలసినవాడూ కాదు!" అని

సిరిపురం నుంచి అలా తిరిగొచ్చిన శాంత, రాధ ముచ్చట్లు, ఆదిశేషయ్య మాటలూ ఓ నెల రోజులపాటు చెప్తూండగానే వెంకట్రామయ్య దగ్గ ర్నుంచి టెలిగ్రాం వచ్చింది సూర్యం, శాంతలతో బాటు తనూ బయల్దేరవలసివచ్చింది

అందరూ సిరిపురం చేరేసరికి ఆదిశేషయ్య ఆఖరి చూపులు కూడా దక్కలేదు ఆదిశేషయ్య బ్రతికి వున్నప్పుడు, ఆ వూళ్లోని ప్రజలంతా ఆయన గొప్పని ఎంతగా చెప్పుకునేవారో, చనిపోయిన తరు వాత తమ అందరి ఇళ్ళల్లో, ఓ మనిషి కనపడ నట్టుగా, అంతగా దిగులు పడ్డారు

వెంకట్రామయ్య, తోబుట్టువు శాంతకి పుట్టింటి దుఃఖం తప్ప మరేం మిగల్చలేదు ఆస్తిలో భాగాన్ని శాంత కిచ్చే దృష్టి ఆదిశేషయ్యకి



ఎలాగా వున్నప్పటికీ — ఆయన అపస్మారకంలో వున్నప్పుడు ఆస్తి యావత్తూ, వెంకట్రామయ్య తన పేరనే రాయించుకుని సంతకాలు చేయించుకున్న విషయాన్ని చాలామంది సన్నిహితులు చెప్పలేక చెప్పారు తనకు!

నాన్న ఉన్నప్పుడే తన కక్కడ ఆదరణ లేనప్పుడు, నాన్న లేనప్పుడు ఎలా వుండగలనంటూ వెక్కి వెక్కి ఏడ్చింది శాంత వెంకట్రామయ్య నిజ స్వరూపం తనకు అప్పడర్థమయింది అయినా ఆదిశేషయ్య తన కిచ్చిన శాంత చాలుననుకున్నాడు

కానీ అలాంటి పరిస్థితుల్లో - ఇప్పుడు రాధ తనకు కోడలవుతుందని ఎలా అనుకుంటాడు? అసలు రాధ ఎలా వుందో? తండ్రి లాంటిదయితే వాగానే సూర్యమే చెబుతాడు అసలు మనుషులకే గౌరవమివ్వని వెంకట్రామయ్య, తండ్రికి చేసిన వాగ్దానాలకి తిలోదకా లివ్వకుండా వుంటాడా?

ఆలోచనలతో సతమతమై అలసిపోయిన శేషగిరి చెఱువు గట్టుమీద కూర్చుని నాలుగు దోసిళ్ళ మంచినీళ్ళతో దాహం తీర్చుకున్నాడు చెదరిన అలల కదలిక విడివడగానే ఆ నీళ్ళల్లో సూర్యం నీడ చూసి ఉలిక్కి పడ్డాడు

"ఏరా సూర్యం ఎప్పుడొచ్చావ్?"

"మధ్యాహ్నమే!"

"అందరూ బావున్నారా? "

"ఆఁ "

"ఏవిటీ ఇన్ని రోజులు మకాం వేశావ్ రాధ నికేమైనా మాయ మాటలు చెప్పిందేమిటీ?" — మనసులోనే నవ్వుకుంటూ అడిగాడు శేషగిరి

"మాయ మాటలు రాధకు రావు నాన్నా వాళ్ళ నాన్న చెప్పే మాయ మాటల్ని అందుకే అమాయకంగా నాతో చెప్పేసింది" అన్నాడు సూర్యం

"ఒహో! అవన్నీ వినటానికి ఇన్ని రోజులు ఎట్టిందన్నమాట" ఓరగా చూస్తూ అడిగాడు శేషగిరి

"చెప్పున్న అమ్మాయి ఎక్కడ అలసిపోతుందో అని తనే చెప్పాలనుకున్నాడు మావయ్య ఇంతలో నేనే బయల్దేరి వచ్చేశాను అన్నట్టు నాన్నా! రాధకి ఏమైనా తీసుకెళ్ళమని నువ్ చెప్పకపోతివి అక్కడ రాధ నిన్నూ నన్నూ నిలదీసింది" — ఫిర్యాదు చేస్తున్న ధోరణిలో అన్నాడు సూర్యం

"మంచి పనే చేసింది "

"అదేం నాన్నా అలా అన్నావ్?"

"వాళ్ళ తాతయ్యా అంతేలే! " అంటూ అక్కడనుంచి లేచి ముందుకు నడిచాడు శేషగిరి!!

5

శ్రావణ మేఘాలు ఆకాశం నిండా అలుము కుంటున్నాయి ఉగ్గబట్టుకున్న ఆకాశం అప్పుడో మరి కాసేపటికో వర్షించటానికి సిద్ధంగా వుంది

వెంకట్రామయ్య పొలం నుంచి ఇంటివైపు నడుస్తున్నాడు

తనీమధ్య పొలం వ్యవహారాలు పట్టి పట్టి చూడటం, కమతగాళ్ళందరికీ ఆశ్చర్యంగా వుంది! ఏకొండ ఎంతవరకైందీ, వెరవ వెనుక చెఱువు ఎంతవరకూ నిండిందీ, జనపచేలో పిల్లిపెసర వెయ్యాలా మానాలా, ఇలాంటివి ఇదివరకు ఎప్పుడూ అడిగిన పాపాన పోలేదు

అసలు ఆ చేలో ఏ విత్తనం వేసినా — కమత గాళ్ల శ్రమ జీవనపు కన్నీటిని గుండెల్లో దాచుకున్న ఆ పొలమంతా విరగపండేది! వెంకట్రామయ్య గాదెలు నిండేవి!!

కానీ ఇప్పుడట్లాకాదు

వెంకట్రామయ్య, పొద్దు కర కర మననీయ కుండా పొలంవైపు అంగలు వేస్తున్నాడు అన్నం అక్కడికే తెప్పించుకుంటున్నాడు లంకంత ఇల్లూ ఎందిరంత మంచమూ ఉండగా, దడిలోని వెదురు వాసాల్ని లెక్కబెడుతూ—పలకరించినప్పుడల్లా బెదిరి పోతుండటం దంతయ్యకి ఆశ్చర్యమేసింది!

మోయలేని మేతమోపును సతమతమవుతూ మోస్తూనే — కొండల్లోకి దిగిపోతున్న దిగులు సూర్యుడిలా అడుగులేస్తున్న వెంకట్రామయ్యని చేరుకున్నాడు దంతయ్య

వెంకట్రామయ్య వెనుతిరిగి చూడలేదు

దంతయ్య రొప్పు అతని చెవినపడలేదు.

"బాబుగోరూ" — పిలిచాడు దంతయ్య వెనుక నుంచి

వెంకట్రామయ్య ఉలిక్కిపడ్డాడు. సర్దుకుంటూ "నువ్వట్రా" అన్నాడు

"సిత్తం"

"ఏమిటంత మోపు ఎత్తుకున్నావ్? నడుము లిరగటంలేదూ?" దంతయ్యకు కాస్తంత ఆశ్చర్యం వేసింది ఎప్పుడూ నడుం వంచనివ్వని వెంకట్రామయ్య ఇవ్వాళేదో కొత్తగా మాట్లాడుతున్నాడని!

"సిత్తం! ఇది తేపోతే టంగుటూరెడ్లజత వన్నీ రేత్తిరికి తిన్నాగా బతకనీయవండి" అన్నాడు

వెంకట్రామయ్యకున్న మూడరకల్లో మేలిరకం జత అది!

రెండు క్షణాలాగింతర్వాత "అగ్గిపుల్లుంటే ఎడెయ్యండి దొరా - సద్దిసుట్ట సెవులోనే ఉండి పోయింది" అన్నాడు దంతయ్య

వెంకట్రామయ్య ఆగాడు లాల్చీ జేబులోంచి పొగాకు సంచీ తీసి రెండు కాడలు దంతయ్యకిచ్చాడు దంతయ్యకి ఆశ్చర్యంవేసింది 'అగ్గియ్యమంటే పొగాక్కాడ తీసి ఇస్తున్నాడేమిటా' అని

"పొగాక్కాదండీ — అగ్గి పెట్టె!" అన్నాడు దంతయ్య

ఎటో, ఏమిటో ఆలోచిస్తున్నానని అప్పటికి గానీ అర్థం కాలేదు వెంకట్రామయ్యకు

మొదటి రెండు దమ్ములూ తన్మయత్వంతో లాగి "దొరా! వార్రోజుల్నుండి అడగాలనుకుంటు న్నాను మీరీమధ్దె అదోలా వుంటన్నారు" అన్నాడు

"మరేరా దంలిగా!"

"అవున్లెండి! అమ్మాయిగోరి పెళ్లి ఇసయాలు బుర్రలో సుళ్ళు తిరుగుతుండె"

పలకలేదు వెంకట్రామయ్య!

"అద్సరేకానీ దొరా ఆ మద్దె మనింటి కొచ్చిన బాబుగోరూ అదేంటమ్మా సూరిబాబుగోరు ఎగసాయాన్ని గురించి ఎన్ని సంగతులు జెప్పారండీ ఆహా "

వెంకట్రామయ్య ఊకొట్టలేదు దంతయ్య చెప్పటం మానలేదు

"తీరాజూత్తే మన శేషయ్య కొడుకని చెప్పే నా వళ్లు సగం పులిసిపోయింది మరేనండీ! ఇత్తనవంటే ఇత్తనవే! నమ్మండి — ఆదిశేషయ్య బాబుగారు సనంపాటు నా కళ్లల్లో మెదిలారంటే నమ్మండి" -

నిదానంగానే నడుస్తున్నాడు వెంకట్రామయ్య దంతయ్య వీపుమీది మోపును ఓసారి సర్దుకుని ఏదో గుర్తుకు వచ్చినవానిలా - అన్నాడు

"బాబుగోరూ! అన్నట్టు గురుతుకొచ్చింది ఆదిశేషయ్యగోరి అయాంలో, మేం సూర్యలంక తిరనాల కెళ్లేవోళ్లం ఎడ్లని గుడి సుట్టూ తిప్పే వోళ్ళం ఈ ఏడు మన టంగుటూరెడ్లని తీసుక పోవాలని నా సెడ్డ కుతిగా వుంది తాలూకా పోల్మొత్తంలో వెంకట్రామయ్యగోరి టంగుటూ రెడ్లని పోటీ జేసేయి లేవని సెప్పాలని మా తిమ్మి రిగా వుంది" -

"సరేలే!" — అన్నాడు ముక్తసరిగా వెంకట్రామయ్య

"సరే కాదు బాబూ! ఆ ఏర్పాట్లేమీ దుండా లని నాకు మాటియ్యాల్సిందే! అసలు ఇవరం ఏందంటే - మా ఇంటిదాని మొక్కోటుంది పదకొండేళ్ళనుంచీ పడిగాపులు గాసుకుని ఆయన్ని తలుసుకుంటే - ఇప్పటికి కనికారం గలిగింది ఆయనకి "

"ఎవరికిరా?"

"ఇంకెవురండీ? మీ ఇలవేలుపు సూర్యలంక ఆంజనీలుసామి! సెప్పలేదులెండి తవురికి నేనింత దాకా మా ఆడది నీల్లోసుకుంది ఈసారి మొగ ఎల్లాడు కలిగితే " తన్మయత్వంతో చెబుతూ ఆగి పోయాడు దంతయ్య

వెంకట్రామయ్య ఏదో జ్ఞాపకమొచ్చి ఉలిక్కి పడ్డాడు. ఓ రెండు క్షణాలకు ఈ లోకంలోకి వచ్చి

"నువ్ నెమ్మదిగా రా! నా స్నానానికి వేళయింది మళ్లీ వర్షం వస్తుందో ఏమిటో"— అంటూ అడుగుల వేగాన్ని పెంచాడు

తనకేదో అర్థమయినట్టు వెంకట్రామయ్య పరధ్యానానికి పునాది ఎక్కడుందో అర్థమైనట్టు పలచగా నవ్వుకుని జారిపోతున్న పచ్చిదంటు మోపుని తలమీదే సర్దుకుంటూ - "ఈరికి కూడా ఓ మగ నలుసుంటే ఎంత బావుండిపోనూ" — అనుకున్నాడు దంతయ్య

[ఇంకా వుంది]

గమనిక

" మినీయింటర్వ్యూలు " అనేవి టపాలో వస్తే వాటిని స్వీకరించి వేయడం సాధ్యంకాదని మా యువ పాఠకులకు మనవి సం

విజయ



(1) "విజయ" సాంఘిక కథల మాస పత్రిక. ఇందులో ప్రఖ్యాత రచయిత (త్రు) లందరి కథలూ ప్రతినెలా ఉంటాయి. ఉదాహరణకు మొదటి నెల పత్రికలో వాసిరెడ్డి సీతాదేవి, మాదిరెడ్డి సులోచన, తేజోవతి, ఆనందారామం, యస్.యస్. లాల్, విజయలక్ష్మి మొదలగువారి కథలు వున్నాయి.

(2) కథలు భాగం మొత్తం 128 పేజీలు గాక 32 పేజీలు సినిమా పత్రిక ఒకటి వుంటుంది. ఇప్పుడొస్తున్న పత్రికల్లో సినిమా వార్తలు ఒక భాగంగా వుంటోంది. అలాగాక "విజయ"లో కథల పత్రికతోపాటు "సినిమా పత్రిక" ప్రత్యేకంగా వుంటుంది

ఎడిటర్

విజయ బాపినీడు

సరికొత్త పంథా కథల మాసపత్రిక...

(3) 128 పేజీల కథల పత్రిక, 32 పేజీల సినిమా పత్రికా గాక, యింకా 112 పేజీల ఫుల్ నవల కూడా ఒకటి వుంటుంది. నవలలు అందజేస్తున్న పత్రికలు మార్కెట్‌లో ఎన్నో వున్నాయి. "విజయ" అందివ్వబోతున్న నవల కథల పత్రికలో ఒక భాగంగా కాక ప్రత్యేకంగా 6 రంగుల ముఖ చిత్రంతో విడిగా వుంటుంది. అంటే "విజయ" కేవలం ఒకే పత్రిక కాదు. ఒక కథల పత్రిక, ఒక సినిమా పత్రిక, ఒక నవల వుంటాయి. (4) అంతే కాదు, 32 పేజీల సీరియల్ నవల 6 రంగుల ముఖ చిత్రంతో వుంటుంది. అంటే ఒక్క "విజయ"ను కొన్నవారికి నాలుగు విడివిడి పుస్తకాలు చేతికి వస్తాయి. ఇంటిలో సినిమా సరదా వున్న వారు సినిమా పత్రికా, నవల యింట్రస్టు వున్న వారు నవలా, అర్జంటుగా ప్రఖ్యాత రచయితల కథలు చదవాలనుకున్న వారికి కథల పత్రికా, సీరియల్ చదవాలనుకున్నవారికి సీరియల్ నవలా వుంటాయి. నాలుగు పుస్తకాలూ కలిపి వుండేలా కొత్తరకం బైండింగ్ అమలు చేస్తున్నాం ఇంతవరకు యీ రకం బైండింగ్‌తో పత్రికలు వెలువడలేదని చెప్పవచ్చు. విజయలో పేజీల సంఖ్య 300. సైజు సుమారుగా సినిమా రంగం సైజు.

(5) పత్రిక ధర
కథలపత్రిక 2 00
సినిమాపత్రిక 0.75
నవల 3 00 సీరియల్ నవల 0.75
మొత్తం వెల. 6.50

ఆరున్నర రూపాయలు పెట్టి పత్రికను కొంటే అంతకుమించిన ఆక్షేపణ వుండదు. చక్కటి కథలు కావచ్చు. పెద్ద నవల ఉండొచ్చు. సినిమా పత్రిక, సీరియల్ నవలా అనవచ్చు ఏమైనా రూ 6-50 టూమచ్. అందుకని వీటన్నిటిని కలిపి 3 రూపాయలకే అందింపనున్నాం. పత్రిక వెల 3 రూ.లు.

దీపావళి
—చిన్నసీరియల్ కథలపోటీలో
ఎన్నికైన కథ

మిణుగురులు

రాధకు ట్యూషన్ చెప్పటం ముగించి, కుర్చీలోంచి లేచి వరండాలోకి వచ్చి గోడగడియారం కేసి చూశాడు ప్రభాకరం! తొమ్మిదిన్నర కావస్తోంది చెప్పులు తొడుక్కుని బయల్దేరటానికి మెట్లవేపు తిరిగాడు

'మాష్టారూ' రాధగొంతు వినబడింది వెనక్కు తిరిగేడు!

రాధ ఐదు పదిరూపాయల నోట్లు తెచ్చి 'పుచ్చుకోండి మాష్టారూ! మర్చిపోయారేంటి ఇవాళ ఫస్టుకాదండీ!' అంటూ చేతులో పెట్టింది

'ఇదేవిటి రాధా! పాతికేగా ట్యూషన్ ఫీజు?' అని ఆశ్చర్యార్ధకంగా ముఖం పెట్టాడు ప్రభాకరం!

ఇంతలో కంట్రాక్టరు బలరామయ్యగారు అక్కడికి వచ్చారు

'ప్రభాకరం! నీకీ నెలనుంచీ పాతిక రూపాయలు ఇంక్రిమెంట్! పుచ్చుకో ఆశ్చర్యపడకు' అన్నారు

'చాలా థ్యాంక్సండీ! అయినా ఒక్కసారిగా ' అని ఏదో చెప్పబోతున్న ప్రభాకరం మాటల కడ్డు వస్తూ—

'ఒక్కసారిగా కాకపోతే పదిసార్లుగా ఇచ్చే అలవాటు నాకు లేదయ్యా! మీన మేషాలెంచకుండా పుచ్చుకో!' అన్నారు బలరామయ్యగారు

ప్రభాకరం కృతజ్ఞతతో మౌనంగా రాధ చేతుల్లోంచి డబ్బు తీసుకున్నాడు రాధ సన్నగా నవ్వుతూ బలరామయ్యగారి పక్కనే నిలబడింది

'చూడు ప్రభాకరం! అమ్మాయికి ప్రతి సబ్జెక్ట్‌లో ఇదివరకు అత్తెసరుమార్కులొచ్చేవి నువు ట్యూషన్ చెప్పటం మొదలెట్టాక మంచిమార్కులు తెచ్చుకుంటోంది ' అన్నారు, బలరామయ్యగారు కృతజ్ఞతా భావం మాటల్లో పొందుపరుస్తూ!

'రాధ తెలివైంది పైగా శ్రద్ధగా చదువుతోంది ఇందులో నాదేముంది' అన్నాడు ప్రభాకరం!

మాష్టారు తనని పొగడుతూంటే లోలోపలే సంతోషిస్తూ కొంచెం సిగ్గుతో అక్కడే నిలబడున్న రాధను చూస్తూ— 'ఒట్టి పొగడకయ్యా! ఇవాళ నుంచే చదవటం మానేస్తుంది రాధ' అన్నారు బలరామయ్యగారు ఆ మాటలతో రాధ బుంగమూతి పెట్టి నిలబడింది!

'అలా ఏం చెయ్యదులెండి రాధ' అంటూ శిష్యురాలివంక చూసి—'ఇక వస్తానండి సెలవ్!' అంటూ బలరామయ్యగా రింటినుంచి బయల్దేరాడు ప్రభాకరం!

బజార్లో నడుస్తూ జేబుపై చెయ్యి వేసుకున్నాడు ప్రభాకరం! ఆనందోద్రేకంతో మనసు ఊగిపోయింది! ఉదయం పదిగంటలకే ఎండ ఒంటిమీదపడి 'చుర్రు'మనిపిస్తున్నా అతనది గమనించే స్థితిలోలేడు తన ఇరవై రెండేళ్ళ జీవితంలో స్వయంకృషి ఫలితంగా ఇంత పెద్ద మొత్తంగా డబ్బు చేతిలోకి రావటం ఇదే మొదటిసారి! అది తాను ఏం చేయాలి? ఆ ప్రశ్న మనసులో ఉదయించటంతో ప్రభాకరం మనసు విషాదంతో నిండిపోయింది! 'ఈ తరుణంలో మామగారు ఉంటే ఎంతగా సంతోషించేవారో' అనుకున్నాడు కాని నేడు ఆయన లేరు చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని పోగొట్టుకుని ఈ ప్రపంచంలో ఏకాకిగా మిగిలిపోయిన తనని చూసి జాలిపడి దగ్గరికి తీసి ఆదరంతో పెంచేరు దూరపు బంధువు అయిన జనార్దనంగారు చదువు చెప్పించేరు స్వంతపిల్లలకంటే ఎక్కువ ప్రేమతో చూశేరు అలాంటి వ్యక్తి ఈనాడు లేరు


గత స్మృతులు తనలోంచి సముద్ర కెరటంలా పొంగి వచ్చి కంఠంలో బాధగా గుచ్చుకొంటూన్నా, విచారాన్ని కంఠంలోనే దిగమింగి సుదీర్ఘంగా నిట్టూర్చాడు ప్రభాకరం! ఈనాడు తన ఉన్నత్యానికి అభివృద్ధికి కారకుడైన జనార్దనంగారికి మనసులోనే పూజ్యభావంతో అంజలి సమర్పించి ముందుకు నడచేడు, ఎదురుగావచ్చే మనుష్యులనీ వాహనాలనీ తప్పుకుంటూ!

దగ్గరలోనే ఉన్న పోస్టాఫీసుకు అప్రయత్నంగానే అతని కాళ్ళు ఈడ్చుకుపోయాయి టెలిగ్రాములు ఇవ్వటానికి వచ్చినవాళ్ళు, ఉత్తరాలు వ్రాసేవాళ్ళు, ఇంకా ఏవో స్వంతపనులమీద వచ్చినవాళ్ళ అనేకులు అక్కడ చేరారు మనియార్డర్ కౌంటర్ దగ్గర అప్పుడే పెద్ద 'క్యూ' తయారైంది! అంతమందినీ చూస్తూ లోకల్ కాల్సు చేసే టెలిఫోన్ బూత్ పక్కనుంచి సార్టింగ్ రూమ్ దగ్గరి కెళ్ళాడు ప్రభాకరం!

పోస్టాఫీసులో ఉత్తరాలు అందుకోవాలని ఆతృతతో వచ్చిన వాళ్ళు కొంతమంది అప్పటికే చిన్న గుంపుగా మూగి ఉన్నారు ప్రభాకరం వాళ్ళ వీధిలో ఉత్తరాలందించే పోస్ట్‌మాన్‌కోసం క్షణంసేపు సార్టింగ్ రూములోకి చూసి అతను కనబడగానే, కొంచెం ముందుకు నడిచి, కిటికీ దగ్గరే లోపలి వేపుగా నిలబడి ఆ రోజు వచ్చిన ఉత్తరాలన్నీ వరుసగా పేర్చుకొంటున్న పోస్ట్‌మాన్‌ని పలకరించేడు— 'సదాశివం' అంటూ! అతను తలెత్తి ప్రభాకరాన్ని చూసి —'మీకేం లేవుసార్!' అన్నాడు మొట్టమొదట ప్రభాకరం నిరుత్సాహంగా వెనుదిరిగేడు వెళ్ళిపోవటానికి

'ఉండండి సార్! మీకు ఉత్తరాలున్నాయి సరిగా చూడక మొదట లేవన్నాను ఇవిగోండి!' అంటూ ఉత్తరాలు పట్టుకుని నవ్వుతూ ఎదురుగా వచ్చి అందించేడు పోస్ట్‌మాన్!

ఆనందంతో మెరుస్తున్న కళ్ళతో ఉత్తరాలు





సామాన్యుని సణుగుడు

కాగితం కరువు — తల్లిదండ్రులకి డబ్బు కరువు దృష్ట్యా ఒకటి రెండు తరగతుల పిల్లకాయలకి పలకలు వాడితే బాగుంటుందన్న సామాన్యుడి సణుగుడు — ఎన్ని స్కూళ్ల కమిటీల మనసు కదిలించిందో తెలియదుకాని కాకతాళీయంగా—మహారాష్ట్ర గవర్నమెంటువారు మాత్రం యిటీవల ఒక చట్టం చేసేశారని పత్రికల్లో చదువుకున్నాం ఎక్సర్‌సైజు పుస్తకాలు బొందు నోటుపుస్తకాలు — వీటికి ఏర్పడిన గిరాకీ దృష్ట్యా ఒకటి రెండు తరగతులలో పిల్లలకి బడిలో చేయించే అభ్యాసాలు, లెక్కలు ఎగ్సైరా పలకలమీదనే చేయించాలి అనీ ఆ ప్రభుత్వం వారి ఉత్తర్వు సారాంశం ఒక్క కాగితం కరువనే కాదు పిల్లలకి మంచి కుదురుగా దస్తూరీ కుదరటానికి కూడా పలకలమీద బలపాలతో రాయిస్తే ఎంతో బాగుంటుంది అయితే కొంచెం జాగ్రత్తగా వుండాలి పిల్లలు — కొట్టుకున్నప్పుడు ఈ పలకలను దివ్యాస్త్రాలుగా వాడుకోకుండా చూడాల్సిన బాధ్యతకూడా అదనంగా టీచర్లమీద పడుతుంది పదిమంది మొండివాళ్లకి ఏదైనా విషయం చెప్పి వాళ్ల చేత బుద్ధిగా వినేలా చేయవచ్చునేమోగాని, పదిమంది పిల్లల్ని మనం అనుకున్నప్పుడల్లా కంట్రోలు చేయటం చాలా కష్టం కన్నతల్లికి వున్న వోపిక వుంటే తప్ప ఏ టీచరమ్మా పిల్లల్తో పడలేదు — ఐతే పిల్లలు బాగా అక్షరాలు అవీ కుదురుగా రాయడం నేర్చుకోడానికి కొన్ని తమాషా అయిన అభ్యాసాలు, ఆటలు నేర్పుతారట అమెరికాలోని చిన్న బాలల బడులలో ప్రక్క బొమ్మలో పాపాయి మూడేళ్ల చిన్నది శ్రద్ధగా ఒక త్రికోణాన్ని ట్రేస్ తీస్తున్నది మరో పాప యిలాగే సున్నా చుట్టడం ప్రాక్టీసు చేయొచ్చును దీనివల్ల వాళ్లకి కుదురుగా కూర్చొని రాయటానికి అవసరమైన నిమగ్నత అలవడుతుందిట - ఇది తల్లి ఉద్యోగానికి పోతూ పిల్లల్ని అప్పజెప్పే ఒకానొక బడిలో పద్ధతుల్లో యిదొకటి - మరి మన స్కూళ్ల విషయం మనకి తెలీదు ప్రయివేటు స్కూళ్లల్లో ఉన్నత విద్యావంతులైన అమ్మాయిలు పెళ్లి కాకపోడం చేతనో లేదా అవసరంవల్లనో ఎంత తక్కువ జీతాలైనా సరే గౌరవప్రదంగా వుంటుందికదా అని పాఠాలు చెప్పి వస్తుంటారు యిలాంటివాళ్లకి బాగా ఆలోచించి తయారుచేసిన చిన్న "కంప్రెస్డ్"



లేక రిఫ్రెషెడ్ కోర్సైనా పిల్లల సైకాలజీ మీద 'బోర్డు'వారు పెడితే ఎలా వుంటుంది ? పెళ్లై ఉద్యోగాలు మానేసినా సరే రేపు వాళ్ల పిల్లలకైై పని కొస్తుందిగా !

[వీరాజీ]

మి ణు గు రు లు

లందుకున్నాడు ప్రభాకరం ! అందులో ఐదు ఎక్నాలెడ్జ్‌మెంట్లు ఒక ఇన్‌లాండు ఒక వార పత్రికా ఉన్నాయి ప్రభాకరానికి అతని కార్టూన్లు ప్రచురింపబడిన పత్రికలు అప్పుడప్పుడూ అందుతూనే ఉంటాయి ! అంచేత ముందు పత్రిక చూడ్డే దతను ముందు ఎక్నాలెడ్జ్‌మెంట్లు ఎక్కణ్నుంచి వచ్చాయో చూసుకున్నాడు తర్వాత ఇన్‌లాండువేపు దృష్టి పోనిచ్చేడు ఫ్రమ్ అడ్రస్‌లో 'ప్రకాశం' అని మాత్రమే ఉన్న అక్షరాలు చూసి నవ్వుకుని ఉత్తరం విప్పేడు, ఒక పక్కగా వచ్చి అక్కడ వేసి ఉన్న బెంచీ మీద కూచుని ! చక్కని ప్రకాశం దస్తూరి అతని దృష్టిని ఆకర్షించింది !

'ప్రభా !

ఇంత ఆలస్యంగా ఉత్తరం వ్రాస్తున్నందుకేమీ అనుకోకు దీనికంతా కారణం ఇక్కడి పరిస్థితులే ! అక్కణ్నుంచి హైద్రాబాద్ వచ్చి ఇప్పటికి నెలైంది, మనం ఏదో ఊర్కే ఊహలల్లుకున్నాం — ఇక్కడేమో ఉద్యోగాలు కుప్పలు పోసి ఉన్నట్టు తీరా ఇక్కడికి వచ్చేక తెలుస్తోంది అసలు విషయం ! ఇక్కడ ఉద్యోగం సంపాదించటం తెల్లకాకి కోసం అన్వేషించటంలా ఉంది ! పది పదిహేను ఉద్యోగాలకి అప్లికేషన్లు పెట్టాను అనేకమంది పెద్దల్ని సిఫారసు కోసం మా చుట్టాల సహాయంతో కల్సుకున్నాను ఇంతవరకూ ఫలితం కనిపించలేదు కాని ఏదో ఆశ ఇప్పుడు కాకపోతే మరో నెలా రెణ్ణెల్లకైనా ఎక్కడో ఓ చోట దొరక్కపోతుందా అని !

సరే, నా సంగతలా ఉంచు ! నిన్ను తల్చుకుంటే నా కంతా అయోమయంగా ఉంది ! మీ మామగారా పోయారు నువ్వా ఒక్కడివి భార్య, అత్తగారు, మరదళ్ళు, మరదులు గాలిలో దీపాల్లా మిగిలారు మీరంతా ! ఎలా నెట్టుకొస్తావో ఈ సంసారం ! ఆ ఒక్క ఇల్లు తప్ప మీ మామగారు ఏం మిగిల్చిపోయారు కనుక ! ఫర్వాలేదనుకోటానికి ఏంటో ప్రభాకరం మన జీవితాల్ని తల్చుకుంటే ఒక్కోసారి విపరీతమైన బెంగ పుట్టుకొస్తుంది కాని మళ్లీ వెంటనే ఏదో ఆశ ! భవిష్యత్తు సర్వ సంపదలతో సుఖాలత ముందు సాక్షాత్కరిస్తుంది ఎంత నిరాశతో కృంగిపోతున్నా, ఎన్ని దుర్భర పరిస్థితుల్లో, మనం జీవితం గడుపుతున్నా, మనలో ఎక్కడో కనిపించనిచోట దాక్కుని ఆకాశంలో మెరుపులా అప్పుడప్పుడూ ప్రత్యక్షమై జీవితంపై ఆసక్తిని నింపిపోయే ఈ ఆశే మనుష్యుల మనుగడకు ఆధారమేమో !

ఏదో రాసేస్తున్నాను ఏమీ అనుకోకు కడుపులో బాధ చెప్పుకుంటే తీరుతుందని నువ్వేగా అంటావు అది సరే కాని నువ్వు పెట్టిన అప్లికేషన్స్‌కి ఏమైనా జవాబు లొచ్చాయా ! ఇంకా కొత్త ఉద్యోగాలకి ఎక్కడికైనా అప్లికేషన్సు పంపేవా ? మన తెనాలి ఎలా ఉంది ? పుట్టి పెరిగిన ఊరిని వదిలి ఇలా ఒంటరిగా ఉండాలంటే చాలా కష్టంగా ఉందబ్బాయ్ ! ఏం చేదాం ? తప్పదుకదా మరి ! అందులో ఇక్కడ నేను హోటల్లో భోంచేసి సింగిల్‌గా రూమ్‌లో ఉంటున్నాను, గత పక్షం రోజుల నుంచీ ! ఎన్నాళ్ళని చుట్టాలు పెడితే తింటాం ! హోటలు తిండి పడటంలేదు కడుపు నొప్పికి బిళ్ళలు వేసుకుంటూ మళ్ళా ఆ కూడే తింటున్నా !

నా దేముందిలే. నీ పరిస్థితి మరీ దారుణంగా తయారైంది ధైర్యంగా కాలానికి ఎదురీదాలి సుమా ! క్షేమ సమాచారాల వివరాలతో జవాబు వ్రాయి ! అన్నట్టు ఈ వారం వీక్లీలో నీ కార్టూన్ వచ్చింది ! వ్యంగ్య చిత్రాలు ఇంకా మంచివి వెయ్యాలి నువ్వు ! చాలా పెద్ద ఉత్తరమే వ్రాశాను ఇక ఉంటా !

అభినందనలతో

మిత్రుడు

ప్రకాశం

ఉత్తరం చదివి తేలిగ్గా నిట్టూర్చాడు ప్రభాకరం ! అతనికి వెంటనే జవాబు వ్రాయాలనిపించింది ఎదురుగా ఉన్న కౌంటర్‌లో ఒక ఇన్‌లాండ్ కొనుక్కుని ఉత్తరం వ్రాసి పోస్ట్ చేసి, పోస్టాఫీసులోంచి బయటపడి, చంకలో ఉన్న పత్రిక తీసి పేజీలు తిప్పుతూ, ట్రావెలర్స్ బంగళా దాటి, నర్సింగరావుపేటలో ఉన్న తన నివాసానికి దారి తీసాడు ప్రభాకరం !

2

సన్నని జల్లుతో ప్రారంభమైన వాన ఉధృతమై కుంభవృష్టిగా కురిసి మెల్లి మెల్లిగా జోరు తగ్గించి వెళదామా వద్దా అన్నట్లుగా తచ్చాడుతోంది చిక్కడపల్లి ప్రాంతంలో ! సాధారణంగా జన సమ్మర్దంతో ఊపిరి సలుపుకోలేనట్టుగా కనిపించే మెయిన్‌రోడ్డు ఆ సమయంలో కొంచెం తాపీగా గాలి పీల్చుకుంటున్నట్లు కనిపిస్తోంది అక్కడక్కడ కనిపిస్తున్న జనం కూడ గొడుగులు వేసుకుని కొందరు, కొందరు నెత్తిమీద దేబురుమాళ్ళు కప్పుకునీ హడావుడిగా ఇళ్ళకు జారుకుంటున్నారు ఎల్లప్పుడూ ఆ రోడ్డుమీద తాబేటి నడకతో పోయే ఆర్ టి సి బస్సులు, కార్లు ఇదే సందనుకున్న

ట్లుగా వేగంగా దూసుకుపోతున్నాయి వానజల్లు పడుతన్నా ఒక పక్కనుంచి ఎండ పొడ సూపింది [illegible] వెలసిన ఇంద్రచాపం చూసి ఆనందంతో గంతు లేస్తూ పోతున్నారు

ఇన్‌స్టిట్యూట్‌లో మెషిన్ ముందు కూచుని జోరుగా టైపు చేస్తున్నవాడల్లా 'టంగ్' మని వెనకనుంచి వినిపించిన శబ్దం విని ఒక్కసారిగా ఆగిపోయాడు ప్రకాశం! వెనక్కి తిరిగి గడి యారంవంక చూసి, కూచునున్న 'స్టూల్' మీంచి లేచి, అప్పటివరకూ టైప్ చేసిన కాగితాలు ఒక పక్కగా ఉన్న ట్రేలో ఉంచి, పుస్తకం ఒకటి చేతులో పట్టుకుని రోడ్డుమీదికి వచ్చేడు వర్షం అప్పట్లో ఆగేదిలా కనిపించలేదు తలెత్తి ఆకాశంవేపు ఒక్కసారిచూసి పెదవి విరిచి, షాపుల ఎక్కనే ఫుట్‌పాత్‌మీద తడవకుండా కొంతదూరం నడిచేడు—ప్రకాశం! తలవంచుకుని ఏదో ఆలోచనలో అడుగులు వేస్తున్న అతనికి ఆరోజు ఉద్యోగాలకొరకు ఏదో పేపర్లో వచ్చిన ప్రకటన గుర్తుకొచ్చింది దగ్గరలో ఉన్న లైబ్రరీకి వెళ్ళి ఆ ప్రకటన చూడా లనుకున్నాడు తీరుబడిగా కాని రేపటికి బట్టలులేవు అనే విషయం స్ఫురించటంతో 'లాండ్రి'వేపు నడి చేడు బట్టలు తీసుకుని వాన జల్లుని లెక్కచెయ్య కండా గబగబా నడిచి మెయిన్‌రోడ్డు క్రాస్‌చేసి అవ తలవేపు ఉన్న పోష్టాఫీసులో జొరబడ్డాడు అక్కడ ఓ కార్డుకొని తల్లికి ఉత్తరం వ్రాసి పోస్ట్‌చేసి బైటికొచ్చేడు అప్పటికి వర్షం మరీ జోరుగా పడు తోంది! మొండికేసి నడుస్తే బట్టలు తడుస్తా యన్న భయం పట్టుకుంది అటూ ఇటూ చూసి ఒక్క గెడుతీసి దగ్గర్లోనే మూసేసి ఉన్న పాన్ షాపు పంచక్రిందికి వచ్చి నుంచున్నాడు ప్రకాశం! అప్పటికే అక్కడ ఓ అమ్మాయి నుంచుని ఉంది! ఒక్కసారి పరీక్షగా ఆమెకేసి చూడకుండా ఉండలేక పోయాడు ప్రకాశం!

కట్టుకున్న బట్టలు సగంమాసి ఉన్నాయి ఎరియైన తైల సంస్కారంలేని కురులు వెల వెల బోతున్నాయి పేదరికం ఆమె అందాన్ని జీర్ణించు కుంటోందా అనిపిస్తోంది బిగుతుగా మూసుకొని ఉన్న ఆమె పెదవులు బ్రతకటానికి నిరంతరం సాగించే పోరాటాన్ని సూచిస్తున్నాయి ముఖంలో ఏమాత్రం నైరాశ్యం కనిపించటంలేదు కళ్ళు ఏదో కొత్త వెలుగుని చూట్టానికి ఆతృతతో ఎదురు చూస్తున్నట్లున్నాయి

చీరకొంగు భుజాలచుట్టూ తిప్పి నడుంకి ఎడం వైపుకు చేర్చి అక్కడ ఒక చేత్తో అదిమి పట్టు కుంది మరో చేతులో ఏదో పత్రిక పుచ్చుకుంది హడావుడిగా వచ్చి తనకి కొంచెం దూరంలో నుంచున్న ప్రకాశాన్ని ఒక్కమాటు నిశితంగా చూసి వెంటనే మళ్ళా చూపులు దించేసుకుంది అక్కడికి దగ్గర్లోనే ఓ బట్టల దుకాణం క్రింద చేరిన కుర్రాళ్ళు పర స్పరం 'విట్సు' వేసుకుని నవ్వుకుంటూ ఒంటరిగా నిలబడిన ఆ అమ్మాయిని ఏడిపించి ఆనందిస్తు న్నారు అలాంటి అనుచితమైన సందర్భాలు జంట నగరాల్లో జీవించే ఆడపిల్లలకి కొత్తేమీ కాదన్న ట్లుగా ఆ కుర్రాళ్ళ మాటలు వింటూ ఉపేక్షా భావంతో తనలో తనే నవ్వుకుంటూ నిలబడింది ఆమె! కొంచెంసేపు అలా ఏడిపించి అనుకోనట్టుగా ఏదో బస్సు వచ్చి ఆగటంతో అందులో ఎక్కి వెళ్ళి [illegible] తనకి సమీపంలో ఉన్న ప్రకాశం ఉనికిని కూడ గమ నించకుండా జోరుగా పడుతోన్న వర్షాన్ని చూస్తూ, పాన్ షాప్ పంచ అంచులమీంచి జారే వర్షపు నీళ్ళు వింది బట్టల్ని తడిపేస్తున్నా గమనించకుండా ఏదో ఆలోచనలో పడిందా అమ్మాయి!

'మీరు పూర్తిగా తడిసిపోగలరు కొంచెం ఇవతలికి జరగండి' అన్న ప్రకాశం మాటలతో ఈ లోకంలోకి వచ్చినట్లు తనవేపు ఒకసారి చూసుకుని, కొంచెం లోపలికి ఒదిగి నిల్చుంది చూరు నీళ్ళు తనపైన పడకుండా! ప్రకాశంలో ఆమెని పలుకరించాలన్న కోరిక తలయెత్తింది మళ్లీ!

'మీరు ఏం చేస్తున్నారు?' అడిగేడు ప్రకాశం!

'నిరుద్యోగం' అంది ఆ అమ్మాయి టక్కున అలాంటి సమాధానం సాధారణంగా ఎవరి దగ్గరి నుంచీ రావటం అప్పటివరకూ వినలేదు ప్రకాశం! ఆ మాట పలికిన తీరులో ఉన్న వేదన, వ్యంగ్యం కొత్తగా అనిపించినా వాటిని అర్థం చేసుకోలేని స్థితిలో లేడు ప్రకాశం! అందుకే ఆ మాట విన్నాక అతనికి నవ్వు రాలేదు పైగా అన్నాడు – 'నేనూ అంతే!' అని!

కొంచెంసేపు నిశ్శబ్దంగా గడిచేక – 'మిమ్మల్ని ఇదివరకు ఎక్కడో చూచినట్లు అనిపిస్తోంది' అంది ఆ అమ్మాయి ఏదో గుర్తుకు తెచ్చుకోటానికి ప్రయత్నిస్తూ!

ప్రకాశం కూడ క్షణం ఆలోచించి – 'బహుశ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజి దగ్గరో, కమ్మర్షియల్ టైప్ ఇన్‌స్టిట్యూట్‌లోనో చూసి ఉంటారు' అన్నాడు

'ఆఁ గుర్తొచ్చింది ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజి లోనే' అంది

'అయుంటుంది నేను ఇన్‌స్టిట్యూట్‌లో చేరి పది, పదిహేను రోజులౌతుందేమో!' అన్నాడు ప్రకాశం!

'నేను ఒక నెల రోజుల క్రితమే చేరానక్కడ' అని ఆ అమ్మాయి చెప్పటంతో ఏదో అంతకు



'భాగ్యలక్ష్మి'లో చంద్రకళ

ముందులేని సన్నిహితత్వం ఇద్దరి మధ్యా ఏర్పడినట్లు వాళ్ళకి తోచింది! అంతరాంతరాల్లో స్వేచ్ఛగా [illegible] ఏదో తెర ఇద్దరి మధ్యనుంచీ పక్కకు తొలగినట్లుగా అనిపించింది వాళ్ళకి! ఇక ఆపైన వాళ్ళిద్దరి మధ్యా ఏ జంకూ గొంకూ లేకండా సాగిపోయింది సంభాషణ!

'ఇంతకు ముందు ఏమైన ఉద్యోగాలు ' అన్న ప్రకాశం ప్రశ్న పూర్తి కాకుండానే – 'ఆ చేశాను అన్నీ టెంపరరీవే' అంది

'మీరు నయం నే నింతవరకు ఉద్యోగం ముఖం చూడలేదు' అన్నాడు ప్రకాశం!

'తొందరెందుకండీ చూస్తారు డోన్ట్‌వర్రీ' అంది

ఊరట కలిగించే ఆ మాటతో ప్రకాశంలో ఏవో కొత్త ఆశలు చిగురించినట్లయింది ఆ క్షణం నుంచీ ఆమె తనకి అత్యంత సన్నిహితురాలైనట్లుగా భావించేడు ప్రకాశం

ఉన్నట్టుండి వీచిన గాలికి వర్షపు జల్లు వచ్చి వాళ్ళని సగం తడిపేసింది

'పాడు వర్షం ఆగేట్టులేదు' అన్నాడు ప్రకాశం!

'ఈ వర్షం మనల్ని ఫ్రెండ్స్‌గా చేసింది అలా తిట్టకండి' అంది ఆ అమ్మాయి మరింత లోపలగా జరిగి నిలుచుని!

'అవునండి ఈ రోజు నిజంగా సుదినం' అన్నాడు ప్రకాశం

ఆమె విషయం మార్చి – 'ఈ రోజు పేపరు చూశారా!' అనడిగింది

'లైబ్రరీలో చూడాలని వస్తూండగా వర్షం వచ్చింది ఏవో ఉద్యోగాలకి ' అంటోన్న ప్రకాశం మాటలకి అడ్డుపడి –

'పి అండ్ టి వేకెన్సీస్ అండీ పేపర్ కటింగ్ నా దగ్గరుంది ఇదో తీసుకోండి' అంటూ చేతులో ఉన్న పుస్తకంలో మధ్య పేజీల్లోంచి పేపర్ కటింగ్ తీసి ప్రకాశానికి అందించింది

'థ్యాంక్స్' అంటూ అందుకుని ఇన్‌స్టిట్యూట్‌లో రేపు ఇచ్చేస్తాను మీకు' అన్నాడు

'తొందరేంలేదు మీ పని అయ్యాక నిదానంగా ఇవ్వండి' అనేసి – 'మీ దే వూరండి' అనడిగింది

'ఆంధ్రా పారిస్'

'మాదీ భాగ్యనగరమే!' అందామె!

ఆ పేర్లు చెప్పటంలో ఇద్దరి మాటల్లో ధ్వనించిన వ్యంగ్యం వాళ్ళనే చకితుల్ని చేసింది అప్రయత్నంగా జరిగిందానికి లోలోపల విచారిస్తూనే పైకి బాధగా నవ్వేసుకున్నారు ఇద్దరూ!

'చూడండీ! మన పిచ్చి కానీ ప్రదేశాలనూ, పరిస్థితుల్నీ తిట్టుకుని లాభం లేదు ఉన్న అవ కాశాలు వినియోగించుకుని ముందుకు పోవటానికి ప్రయత్నించాలి' అంది ఆమె!

క్షణం మౌనంగా ఉండి నిజమే నన్నట్టు తలూపేడు ప్రకాశం! అప్పుడే వాన వెలిసింది

'ఇక నే వెళ్తాను' అందామె!

'నా పేరు ప్రకాశం మీ పేరు –' అంటూ తటపటాయిస్తున్న ప్రకాశంతో – 'ప్రభావతి' అని

చెప్పేసి అక్కణ్ణుంచి బయల్దేరి ఫుట్‌పాత్ మీద నడుస్తూ నారాయణ గూడ వేపు వెళ్లిపోయింది.

ప్రభావతి ఇచ్చిన పేపర్ కటింగ్ పాంటు జేబులో పెట్టుకుని అక్కణ్ణుంచి బయల్దేరి – 'చూడండి! ప్రదేశాల్నీ, పరిస్థితుల్నీ తిట్టుకుని లాభం లేదు. ఉన్న అవకాశాలు వినియోగించుకుని ముందుకు పోవటానికి ప్రయత్నించాలి' అన్న ప్రభావతి మాటలు చెవుల్లో ప్రతిధ్వనిస్తుంటే ఇరుకు సందులగుండా తన రూమ్‌కి నడక సాగించేడు ప్రకాశం!

3

'సీతా!' ఇంటి గుమ్మం ముందు రిక్షా దిగి ఓ పాలికేక పెట్టాడు శేషయ్య!

ఇంటో ఎక్కడో ఓ మూల ఎలుకల బోను అమర్చబోతూన్న సీ...త...మ్మకి ఆ కేక వినిపించి వీధి గుమ్మంలోకి వచ్చింది. చిన్న చేతి సంచి పుచ్చుకుని ఇంట్లోకి అడుగు పెడుతూన్న భర్త శేషయ్య కనిపించేడు. సీతమ్మ ఎంత ఆగ్రహం ప్రదర్శించినా కిమ్మనకండా పడి ఉండే జీవులు ఈ లోకంలో రెండే రెండున్నాయి. అవి, ఒకటి ఆమె భర్త శేషయ్య; రెండు ఎలుకలు! భర్తని చూడగానే ఎన్నాళ్ళనుంచో అణచిపెట్టుకున్న కోపం ఒక్కసారిగా ప్రజ్వరిల్లింది!

'ఏవండీ! తమ్ముడి కర్మాంతరాలకు వెళ్లి నెల కావస్తోంది కదా, ఇన్నాళ్ళక్కడ మీరేం జేస్తున్నట్టు. కొంపా గోడూ ఏమైపోయిందో నన్న సంగతేమన్నా ఆలోచించారా?' అంది ఆవిడ రెండు చేతులూ రాకెట్ వేగంతో తిప్పుతూ!

'ఆ విషయాలన్నీ నీకు సావధానంగా చెబుతా గాని ముందా రిక్షావాణ్ణి పంపించవే నా దగ్గర చిల్లర లేదు.' అన్నాడు శేషయ్య... నెమ్మదిగా ఇంట్లోకి నడుస్తూ!

'చిల్లర లేదూ. వంద రూపాయల కాగితం ఉంది కాబోలు పాపం' అని వెటకారంగా అంటూ

మిణుగురులు

పమిటచెంగు బొడ్లో తురుముకుని రిక్షావాడివేపు ఉరిమి చూసి – 'ఏవయ్యా! ఎంతివ్వాలి నీకు?' అనడిగింది సీతమ్మ తల్లి గద్దించి. రిక్షావాడు ఆవిడ ముఖం చూసి హడలిపోయాడు!

'అర్ధరూపాయియ్యాలండీ' అన్నాడు రిక్షావాడు బిక్కు బిక్కుమంటూ!

'ఆః ఇందఁ. ఇక దయచెయ్!' అంటూ కొంగు ముడి విప్పి అందులోంచి అర్ధరూపాయ తీసి ఇచ్చింది సీతమ్మ ఏదో ధర్మం ఇస్తున్నట్టుగా! రిక్షావాడు ఏదో గండం గడిచి బయటపడ్డట్టుగా. ఒక్క గంతు వేసి రిక్షామీద ఎక్కి తొక్కుకుంటూ వెళ్లిపోయేడు!

బయట వరండా పక్కనే ఉన్న తొట్లో నీళ్ళు చెంబుతో ముంచి కాళ్ళు కడుక్కుంటున్న భర్తతో– 'అవ్వ! అదేవిటండీ అర్ధరూపాయ చిల్లర కూడ లేకుండా వచ్చారంటే దాని అర్థం ఏవిటీ?' అంది సీతమ్మ.

'ఏం లేదే. మరే... మరే బస్సులో నా పర్సు కొట్టేశారు.' అన్నాడు శేషయ్య సంజాయిషీ ఇస్తున్నట్టుగా.

'పైగా ఆ అబద్ధం కూడ ఎందుకూ!' అని ఏదో గుర్తుకొచ్చినట్టుగా – 'అయినా. పర్సు కూడ కొన్నారేవిటి మీరీ మధ్య' అంది సీతమ్మ సందేహాస్పదంగా!

శేషయ్య కొంచెం తికమక పడ్డాడు. పరిస్థితి రాద్ధాంతంలోకి మార్పు చెందబోతున్నదనే విషయం గ్రహించి అసలు సంగతి చెప్పటమే మంచిదనుకున్నాడు. మెల్లిగా నడిచివచ్చి వరండాలో ఉన్న కుర్చీలో కూర్చుని తీయని మాటలతో చెప్పటం ప్రారంభించేడు.

'ఏం లేదు సీతా! పదమూడోనాడు అక్కడ అంతా అయిపోగానే నే నిటు బయల్దేరా! కాని దార్లో ఒక బాల్య స్నేహితుడు కనపడి వాళ్ళ ఊరు లాక్కెళ్లాడు. అక్కడ కొన్ని రోజులుండి – వాడు తన భార్యకు కన్ను ఆపరేషన్ చేయించాలని విజయవాడ తీసుకొస్తుంటే – వాళ్ళతోపాటు నేను కూడ అక్కడికి వెళ్లి కృష్ణలో ఒక్క మునక వేసి ఇలా వస్తున్నా.'

శేషయ్య చెప్పిందంతా తల పంకిస్తూ విని – 'ఇంకేం సందు దొరికింది గదా అని అన్ని ఊళ్ళూ రాజాలా చుట్టేసి వస్తున్నారన్నమాట. ఇక్కడ నేను ఏమైపోతే మీకేం పట్టింది.' అంది సీతమ్మ అంతవరదాకా నిప్పులు కక్కినదల్లా చప్పగా చల్లారిపోయి! అసహాయురాలిలా కన్నీళ్ళు పెట్టేసుకుంది!

'అరె! అంతలోనే ఎందుకలా ఇదైపోతావ్? నే వెళ్లేక మళ్ళా ఆలసట, గుండె దడ పట్టుకున్నాయా ఏవిటి?' అన్నాడు శేషయ్య, కొంచెం జాలి మాటల్లో నింపి.


సీతమ్మ లేదన్నట్టుగా తల ఊపినా ఇంకేదో జరిగినట్టుగా ఆవిడ ముఖకవళికల్నిబట్టి గ్రహించి– 'మరింతకీ ఏవిటో చెప్పరాదూ!' అన్నాడు.

'మీరు లేనన్నినాళ్ళూ! ఆ కుర్రవెధవలు చేసిన గోల అంతా ఇంతా కాదు. పూల మొక్కలన్నీ పీకేశారు. బాదం చెట్టు కొమ్మలన్నీ విరిచేశారు. జామకాయలన్నీ దులిపి తినేశారు. ఇల్లు పీకి పందిరి వేసినంత పని చేశారు.' అంటూ శేషయ్యగారి శిష్య పరమాణువుల్ని గురించి చెప్పి చీరకొంగుతో కన్నీళ్ళు అద్దుకోసాగింది సీతమ్మ!

శేషయ్య పళ్ళు కొంచెం పట పట లాడించి – 'రానీ వెధవల్ని రేపు. వాళ్ళ పని బడతాను' అన్నాడు.

దాంతో సీతమ్మగారి కోపం, దుఃఖం కొంత శాంతించేయి. తర్వాత మెల్లిగా ఆవిడ భర్తని కబుర్లలోకి దించింది! ఇక ఆపైన ఆ ఆలుమగల సంభాషణ అప్రతిహతంగా సాగిపోతుంది!

[ఇంకా వుంది]



'పిచ్చిమారాజు'లో ఎస్. వరలక్ష్మి, మంజుల

సినిమా

(19 వ పేజీ తరువాయి)

కొత్త సంవత్సరంలో కృష్ణ చిత్రాలు

1976 లో కృష్ణ చిత్రాలకు అమోఘ ప్రేక్షకాదరణ లభించగలదని, ఆయన ఎంపికచేసిన విధానం తెలియచేస్తుంది.

సంక్రాంతి పర్వదినాన విడుదలయ్యే "పాడి పంటలు" వర్ణ చిత్రం అందరినీ ఆకర్షించే అర్హతను బడసియున్నది. పద్మాలయా నిర్మించే చిత్రాల్లో అన్ని తరగతుల వారికీ నచ్చే అంశాలు వుంటాయి అనేడి నిజాన్ని ఎవరూ కాదనలేరు. గ్రామీణ వాతావరణంలో నిర్మించిన "పాడిపంటలు" చిత్రంలో బలమైన కథ, బలాఢ్యులయిన కళాకారులు వుండడంతోబాటు బాక్సాఫీస్ అంశాలన్నీ జొప్పించబడ్డాయి. కృష్ణగారి నటనకు ఫస్టు మార్కు లివ్వగలరు మన ప్రేక్షకులు. విజయనిర్మల నాయికగా నటించిన "పాడిపంటలు" చిత్రానికి పి. సి. రెడ్డి దర్శకుడు. భారీ చిత్రాల నిర్మాణంలో సిద్ధహస్తులయిన హనుమంతరావు, శేషగిరిరావుగార్ల కృషిని ప్రజలు అభినందించి, "పాడిపంటలు" వర్ణ చిత్రానికి ధనవర్షం కురిపించగలరు. తారకరామకు 1976 కూడా ఆశాజనకంగా వుండగలదు.

నల్లరేగడి కృష్ణ

సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్న పాలగుమ్మి పద్మరాజుగారి "నల్లరేగడి" నవలను ఆర్. కె. ఆర్ట్స్ ప్రొడక్షన్స్ చలనచిత్రంగా నిర్మిస్తున్న విషయం పాఠకులకు తెలుసు. ఈ చిత్రంలో కృష్ణ పాత్రపోషణ శ్లాఘనీయంగా వున్నదని విమర్శకులు వెల్లడించిన వార్తను మనసున్న మన ప్రేక్షకులు గౌరవించగలరు.

సుందరతరమయిన ఆంధ్రదేశంలోని ప్రకృతి శోభను ఈ చిత్రంలో చూచి, పరవశించే విధంగా ఛాయాగ్రాహకుడు పుష్పాలగోపీకృష్ణ చిత్రీకరించారు.

హీరో కృష్ణ నట జీవితంలో కొత్త అనుభూతిని "నల్లరేగడి" వర్ణ చిత్రం కలిగిస్తూ, ప్రేక్షకలోకంలో కృష్ణకు ప్రశంసల వర్షం కురిపించగలదు. ఈ చిత్రానికి నిర్మాత కె. రామచంద్రరావు అయితే, దర్శకుడు హేమాంబరధరరావు.

కృష్ణ సరసన జయప్రద, రోజారమణి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, మాడా, నిర్మల, గిరిజారాణి, గిరిబాబు, జాన్సీ, పి. జె. శర్మ నటిస్తున్నారు.

నవ్వించే నాయకుడు

హాస్యరస పోషణలో కృష్ణ సమర్థుడు అని నిరూపించే చిత్రం విజయా ప్రొడక్షన్స్ వారి "శ్రీ రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్" అనేడి నిజాన్ని ప్రేక్షకులు ఒప్పుకుంటారు.

అమాయక శృంగారం

అమాయకత్వం, మంచితనం, చిలిపితనం "నిండిన శృంగార నాయకుడుగా కృష్ణ నటించిన శ్రీ రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్" వర్ణ చిత్రం ప్రేక్షకులను నవ్వుల వర్షంలో ముంచెత్తి, సెహభాష్ నాయకా అని కృష్ణకు పేరు తేగలదు.

నాగిరెడ్డి — చక్రపాణిగార్లు నిర్మించిన యీ వినోద వర్ణ చిత్రానికి బాపుగారు పెద్ద యస్సెట్ అని చెప్పాలి. చిత్రంలోని ప్రధాన పాత్రలను జగ్గయ్య, జయప్రద, జి. వరలక్ష్మి, పద్మనాభం, కాంతారావు, పుష్పకుమారి, రమాప్రభ, అల్లు రామలింగయ్య, కళ్యాణి, జగ్గారావు పోషించారు.


విజయా సంస్థకు, విజయా పంపిణీ సంస్థకు, హీరో కృష్ణకు విజయాన్ని చేకూర్చగల అర్హత, యోగ్యత "శ్రీ రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్" చిత్రానికి వుంది.

సంక్రాంతి సంబరంలో కోటలో పాగా

జానపదబ్రహ్మ విఠలాచార్య సృష్టించిన వీరోచిత, చిత్ర విచిత్ర చిత్రం "కోటలో పాగా" సంక్రాంతి సమయంలో విడుదలౌతోంది. విఠలాచార్య చిత్రంకోసం వెయ్యి కళ్లతో ఎదురుచూచే ప్రేక్షకులకు "కోటలో పాగా" కనువిందు చేస్తుందనడంలో అతిశయం లేదు. వలసిన మసాలాలన్నీ సమపాళ్లలో జొప్పించారు చిత్రంలో విఠలాచార్య. జానపద నాయకుడిగా రామకృష్ణ, ద్విపాత్రాభినయంలో జయసుధ, విలన్‌గా సుదర్శన్, మంత్రి కుమారుడిగా రాజబాబు, మోహినిగా జయమాలిని, రాజబాబు సతిగా సుశీల, అద్భుతంగా నటించారు.

"కోటలో పాగ" చిత్రానికి జి. కె. మూర్తి వ్రాసిన డైలాగులు ఎంత బాగున్నాయో! మీరూ వింటారుగా! ఇక పాటలకు రాఘవులు కూర్చిన బాణీలు బలే బాగున్నాయి. "పూవు దాగినా, తావి దాగదు, నువ్వు దాగినా, నేను దాగను", "గువ్వా వేడెక్కె, రాజా మేడెక్కె", "నిన్నే! హోయ్ నిన్నే" అనే పాటలు మనల్ని ఉర్రూతలూగిస్తాయి. పూర్ణా విడుదలచేసే ఈ చిత్రం వారికి పూర్ణ విజయాన్ని ఇస్తుందనడంలో సంశయం లేదు.

అక్కినేని మహాత్ముడు చిత్రానికి ఒప్పించిన 'శ్రీనివాస్' (సినిమా విలేఖరి), చిత్ర నిర్మాతా-దర్శకుడు గోపీనాథ్ తో.



'యవ్వనం కాటేసింది'లో జయచిత్ర



సినిమా

శ్రీకాంత్ కి నెహ్రూ అవార్డు

ఎ. చిన్నపరెడ్డి నిర్మిస్తున్న మనిషిలో మనిషి చిత్రానికి సంభాషణలు వ్రాస్తున్న యువ రచయిత శ్రీకాంత్‌గారికి ఇటీవలే సోవియట్‌వారి నెహ్రూ అవార్డు ఇవ్వబడింది వారు వ్రాసిన ఓల్గా తరంగాలు అనే (సోవియట్ సాహితీ సమాలోచన) రచనకుగాను వారికి ఈ అవార్డు ఇవ్వడం జరిగింది కైఫీ అజ్మి లాంటి దిగ్గజముల రచనలు పాల్గొన్న ఆ పోటీలో వయసులో చిన్నవాడు. అనుభవంలో చిన్నవాడు అయిన శ్రీకాంత్ రచనకు నెహ్రూ అవార్డు రావడం ఎంతో అభినందనీయం. శ్రీ శ్రీ గారి తర్వాత మూడువత్సరాల పిదప ఒక తెలుగు రచయితకు ఈ అవార్డు రావడం మనందరికీ గర్వకారణం — ఈ శుభ సందర్భంలో వార్ని అభినందించి, "మనిషిలో మనిషి" ఎంతవరకు వచ్చిందని అడిగాను. ఇంక ఒక్క షెడ్యూలుతో పూర్తి అవుతుంది చిత్రం అన్నారు.

పై చిత్రంలో వారి డైలాగ్స్ వింటుంటే చిన్నపరెడ్డికి తిరిగి మంచి రోజు లొస్తాయనిపించే విధంగా గోచరించింది. ఇప్పుడున్న రచయితలకు ఎందులోనూ ఏ మాత్రం తీసిపోడు శ్రీకాంత్ అని నేను చెప్పడం కాదు ఈ చిత్రం విడుదలైన ఎదు. ప్రేక్షకులూ చెబుతారు పరిశ్రమ చెబుతుంది చిన్నపరెడి తర్వాతి చిత్రానికి (మాధవీ బ్యానరు) అనుపమ వారి తర్వాతి చిత్రానికి శ్రీకాంత్‌గారే మాటలు వ్రాస్తున్నారు

జయప్రదకు బలే ఛాన్సు

ఇప్పుడిప్పుడే తారాపథంలో నిలదొక్కుకుంటున్న జయప్రద త్వరలో పుత్తడిబొమ్మగా కథానాయిక అయ్యే అదృష్టాన్ని పొందియున్నది.

జయప్రద నటిస్తున్న చిత్రాలు, వాటిని డైరెక్ట్ చేస్తున్న మేధావులు గూర్చి రెండు మూడు వారాల క్రితమే వ్రాసాను.

అగ్ర దర్శకుడు విశ్వనాథ్‌గారి దర్శకత్వంలో జయప్రదకు మరో "మాణిక్యం" లభించింది.

గీతాకృష్ణా కంబైన్స్ !

అనెడి నూతన చిత్ర నిర్మాణ సంస్థ తలపెట్టిన వర్ణ చిత్రంలో జయప్రదకు లభించిన వేషం, ఆమె జీవితంలో మళ్లీ రానిది అని ఘంటాపదంగా చెప్పొచ్చు. విశ్వనాథ్‌గారు సృష్టించిన నాట్యమయూరి పాత్ర జయప్రదకు రావడం, ఎంతేని అదృష్టం



'వింత ఇల్లు సంత గోల'లో చంద్రమోహన్, ప్రభ

జయప్రద అన్నయ్యగా ప్రభాకర రెడ్డి

ప్రభాకరరెడ్డి ఒక చిన్న సైజు జేబుదొంగ పెద్దోళ్ళ జేబులు కొడతాడేగానీ పేదోళ్ళను దోచుకోడు పెద్దరికం పేరుతో పేదవాళ్లను పీడిస్తున్న పెత్తందార్లకు బుద్ధి చెప్పాలనేదే అతని ధ్యేయం అతని కొ చెల్లెలు ఆవిడే జయప్రద అన్నయ్య దొంగతనం చేయడం జయప్రదకు ఇష్టముండదు— దొంగ అని అన్నయ్యను వదులుకోవాలనుకున్నా అన్న అనే బంధం ఆవిడచే ఆ పని చెయ్యించలేదు. రంగనాథ్, రమాప్రభ, త్యాగరాజు మున్నగు ముఖ్య పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రంలో అల్లు రామలింగయ్య తన హాస్యపు జల్లులతో మనల్ని పదే పదే కల్పించి, నవ్విస్తారు. పి. సుబ్రమణ్యం దర్శకత్వంలో తయారైన ఈ చిత్రంలో శ్రీకాంత్ మాటలు హైలైట్. ఈ చిత్రమంతా అవుట్‌డోర్‌లో చిత్రీకరింపబడుతూంది.

జయచిత్రకు విక్టరీ ప్రశంస

"సోగ్గాడు" చిత్ర నాయిక జయచిత్రను గూర్చి విక్టరీ మధుసూదనరావు ప్రశంసా వాక్యాలను వెల్లడించారు.

శ్రీ వనజా ఎంటర్‌ప్రైజస్ వారి "పొరుగింటి పుల్లకూర" చిత్రంలో జయచిత్ర నాయికగా నటిస్తున్నది.విక్టరీని జయచిత్ర నటన్ను గూర్చిఅడిగాను.

చాలా నాచురల్‌గా నటించగలదని, టైమింగ్‌లో బెస్ట్ అని, ఈజ్ వున్న నటి అని మధుసూదనరావు ప్రశంసించారు.

ఒక మేధావి దగ్గర గొప్ప పేరును సంపాదించిన జయచిత్రకు భవిష్యత్తు బంగారుమయం కాకుండా వుండగలదా ?

రామకృష్ణ - కాంచన - మోహన్

"పొరుగింటి పుల్లకూర" చిత్రంలో యీ ముగ్గురు పోటీపడి నటిస్తున్న నిజాన్ని దర్శక శ్రేష్ఠుడు చెప్పారు. ఈ చిత్ర నిర్మాత హరికృష్ణ అదృష్టవంతుడు గాబట్టే మంచి యూనిట్ లభించింది.

ఊటీలో దొరలు - దొంగలు


సుందరం మూవీస్ నిర్మిస్తున్న "దొరలు — దొంగలు" వర్ణ చిత్రం షూటింగు స్థానిక ప్రసాద్ స్టుడియోలో ఇన్‌డోర్ పూర్తిచేసుకున్న తరువాత, డిశంబరు యిరవైరెండున ఊటీకి వెళ్లి, అక్కడ వారంరోజులు అవుట్‌డోర్ చెయ్యడంతో, చిత్ర నిర్మాణం పూర్తయినట్టేనని, కథకుడు మల్లెమాల చెప్పారు.

అగ్రనటి ద్విపాత్రాభినయం, రామకృష్ణ బహుపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా వుండగల "దొరలు - దొంగలు" వర్ణ చిత్రం జానపద చిత్రాల్లో కలికి తురాయి కాగలదు.

ఈ చిత్రంలో మల్లెమాల రాసిన మాట పాటలు మధుర మనోహరంగా వున్నాయి. సత్యం సమర్థుడు అని ఈ చిత్రం నిరూపించగలదు.

సహాయ పాత్రలను శ్రీధర్, రాజనాల, చంద్రమోహన్, ఎస్వరలక్ష్మి, గిరిజారాణి పోషిస్తున్నారు. విజయా రిలీజ్.

— శ్రీనివాస్


ఏ పైరుకైనా
సక్రమమైన పోషణకు – సమృద్ధియైన పంటలకు
సుఫల 15:15:15 + యూరియా
ప్రధాన మైన ఎన్ పి కెలతోపాటు ముఖ్య ఉపపోషక పదార్థములను అందిస్తుంది
పోషక పదార్థములన్నియూ లభ్యమగు రూపము లోనే ఉన్నవి
THE FERTILIZER CORPN. OF INDIA LTD
TROMBAY
सुफला
SUPHALA
15:15:15
N.P.K.
AMM NITRATE PHOS POTASH
50 Kg (Nett)
పైరు వేసే ముందు, పైరు పైన వాడవచ్చు
సు ఫల-పేరులోనే ఉన్నది పెన్నిధి
సమగ్రమైన సుఫల ఎరువు కార్తెకే వెలుగాని గులాబి రంగులో ఉంటుంది
సుఫల ద్వారా క్రమమైన పోషణతో, దృఢమైన పైరు మరియు పుష్కలమైన పంట
మార్కెటింగ్ విభాగము
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్ర ప్రదేశ్ రీజినల్ ఆఫీస్
5-10-173 ఫతేమైదాన్ రోడ్ హైదరాబాద్ 500 004
सुफला
kiron-FCI-1





ప్రోగ్రస్

(17 వ పేజీ తరువాయి)

లేకపోయినా మాట్లాడే తీరే అతని పాలిట అయస్కాంతమైంది. "యింజనీరు గారికి మేం గుర్తుంటామా చదువులేని వాళ్లం." అంది రాధ మళ్లీ దెప్పిపొడుస్తూ. 'గుర్తుండకేం?' అందామనుకుంటూ అలా అనకుండా సిగ్గుగా నవ్వేడు గోపి అంతే!! కాఫీ యిస్తే తాగి, "వస్తానండి" అంటూ వెనక్కి వచ్చేసాడు "అయ్యో అప్పుడేనా కాస్సేపుండు" అన్న ఆవిడ మాటల్ని వింటూ ఉందామని ఉన్నా ఏందుకో ఉండలేక, బాగా ఉక్కపోస్తూ ఉంటే "మళ్లీ వస్తానుగా" అని వచ్చేసాడు బయటికి రాగానే చల్లగా గాలి అతని మొహాన్ని లెంపకాయ కొట్టినట్లు తగిలి కాస్త హాయిని అందించినా చేతకానితనం గుర్తొచ్చి ఒంట్లో వేడిని మళ్లీ పుట్టించింది కోరిక హిమాలయమంతగ పెరిగినా దగ్గరికెళ్లేసరికి మంచులా అతను కరిగిపోయేడు

మించిపోయిందేమీ లేదిప్పుడు. సుందరం గాడ్ని కలవాలనుకున్నాడు గోపి. చదువులో ఏమీ కాకపోయినా యిలాటి విషయాల్లో వాడు చాకు! సుందరం సుందరుడుకాడు. నల్లగా, పొట్టిగా, బొజ్జ వాడూ కలిపురుషుడిలా ఉంటాడు పతివ్రతలని పేరుమోసిన దమయంతుల్ని వాడు లొంగదీసాడని అందరూ అంటూ ఉంటారు ఎప్పుడు కలిసినా వాడి అనుభవాల్ని అందరికీ వల్లిస్తూ ఉంటాడు వాడు. గోపి ఉన్నాడు ఎందుకు? పేరుకి మాత్రం గోపాలకృష్ణుడు. పొందిన కాంతల కౌగిళ్ళు నిల్లు!! పార్కు బెంచీమీద ఒక్కడూ చెప్పుకోలేని బాధతో, అణచుకోలేని కోరికతో కూర్చున్నాడు గోపి చీకటి పడింది చందమామ తెల్లగా అందంగా ముద్దొస్తూ ఉన్నాడు చల్లని, తెల్లని కాంతిలో పార్కు, చెట్లు, పూలమొక్కలు . అక్కడా అక్కడా మనుషులు! అందమైన వాడని చంద్రుడ్ని చూసి అంతా గొడవపడటారు తారలు అన్నీ వాడ్ని, వాడి అందాన్ని చూసి తన్మయత్వం చెందిపోతాయి. కాని వాడు? ఒక్క తారనీ చేరక అనుభవించక కోరికల్ని దిగమింగుకొని మొహాన పింపుల్సుతో కూడిన మచ్చని మొలిపించుకున్నాడు. గోపీ బుగ్గలమీద పింపుల్సు లేవుగాని హృదయంనిండా కోరిక మాత్రం ఉంది!

ఇంతలో వెనుకనుంచి భుజం తడుతూ ఒక చెయ్యి-కాదు-గోపీ వెతుకుతూన్న తీగ! వెనక్కి తిరిగిన గోపీకి కనిపించేడు సుందరం. "ఏరా? మర్చిపోయేవేంటి నన్ను? అప్పన్లే యింజనీరింగ్‌లో చేరగానే కళ్లు నెత్తికెక్కేయి నీకు" అన్నాడు వాడు నవ్వుతూ.

"అబ్బే, అదేంలేదు ..నిన్ను నే చూడ్లేదు . అసలు నీ కోసమే అనుకుంటున్నాను. ఏమిటి సంగతి? ఏంచేస్తున్నావ్?" అనడిగాడు గోపి.

"ఏముంది . కోమటి గుమాస్తాగా అందాకా చేరేను" అన్నాడు వాడు

"కాఫీ తీసుకుందాం పద" అంటూ హోటల్లోకి తీసుకెళ్లాడు గోపీని

"అబ్బే యింటికెళ్లి భోంచెయ్యాలి, యిప్పుడు కాఫీ దేనికి?" అన్నాడు గోపి

"నువ్వు పార్టీ యివ్వకపోయినా, పెద్దవాడివి అవుతూన్నందుకు నేనే యిస్తారా" అంటూ రెండు కాఫీలు ఆర్డరిచ్చేడు సుందరం.

"ఊఁ ..బాగా చదువుతున్నావా?"

"ఏదో యింతకీ నీ పాత వ్యవహారాలెలా ఉన్నాయ్?" అడుగుదామని అనుకున్న విషయాన్ని అనుకోకుండా అడిగాడు గోపి

"ఓ ..అవా? మనకేం గురూ . ఆరితేరిపోయేం ... ఈ మధ్య పదిహేను రోజుల క్రితం మరో కొత్త కేసు —" అంటూ నవ్వేడు కాఫీ త్రాగుతూ "గొప్పగా పడతాపురా నువ్వు నాకే తలా — తోకా తెలియటంలేదు ఆ విషయంలో!" మొహమాటంగా మొహం పెడుతూ అన్నాడు గోపి.

"దానికేముందిలెద్దూ . అయినా యింజనీరువయేక నీ కాళ్లదగ్గరకొస్తారు ... ఏం? అలా అడుగుతున్నావ్? ఎవరైనా .. కొంప తీసి-!?" అంటూ సుందరం నవ్వి లేచాడు.

ఉన్నారన్నట్లు తలూపేడు గోపి. యిద్దరూ బైటకొచ్చారు "ఊఁ ఎవరు? ఎంతదాకా వచ్చింది? పెళ్లీ గిళ్లీ అంటోందా?" అనడిగాడు సుందరం సిగరెట్టు ముట్టిస్తూ.

"రాధ అని-మహారాణీపేట. ."

"ఏమిటి- మహారాణీపేట రెండో సందు కొసాయిల్లు?"

"అవును"

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే 'యింధనాన్ని' సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

మీ కార్యక్రమాన్ని ప్రతిరోజూ ఉత్సాహంగా ప్రారంభించడంకోసం సరుకుల డా, రైలుమోస్తరుగా యింధనం కావాలి శక్తినిచ్చే యింధనం మిమ్మల్ని రోజల్లా చురుకుగా వుంచి చకచకా పనులు చేసుకునేటట్టు చేస్తుంది అందుచేతనే మీకు ప్రతి ఉదయం బూస్ట్ కావాలి ముఖ్యంగా మీ పిల్లలు పనిలోనూ ఆటల్లోనూ అదనపు శక్తిని వినియోగిస్తారు వారికి బూస్ట్ యివ్వండి ఇది కొత్త మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' వారు తయారు చేసినది

సహజంగా లభించే ఆహారంతోనూ విటమిన్లతోనూ ఖనిజాలతోనూ బూస్ట్ తయారు చేసారు దీనిలో పూర్తి మీగడపాలు, గోధుమ బార్లీ మాల్టు మరియు కోకో వున్నాయి సమృద్ధిగా మీగడతో కూడిన మాల్ట్ చాకొలెట్ రుచి దీనికి వుంది. మీ కుటుంబమంతా యిష్టపడుతుంది బూస్ట్ మీ రోజుని ప్రారంభించేందుకు ఇది, ఉచితమైన మార్గం—ప్రతిరోజూ

రెండు సైజులలో లభిస్తుంది

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

5946-A Tel

ఆంధ్రప్రదేశ్ మరియు కేరళలో మాత్రం లభించును

ప్రోగ్రస్

"అత్తగారు విధవావిడ-?"

"అవును"

"చంపేసేవ్. పదిహేను రోజుల క్రితం కొత్త కేసన్నా, అదే యిది ! యింకేం లైన్ క్లియర్. నాతో కాంపిటీషన్ కొస్తున్నావా? నే చెప్పినట్టు చెయ్యి. వెరీ ఈజీ! కాని మా సరదాగా మాట్లాడుతుందిలే-" అన్నాడు సుందరం సిగరెట్ పఫ్ మాటకి మాటకి మధ్య కొంచెం కొంచెంగా వదులుతూ.

ఆశ్చర్యంతో కళ్లు తిరిగిపోయినంతయింది గోపీకి. రాధ అలాటిదా? అందంగా అమాయకంగా, మంచితనం మొహంలో కనిపిస్తూ ఉంటుంది??

"ఇంతకీ రాధ నీతో మాట్లాడుతుందా?" ముద్దాయిని ప్రాసిక్యూట్ చేస్తున్నట్టు మొదలెటాడు సుందరం.

"హాస్యమాడుతుంది... వాళ్ళమ్మగారు, మా అమ్మగారు ఫ్రెండ్స్. ఈమధ్యనే వచ్చేరుట ఈఊరువాళ్ళు. వాళ్ళ నాన్నగారు పోయేరు... పెన్షనేదో వస్తుందిట...దాంతో తల్లీ, పిల్లా—"

"ఓ... అదంతా తెలుసు. అయితే ఓ పనిచేయ్. తిన్నగా రేపుదయం వాళ్లింటికి వెళ్లిపో వాళ్ళమ్మగారితో మీ అమ్మగారు ఎందుకో పిలుస్తున్నారని చెప్పు. యిప్పుడేనా అని అడుగుతుంది అవునను ఆమెతో కొంత దూరం నడువు... నేనొస్తా మీరు నడుస్తూ ఉండండి- అను తిన్నగా వాళ్లింటికెళ్లి తలుపు గడియ పెట్టేయి రాధ ఆశ్చర్యపోతుంది ఏం మాట్లాడకుండా చెయ్యి పట్టుకో ఏమీ అనదు .. నాదీ హామీ" అడ్డూ-ఆపూ లేకుండా చెప్పుకుపోయేడు సుందరం.

"మా అమ్మగారు పిలవలేదని చెప్తేస్తారుగా-"

"దానికి యింటిదగ్గర యివాళ రాత్రే చిన్న ప్లాటు వెయ్యి"

"మా అమ్మ-ఆవిడా పురాణం చదువుతూంటారు, అప్పుడప్పుడు మా యింటి దగ్గర-'

"యింకేం పురాణానికి రమ్మన్నారని చెప్పు— నువ్వు నీ పురాణం కానీయ్-"

"యింతకీ నువ్వు?" అని ఆపేడు

"నేనా? చాలా సింపుల్ మా షాపు

కారు వాళ్లన్నయ్యగారింటికి డబ్బిమ్మని పంపిం చేడు నన్ను వెళ్తున్నప్పుడు వీధిలో నుంచుంది చూసేను చూపులో పోల్తేను పడే వ్యవహారమే అని రిటర్న్‌లో వెళ్లి దాహంగా ఉంది మంచినీళ్ళు కావాలన్నా. . మిగతావన్నీ మామూలే . మంచి నీళ్లు ఎంత మంచివనుకున్నావ్! బ్రతకడానికే కాదు బ్రతుకులో చాలా వ్యవహారాల్లో ఉపయోగ పడతాయి ఓ వారం ఆ తర్వాత మఖాం మహారాణీపేటే –''

''వాళ్లమ్మగారు లేరూ యింట్లో ? వీధిలో వాళ్లెవరూ చూళ్లేదూ ??''

''నవ్వుత్తి అమాయకుడివి గురూ – మనం వెళ్లినప్పుడు వాళ్లకి అదే పనేంటి ? వాళ్లమ్మగారవేళ లక్కీగా లేరు '' అని వాడంటూ ఉంటే ''షావుకారు నీకోసం చూస్తున్నారు'' అన్నాడు ఎవడో కుర్రాడువాడ్ని పలకరిస్తూ. ''వస్తున్నానని చెప్పు'' అని సుందరంవాడ్ని పంపించేడు

''ఇతగాడు పనెంత వేగంచేస్తే అంత వేగం పిలుస్తాడు–ఎగ్గొట్టడమే వీడికి ఉత్తమం – వస్తాగురూ .. ఏం జరిగిందీ చెప్పు – మళ్లీ కలుస్తావ్‌గా శెలవలెన్నాళ్లు ??'' తిరిగేడు సుందరం

''మరోవారం ఉంటాం - కలుస్తాను–'' అని గోపీ అంటూ ఉంటే బజార్లోకి పోయేడు సుందరం.

నమ్మాలో - నమ్మక్కర్లేదో అయోమయంగా ఉంది గోపీకి సుందరం ఏమీ కాదన్నట్టు చెప్పాడు విషయం అయినా వాడు లోకంలో బతకగలిగిన మనిషి. నోటితో బతికేస్తాడు వాడు తెలివి మెదడులోకాదు వాడికుంది – నోట్లో మనోశిఖరంలోంచి 'చదువు' ఉపనదిలా కొట్టుకొస్తున్నా బలవంతంగా దాన్ని కోరికల సంద్రంలోకి తొందరగా, కలపేసి యిల్లు చేరేడు గోపి

టైము ఎనిమిది దాటింది ''ఏరా? లేటయింది ?'' అనడిగేరు నాన్నగారు తను యింట్లోకి ఎళ్లేడో లేదో — మధురమైన ఆలోచనలకి మధ్యస్తంగా

''ఓ ఫ్రెండ్ కనిపించేడు...'' అన్నాడు గోపి తటాపటాయిస్తూ

''సరే భోంచెయ్యి – యిప్పటిదాకా చూసి తినేసాను — '' అన్నారు నాన్నగారు

''నువ్వే తెలుసుకుంటావని ఊరుకున్నా సెలవలన్నీ అయిపోతున్నాయి ఆ సూర్యం చూడు శెలవల్లో కష్టపడి ఎలా చదువుతున్నాడో! చదువు గంటపెట్టి గంట వాయిస్తున్నావు సీటు రాగానే సరా, డిస్టింక్షన్ తెచ్చుకోఃద్దూ '' అంటూ తగులుకున్నారు నాన్నగారు గోపీ భోంచేస్తూవుంటే — గోపీ అమ్మ ''భోంచెయ్యనివ్వండి వాడ్ని—'' అంది. ''ఒక్కకొడుకని గారాబం చేస్తే భవిష్యత్తు తగలడుతుంది —'' అంటూ సావిట్లోకి వెళ్లిపోయేరు నాన్నగారు ''ఆయనంతేరా ... తిను—'' అంటూ పెరుగు వడ్డించింది గోపీ అమ్మ

చిన్నపిల్లలు చదువుతూన్నట్టు నటించేలా ఓ గంట పుస్తకం తిరగేసి పడుకున్నాడు గోపి రేపు ఆపనేదో చేసేసి సీరియస్‌గా మొదలెట్టాలని డెసిషన్ తీసుకొని శాంతింప చేసుకున్నాడు తనని తాను. అన్నిట్లోనూ వుండాలి పరీక్ష అన్నవాదమే కలతనిద్రనైనా ప్రసాదించింది అతనికి

రాధ, వాళ్ళమ్మగారు, సుందరం అర్థం పర్థంలేని పరిస్థితుల్లో కలలో మెదిలేరు అతనికి

పదిగంటలదాకా తననీ, తన రూపాన్నీ అద్దానికీ, దువ్వెన్నకీ అంకితం చేసేడు గోపి నాన్నగారు ఆఫీసుకెళ్లేక బయల్దేరాడు గోపి. రాధవాళ్లిళ్ళు లోపల గడియ వేసుంది తలుపు కొట్టేడు కొంచెం ఆలోచించి రాధ వచ్చింది.

'మీరా ? ఊరకరారు – అమ్మ లేదు—''

అంది తలుపు తీస్తూనే

''అయితే వెళ్లిపోతా—'' అని వెనక్కి తిరిగాడు గోపి.

''అమ్మ లేకపోతే రారా ?'' అని వెర్రిగా తనని చూసి ''రండి'' అన్నట్టు కళ్లతో సంజ్ఞ చేసింది రాధ

పెద్ద పెద్ద అంగలలో పరిగెట్టుకెళ్లి పత్రిక తీసుకొచ్చి యిస్తూ, ''కూర్చుని చదువుతూండండి, కాఫీ కలుపుతా– ' అంది రాధ కళ్లతో చూస్తున్న అక్షరాల అర్థాలని మెదడు చెప్పడంలేదు లోపలకెళదామన్న ఆలోచన నుంచి అతన్ని అతనే లాగుకొని కుర్చీకి అతుక్కుపోయాడు. రాధ కప్పు – సాసరుతో కాఫీ యిచ్చింది

''పంచదార చాలిందా ?'' అని అడిగింది రాధ

చాలిందన్నట్టు తల్లూపేడతను.

''బావుందా కాఫీ ?''


బావుందన్నట్టు తలాడించాడతను.

''యిదేమన్నా యింటర్వ్యూ వా? మాట్లాడ్డానికలా భయపడతారేం ?'

''యింటర్వ్యూ లాటిదే'' అన్నాడతను అనుకోకుండా.

''నిజమే, పెళ్లి యింటర్వ్యూ'' అని నవ్వుతూ ''అర్థం అయిందా ?'' యిలా మాట్లాడుతున్నానని సిగ్గులేదీ అమ్మాయి అనుకోకండి– మా అమ్మ మీ వాళ్లతో మాట్లాడ్డానికి వస్తానంది . . '' అంటూ లోపలికి పరిగెట్టింది రాధ.

కాఫీ కప్పు టేబిలు మీద పెట్టి ఏం చెయ్యాలో తెలీక కాసేపు అలాగే నిలబడ్డాడు



గోపి. లోపల్నుంచి రాధ ర్రాలేదు. తలుపు సందులోంచి తొంగి చూస్తోంది. ఆ చూపులో 'చెడు' ఏమీ కనిపించలేదతనికి. చొరవ తీసుకొని మాట్లాడ్డమే కాని మంచి తనం లేకపోవడం కాదు అన్నట్లుంది ఆ చూపు. గోపీ తత్వం వాళ్లమ్మగారి ద్వారా తెలుసుకొని తనే చెప్పేసింది. రాధ సిగ్గు విడిచి. రాధకి తనకి పెళ్లి ?? ఆ ఉద్దేశ్యం అతనిలో ఏ కోశానా లేదు. ఆమెమీద చెడ్డగా ఆలోచించి, అన్యాయం చేసే మనస్తత్వమే ఉందికాని పెళ్లాడి ఉద్ధరించే ఉద్దేశం అతనిలో లేనేలేదు. అన్యాయం అది అనిపించిందతనికి ఆమెకి ఆ ఉద్దేశ్యం లేకుండా చెయ్యాలి అనుకున్నాడతను. చెడవగలిగే మొగాళ్ల దారేవేరు తనా కోవకి చెందడు "వస్తాను" అని వచ్చేసేడు గోపి. మనసులోని చెడ్డ మోటివ్ తలుచుకొని సిగ్గుపడ్డాడతను! పెళ్లాడాలన్న మంచి ఉద్దేశ్యంతో సిగ్గుపడలేదు రాధ!

శెలవలింకా మూడ్రోజులున్నా చదువుకుంటానని ఆవేళ బయల్దేరాడు గోపి నాన్నగారు "వాడ్ని వెళ్లనీ– పరీక్షలయేక కావలిస్తే వస్తాడు–" అన్నారు వాళ్లమ్మగారితో. సెషనల్సులో మార్కులు బాగా రావన్న మాట ఖాయం కేవలం తన చేతులారా తనే చేసుకున్నందుకు బాధపడ్డాడు గోపి. ఆడవాళ్ల వేటలో దెబ్బతినేది వేటగాడేననిపించిందతనికి. చదువు పాడు చేసుకున్నవారెంతమందో అని విన్నాడిదివరకు – యిప్పుడు తనూ ఒకడైపోయేడు బుద్ధి తెచ్చుకొని బస్సెక్కేడు సామాన్లతోపాటు. సూర్యంగాడు సూర్యుడిలా ప్రకాశిస్తాడు శెలవల్లో, చదవడంమూలాన. "వాడికి చెప్పకుండా అందుకేగా బయల్దేరింది... మూడ్రోజులు కష్టపడాలి. క్లాస్‌మేట్స్ ఎవరూ రారు యింకా . హాస్టలు ఖాళీగా నాకోసమే ఉంటుంది" అనుకుంటూన్న గోపీ ఆలోచనలకి బ్రేకు పడింది, బస్సు డ్రైవరు ఎయిర్ బ్రేక్ వెయ్యడంతోటే ముందుకు తూగి మళ్లీ సర్దుకున్నాడు గోపి. వెనక్కి తిరిగేడు .. రెండు సీట్లో వెనకాల కళ్లు తిరిగించే ఒక అందం! ఆమె ధరించింది యవ్వనాన్నే! పూల గుబాళింపులా ఆమె ఆకర్షణని వెదజల్లింది ఆర్ట్సు కాలేజీకి ఆమె అలంకారం అని అతనికి తెలియకపోయినా జోగొట్టి నిద్రపుచ్చిన కోరికల్ని అలారం కొట్టి మరీ ఆమె మేలుకొలిపిందని మాత్రం అతనికి తెలుసు!!

అమ్మాయిలతో, అబ్బాయిలతో, వాళ్ల మధ్య ఆకర్షణలతో బస్సు వేగాన్పందుకుంది.

మాతృసేవ

'న మాతుః పరదైవతం' అని తల్లికంటె వేరే దైవం లేదని చెప్పబడింది. 'మాతృదేవో భవ, పితృదేవో భవ' అవివేదాలలో తండ్రికంటె తల్లికే ప్రాధాన్యం ఇయ్యబడి ఉన్నది.

మనకు ఒక్క తల్లికాదు. ముగ్గురు తల్లులు కానవస్తున్నారు. ఎలాగంటే— కని కానావస్థలూ పడి, పడి పెంచి పెద్దచేసిన జనని ఒక తల్లి. శరీరపుష్టికి కావలసిన పాలు పాలమూలంగా బలం కలిగించే నెయ్యి, ఔషధ ప్రాయమైన మజ్జిగ మున్నవి లభింపజేసే గోమాత రెండవ తల్లి. భూమాత మూడవతల్లి మనకు తాగడానికీ, స్నానాది

ధర్మపథం

కృత్యాలకూ అవసరమైన నీరు, జీవనానికి కావలసిన ఆహారపదార్థాలు, ధరించడానికి కావలసిన దుస్తులకు అవసరమైన ప్రత్తి మున్నగు వస్తువులు భూమివల్లనే లభిస్తున్నవి. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అనే సూక్తి తల్లుల విశిష్టతను వెల్లడిస్తూ ఉన్నది. ప్రయిదానిలో ఇద్దర్ని గురించిమాత్రమే ఉన్నది. గోమాత కూడా అటువంటిదే! ప్రతిదినం ఉదయం గోవునుచూస్తే ఎంతో పుణ్యమని మన ప్రాచీనుల నమ్మకం. తత్త్వవేత్తలయిన యోగులు కూడా ఉషఃకాలంలోనే స్నానంచేసి విధిగా గోపూజచేస్తారు ఆ తర్వాతనే దేవతాపూజలు జరుగుతాయి

ఈ ముగ్గురు తల్లులకూ మూలమైన మాతృదేవత పరాశక్తి. ఆమె సమస్త లోకులకూ తల్లి. ఆమెయే 'ముమ్మల గన్న యమ్మ. ఆమె సాన్నిధ్యం ఈ ముగ్గురిలోను ఉంటుంది. అంతేకాదు. వీటికి అతీతంగాను ఉంటుంది. ఆ జగన్మాతను స్మరిస్తూ మనం కన్నతల్లికీ, గోమాతకూ, భూదేవి సేవ చెయ్యాలి. వీటిని సేవించడంవల్ల ఆ పరాశక్తిని సేవించినట్లే అవుతుంది. ఆమె తన్ను సేవించవలెనని కోరడం లేదు.

మహాకవులు చక్కని పద్యాలతోనూ గేయాలలోనూ భగవంతుని ప్రశంసిస్తూ

రచనలు సాగిస్తారు. సంగీత విద్వాంసులు వాటిని మనోహరంగా గానంచేసి, అందరినీ ఆకర్షించి, జనసామాన్యానికి భగవంతునిమీద భక్తిని కలిగిస్తూ ఉంటారు. సమస్తానికీ మూలకారణమైన ఆ భగవంతుని యెడల ప్రపత్తి కుదిరినట్లయితే ఈ ముగ్గురు

ధ ర్మ ప థ ం

మాతృదేవతల సేవకూ కావలసిన ఉత్సాహమూ, శక్తీ, ధైర్యమూ లభిస్తాయి.

భారతం, భాగవత, రామాయణం మొదలైన గ్రంథాల ప్రచారం తగ్గిపోవడంవల్ల భగవత్సేవయందు ఆసక్తి క్షీణించిపోయింది. నాస్తికత ప్రబలతున్నది. ఈ స్థితిలో సులభసాధ్యాలయిన పయి మాతృసేవలు మూడూ చేస్తే, ఇహానికీ, పరానికీకూడా ఎంతో మంచిది.

బులుసు వేంకటరమణయ్య

తెలిసిన విలువలు

శ్యామల

ఆ కవరు అందుకుంటుంటే చేతులు వణికాయి నాకు. ఏదో జంకు, మరేదో ఆత్రుత, అన్నిటికీ మించి సంతోషం... గుండె వేగంగా కొట్టుకుంటుంటే "థాంక్యూ సిస్టర్" అంటూ కవరు తీసుకున్నాను.

అది 'నన్స్' ఆధ్వర్యంలో నడపబడుతున్న మిషనరీ కళాశాల. నేను ఆ కాలేజీలోనే పి యు సి., బి. ఎ. చదివాను. బి. ఎ. రిజల్ట్సు వస్తూనే అక్కడే ట్యూటర్ ఉద్యోగం దొరికింది. నా మొదటి జీతం అందుకుంటున్నాను ఆనాడు.

'సిస్టర్' చూపిన చోట స్టాంపుపైన సంతకం చేస్తుంటే వణుకు తగ్గి, జంకు పోయి, కొంచెం గర్వం, తృప్తి కలిగాయి. నేను సంపాదనా పరురాలిని అయ్యాను! అంతలో అటుగా వచ్చారు 'మదర్ ప్రిన్సిపాల్'.

''జీతం తీసుకుంటున్నావా, అపర్ణా! కంగ్రాచులేషన్స్'' అన్నారు నవ్వుతూ.

''థాంక్యూ మదర్'' సిగ్గుపడుతూ అన్నాను.

''ఈ జీతం కోసం నీ తల్లితండ్రులు ఎదురుచూస్తూ ఉంటారు. వాళ్ళను సంతోష పెట్టటం నీ విధి.''

''నాకు తెలుసు మదర్. నామీది అభిమానంతో మీరు ఈ విధంగా వెంటనే ఉద్యోగం ఇవ్వటం నేనెన్నడూ మరువలేను'' నా కృతజ్ఞత తెలుపుకున్నాను.

''నో, దటీజ్ నాట్ రైట్. నీకు ఫస్ట్ క్లాస్ వచ్చింది. వచ్చిన అప్లికేషన్స్ అన్నింటిలోను ఎక్కువ మెరిట్ ఉంది. అందువలన జాబ్ వచ్చింది. అంతే!'' అన్నారు. అంతలో మరెవరో వచ్చి మాట్లాడిస్తే వారితో సంభాషణలో పడిపోయారు.

నేను స్టాఫ్‌రూమ్ చేరుకున్నాను.

అక్కడున్న వాళ్లంతా మొన్న మొన్నటి దాకా నాకు ఉపాధ్యాయినులు. ఇప్పుడు కొలీగ్స్. అక్కడ కూర్చోవాలంటే నాకు యింకా మొహమాటం పోలేదు అప్పుడే అందరూ జీతాలు అందుకొని వస్తున్నారు. స్టాఫ్‌రూమ్ హుషారుగా కబుర్లతో కళకళలాడుతూ ఉన్నది.

''అదిగో, వచ్చేశాడు!'' కరుణగారి స్వరం విని తలుపువైపు చూశాను. పంచ కట్టుకున్న నలభైఏళ్ళ వ్యక్తి, అతని ప్రక్కనే తలపైన మూట పెట్టుకొని మరొక కుర్రాడు లోనికి వచ్చారు కరుణగారు – ''మంచి రోజునే వచ్చావు, జీతాలరోజు!'' అన్నారు నవ్వుతూ. అతను గది మధ్యలోని పెద్ద టేబిల్ పైన మూటను ఉంచి విప్ప సాగాడు. అందరూ అతనిచుట్టూ గుమిగూడారు.

అతడు ధర్మవరం నించి పట్టుచీరలు అమ్మకానికి తీసుకువచ్చాడు కరుణగారి కుటుంబానికి చాలా కాలంగా పరిచితుడు. ఆవిడ తరచు కట్టుకొనే సన్నంచు పట్టు చీరలు సింపుల్‌గా, అందంగా ఉండటమే కాక చాలా సరసమైన ధరలకు ఉండటం వలన, ఫ్రెండ్స్ అంతా ఆ పట్టుచీరల వ్యాపారి గురించి అడుగుతూ ఉన్నారు. దానితో ఈసారి ఈ ఊరు వచ్చినపుడు కాలేజీకి రమ్మని చెప్పారు ఆతనికి. అదీ అతని రాకకు కారణం.

మూటలోంచి అతడు చీరలు తీస్తుంటే విప్పారిన కళ్ళతో సంభ్రమంగా చూస్తూ ఉండిపోయాను. ఎన్నెన్ని రంగులు! ఎంత అందంగా ఉన్నాయి!! లేత నీలపు చీర సాయం కాలపు మబ్బులని, చల్లని గాలుల్ని గుర్తు తెస్తోంది. రోజారంగు చీర గులాబీ పూల సౌకుమార్యాన్నంతా తానే పుణికిపుచ్చుకుందా అన్నట్లున్నది. ఓహ్, ఆ ఊదా చీర ఎంత గ్రాండ్‌గా ఉన్నదో – ఎంతటి వారినయినా తన కను సన్నలో నిలపగలిగే మహారాణి కట్టవలసిన చీర! ఆ చీర–అక్కడకూడా చిన్న జరీపూలు – అప్పుడే విచ్చిన అరమందారాలు తలపుకు వస్తున్నాయి గళ్ళు, గీతలు, చుక్కలు, పూలు, హరివిల్లు రంగులు, సన్న అంచులు, పెద్ద పమిటలు – ఎన్నికలు. అదిగో ఆ చందనం రంగుచీర... మ పులు



తెలిసిన విలువలు

ఆ చీరపై నించి మరల్చలేకపోయాను. రెండు జరీగీతలు అంచుగా ఉన్నాయి ఆ చీరకు. అది నేను కట్టుకుంటే... పెళ్ళి కూతుర్లా ఉంటానేమో ... నా ఆలోచనకు నాకే సిగ్గు కలిగింది!

అంతా చీరలు చూస్తున్నారు ... ధరలు అడుగుతున్నారు... బేరాలు చేస్తున్నారు... ఏరుకుంటున్నారు వందరూపాయిల్లో పట్టు చీరలు దొరకటం ఈ రోజుల్లో అసాధారణమే. నేరుగా ధర్మవరం నించి రావటం, స్టోరు అద్దె మొదలైన ఖర్చులు లేకపోవటం, గుత్తగా చాలా చీరలు అమ్మే అవకాశం రావటం – ఆ వ్యాపారి ధరలు తగ్గించి ఇవ్వ గలుగుతున్నాడు. ఆ అవకాశాన్ని ఎవరూ వృథా పోనివ్వటం లేదు. "ఎంత చూసినా, ఎంత నేర్చినా, ఎంత వారలయినా కాంతలు చీరల దాసులే" – శకుంతలగారు రాగం తీయ టంతో అంతా ఫకాలున నవ్వారు.

చందనం రంగుచీర చేతిలోనికి తీసు కున్నాను, మెత్తగా ఉంది. కొద్దిగా విప్పి చూశాను, అందంగా ఉంది. చేతి మీద వేసుకుంటే నా పచ్చని వర్ణం మరింత కొట్టు వచ్చినట్లు కనబడింది. వేణు శలవలకు యింటికి వచ్చినపుడు ఈ చీర కట్టుకొని ఎదురయితే ఏమంటాడో – ? "అపర్ణ, నా బి. ఇ. అయిపోయేదాకా వెయిట్ చేయాలా మన పెళ్ళికి? ఇప్పుడే చేసుకుం దాం!" అంటాడేమో ... నాకు తెలుసు అతని కొంటెతనం ... పెదవులపై విరిసిన నవ్వు నలుగురికీ కనబడకుండా తల దించు కున్నాను. నా ఒళ్ళోపడి ఉంది చందనం రంగుచీర. అక్కడక్కడా ఉన్న ఆకుపచ్చరంగు 'బుటా'లు సన్నగా నవ్వుతున్నట్టున్నాయి. అన్నయ్య పెళ్ళికి ఈ చీర కట్టుకుంటే ఎలా ఉంటుందో...అన్నయ్య కళ్ళార్పకుండా తననే చూస్తాడు కాస్సేపు ... "ఎంత బాగున్నావే ఈ చీరలో" అంటాడు ఆప్యాయంగా "అన్నయ్యా, నీ ఉద్యోగం పర్మనెంట్ అయ్యేదెప్పుడో, నీవు పెళ్ళి చేసుకునేదెప్పుడో" అన్నాను మనసులోనే.

కాలేజీలో ఏదైనా ఫంక్షన్ జరిగినపుడు ఈ పట్టుచీర కట్టుకుంటే ఎంత హుందాగా ఉంటుందో...మదర్ ప్రిన్సిపల్ 'ఓట్ ఆఫ్ థాంక్స్' వంటివి చెప్పటానికి నన్ను స్టేజ్

చిక్కమంటే పదిమంది ముందర ఈ చీర ఎంత గొప్పగా ఉంటుందో...ఇంటికి రాగానే అమ్మ దిష్టి తీయదూ–!?

"సరిగ్గా వంద రూపాయలమ్మా, మీకు చాలా బాగుంటుంది, తీసుకోండి!" వ్యాపారి మాటలతో కలల్లోనించి బయట పడ్డాను. నాకే చెప్తున్నాడతను.

"ఊఁ" అన్నాను అన్యమనస్కంగా.

"ఈ చీర ధర ఎంత?" మరొకరెవరో ప్రశ్నించటంతో అటు తిరిగాడతను.

పర్స్‌లో ఇందాకనే అందుకున్న జీతం — మూడు పచ్చనోట్లు — ఉన్నాయి. వాటిల్లో ఒకటి ఇస్తే, ఈ చీర నాదవుతుంది. నా చీరను ఊహల్లోనే మెచ్చుకుంటున్న వేణు, అన్నయ్య, అమ్మ, కాలేజీ బృందం అంతా అగుపడ్డారు... అంతలోనే మనసులో మరో మూల ఈ డబ్బుకోసం ఎదురు చూస్తున్న ఇంటి అవసరాలని చేసిన అప్పులన్నీ నెలకి కొంత చొప్పున నా జీతంతో తీర్చాలని అమ్మ, నాన్నల ఆలోచన స్కూల్ ఫైనల్‌తోనే చదువు మాన్పించాలని అమ్మ అనుకుంటే, నా మార్కులు చూసి మురిసిపోయిన నాన్న "ఎంత అవస్థయినా నువ్వు కోరుకున్న చదువు చెప్పిస్తానమ్మా" అన్నారు. ఉన్న నాలుగు గదుల యింటిలోను రెండు గదులు అద్దెకి ఇచ్చింది అమ్మ, తమ్ముడు, చెల్లి నేను బి.ఏ. పాసయిన రోజున ఎంత సంతోషించారు! నాకు ఉద్యోగం వచ్చిన రోజున అన్నయ్య ఎంత గర్వపడ్డాడు! ఆ రోజు వేణు ఏమన్నాడు– "అపర్ణా, నీ జీవితం అంతా ఇలాగే కోరుకున్నవన్నీ పొందుతూ జయప్రదంగా గడిచిపోవాలి!" వేణు నన్ను ప్రేమిస్తున్నది నేను కట్టబోయే పట్టుచీర వలనకాదు. ఏ చీర కట్టినా అతనికి అందంగానే అగుపిస్తాను! అన్నయ్య ఎప్పుడూ మెచ్చుకొనేది నా సింప్లిసిటీని చూసి కాదూ? మదర్ ప్రిన్సిపల్ మీటింగ్స్‌లో ప్రసంగించమనేది నేను చక్కగా మాట్లాడగలను కనక – ఇస్త్రీ చేసిన ఏ వాయిల్ చీర కట్టుకున్నా హుందాగా ఉండక పోను! అన్నయ్యకి పర్మనెంట్ జాబ్ దొరకాలి... వేణు చదువు పూర్తికావాలి ... అంతవరకు ఈ సంపాదన నాదికాదు, నా కుటుంబానిదే ... ఈ ఆలోచన నాకు ఎంతో తృప్తి నివ్వగా చీర పక్కన పడేసి రాయవలసిన నోట్సు చేతికి తీసుకున్నాను. చీర సంగతే మర్చిపోయి నోట్సులో నిమగ్నమయిన నేను –

"అపర్ణా!" ఎవరోపిలవటంతో తలెత్తాను ఎకనామిక్స్ లెక్చరర్ సరస్వతిగారు!

"అంతా చీరలు తీసుకున్నారోయ్, నీవే మిగిలావు!"

"నేను తీసుకోకపోతే ఈవిడకి ఏం కష్టం–?" కోపగించుకున్నాను లోపలే.,

"నేను తీసుకోదలుచుకోలేదండీ" నవ్వుతూ చెప్పాను.

"ఏందుకని?" ఆశ్చర్యంగా చూశారు సుమిత్రగారు. "ఏవీ నచ్చలేదా?"

ఏం జవాబివ్వాలో నాకు తోచలేదు.

కమలగారు అన్నారు "నీ స్వంతసంపాదన



నీకు బొత్తిగా బుర్ర లేదు శోభా! అంతర్జాతీయ మహిళా సంవత్సరమని ఆఫీసర్ దగ్గర అధికారం చెలాయిస్తారా ఎవరేనా — మొగుడి దగ్గర చెలాయిస్తారు కాని ...... ఇప్పుడు ఉద్యోగం పోయిందని విచారిస్తే ఏం లాభం!!

అందుకున్నావు ఈ రోజే! ఎందుకు యింకా సంకోచం?"

"మనం చిన్నవాళ్ళుగా ఉండేది కొద్ది కాలమేనండీ! ఇప్పుడే సరదాలన్నీ తీర్చుకోవాలి. పెళ్ళి, సంసారం మీదపడ్డాక అన్నీబాధ్యతలే" క్రొత్తగా జాబ్‌లో చేరిన సరోజ సలహా యిచ్చింది.

నా బాధ్యతలు వీళ్ళకు ఎలా తెలుస్తాయి? స్నేహంగా మాట్లాడుతున్నా మనుకుంటు న్నారేకాని, నన్ను ఇరకాటంలో పెడుతున్న సంగతి గ్రహించరేమిటి?

చీరల వ్యాపారి డబ్బు లెక్కపెట్టు కుంటున్నాడు. అతనితో వచ్చిన కుర్రవాడు మిగిలిన చీరలు మడత పెట్టి, బొత్తి పెడుతున్నాడు. చందనం రంగుచీర మూటలో పెట్టబోతూ ఉంటే తలెత్తిన వ్యాపారి – "ఆ చీర ఈ అమ్మగారు తీసుకుంటారు. ఇవతలే ఉంచు" అన్నాడు.

'వద్దు' అన్నాను చటుక్కున. తమాషా ఏమిటంటే, ఆ మాట అనేందుకు తటపటాయించిన నేను తీరా ఆ మాట అనేసరికి నలుగురూ చూసిన ఆశ్చర్యపు చూపులకు బాధ పడలేదు సరికదా, చీరలతోనే మనుష్యుల విలువలు కట్టే వాళ్ళు ఏమనుకుంటె నాకేం అనిపించింది. పై ఆడంబరాలకు విలువ యివ్వనివాళ్ళు ఎలాగా నేను కొన్నదీ, లేనిదీ పట్టించుకోరు వాళ్ళే నాకు కావలసిన వాళ్ళు సడెన్‌గా దాదాపు నాలుగేళ్ళ్రతం జరిగిన ఓ సంఘటన మనస్సులో మెదిలింది.

నేను కాలేజీలో చేరిన క్రొత్తల్లో జరిగింది ఆ సంఘటన. నా చదువు వలన ఖర్చు పెరగటంతో ఎంతో పొదుపుగా సంసారం గడుపుకువస్తున్నారు అమ్మ, నాన్న. ఇంటికి, కాలేజీకి మధ్య రెండుమైళ్ళ దూరం ఉంది. నడిచి వెళ్ళగలనని ఎంత చెప్పినా వినక ఏదో విధంగా కూరలోనో, మజ్జిగలోనో పొదుపుచేసి, బస్‌కి రోజూ చిల్లర యిచ్చేది అమ్మ. తరచు బస్‌లో వెళ్ళినా, టైమ్‌ఉన్న రోజుల్లో నడిచివెళ్ళేదాన్ని అమ్మ బాధపడుతుందని ఇంట్లో మాత్రం ఆ విషయం చెప్పే దాన్నికాదు. ఆరోజు ఉదయం చెల్లికి కొద్దిగా జ్వరం వచ్చింది. నాన్న హాస్పిటల్‌కి వెళ్ళటానికి సిద్ధపడుతున్నారు తమ్ముడు మరాట్నే కల్లా ఫీజు కట్టాలని అమ్మకి చెప్తున్నాడు "వెళ్ళొస్తానమ్మా" అని అమ్మతో చెప్పి బయటపడ్డాను. బస్ కొరకు ఎదురుచూస్తూ రోజూ కాలెజీకి పెన్ వగైరా పెట్టి తీసుకు వెళ్ళే చిన్న బాక్స్‌తీసి, దానిలోని చిల్లర అంతా లెక్కపెట్టాను రూపాయో, రెండో ఉంటుందనుకున్న దానికి సరిగా పదిరూపాయలు ఉంది! నా ఆశ్చర్యానికి అంతులేదు. పదిరూపాయలు! నెలాఖరు రోజులవి చెల్లి జ్వరానికి ఈ డబ్బుతో మందు కొనవచ్చు. లేక, మందుకి డబ్బు నాన్నవద్ద ఉంటే, తమ్ముడి ఫీజయినా కట్టవచ్చు అదీకాకపోతే, ప్రొద్దున డబ్బాలో బియ్యం అడుగుకి ఉండటం చూశాను. నాలుగయిదు కిలోల బియ్యం కొన్నా, ఫస్ట్ దాకా అందరం కడుపునిండా భోజనం చేయవచ్చు అప్పటికే నాలుగుసార్లు చిరిగిన జాకెట్‌ని రాత్రి తిరిగి అమ్మ కుట్టు

కూటున్న దృశ్యం కళ్లముందు కదిలి, కళ్లలో గిరున నీళ్లు తిరిగాయి. అమ్మకి రెండు జాకెట్ గుడ్డలు కొంటేసరి.

ఆలోచనల్లోనే బస్ ఎక్కాను. ఆట్టే జనంలేరు. కండక్టర్‌ని అడిగి చిల్లర అంతా

తెలిసిన విలువలు

యిచ్చి పది రూపాయలనోటు పుచ్చుకున్నాను. సాయంత్రం యింటికి వెళ్లగానే అమ్మకి ఈ డబ్బు యివ్వాలి. అమ్మ ముఖంలోని విస్మ

యాన్ని, ఆనందాన్ని చూసి కిలకిలా నవ్వాలి. తేలికయిన మనసుతో ఊహల్లో తేలిపోతూ కాలేజీ చేరుకున్నాను రకరకాల దుస్తులతో, అలంకరణలతో అమ్మాయిలంతా కబుర్లతో, నవ్వుల పువ్వులు విరజిమ్ముతూ, రంగు

రంగుల సీతాకోక చిలుకల్ని గుర్తుకితెస్తూ తిరుగుతున్నారు. జీవితపు లోతులు తెలియవు వీళ్ళకి! సరదాకి, కాలక్షేపానికి వస్తారు ఇక్కడికి! గలగలా పారే సెలయేర్లవలె ఉత్సాహంగా అగుపడ్తూ, చలాకీగా తిరుగుతూ, బంగారు కలలతో సామ్రాజ్యాలనే ఏలుతున్న ఈ పిల్లలను చూస్తుంటే – నాలోని ఆలోచనలు, నా బాధ్యతలు మరింత భారమనిపించాయి. పెదవి విరిచి మా క్లాస్‌రూమ్ లోనికి నడిచాను.

ఇంకా బెల్ అవలేదు స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మంజుల నా క్లాస్‌మేట్స్‌తో ఏదో మాట్లాడుతున్నది. నన్ను చూస్తూనే "హల్లో, అపర్ణా" అని పలకరించింది. సమాధానంగా చిన్నగా నవ్వి నా డెస్క్‌లో పుస్తకాలు పడేస్తుంటే– "అపర్ణా, బంగ్లాదేశ్ 'రెఫ్యూజీస్' కోసం విరాళాలు సేకరిస్తున్నాం. అంతా వీలయినంత ఇస్తున్నారు. నీవూ ఇస్తావుకదూ ?" అంది. అందమైన నైలెక్స్ చీరలో మరింత అందంగా మెరిసిపోతున్న మంజుల అడిగితే ఎవరూ కాదనటంలేదు. శుభ "నా పేరుకి 15 రూపాయలు రాసుకో" అంది. గీత "నేనూ అంతే!" అంది. "నేను 20 ఇస్తాను మంజులా" అని వకుళ అంటే, రాణి "పది చాల్లేవోయ్ నా పేరుతో" అంది

మంజుల చక చకా పేర్లు, మొత్తాలు రాసేస్తోంది. "నీవో, అపర్ణా ?" అన్నట్లు నావైపు చూసింది. అంతలోనే నా పేద దుస్తులలో ఏదో చదివినట్లు "నీ పేర అయిదు రూపాయలు రాయనా ?" అంది. తల కొట్టేసినటయింది నాకు. పది రూపాయలకు తక్కువ ఇచ్చినవారే లేరు అక్కడ. అయిదు రూపాయలు కూడా ఇచ్చుకోలేనిదాన్ని నేను ! సడెన్‌గా "ఈ పది తీసుకో" అంటూ బాక్స్ తీసి ఆ నోటు మంజుల చేతిలో పెట్టాను.

"థాంక్యూ" అంటూ నా పేరు కూడా రాసుకొని వెళ్లిపోయింది మంజుల.

సాయంత్రం నీరసంగా ఇల్లుచేరిన నాతో, "పాపకి జ్వరం ఎక్కువయిందే అమ్మాయ్! మందుకి డబ్బు ఎవరినయినా అడిగితెస్తానని వెళ్లారు మీ నాన్న ప్రొద్దుననగా. ఇంకా రాలేదు" అంది అమ్మ గుండె మెలిపెట్టినట్లే అయింది నాకు రాత్రి నాకు, తమ్ముడికి గిన్నె అడుగున ఉన్న అన్నం చెరిశాప్త పెడ్తుంటే ముద్ద గొంతు దిగలేదు నాకు "ఎందుకో ఆకలిలేదురా! ఈ అన్నం కూడా నువ్వే తినేసెయ్!" అంటూ లేచిపోయాను. నలుగురిలో నగుబాటవుతానేమోనని, చేతకాని ఆడంబరానికిపోయి, 'వ్యానిటీ'తో నేను చేసినదేమిటి ? ఆ రాత్రి నిద్రే పట్టలేదు

... అదంతా జ్ఞాపకం వచ్చింది ఈనాడు. మిగిలిన చీరలు తీసుకుని వెళ్లిపోతున్నాడు చీరల వ్యాపారి పుస్తకాలు తీసుకొని లైబ్రరీ వైపు నడుస్తూ అనుకున్నాను – నాకు ఇష్టంలేని పని నలుగురిలో గొప్పకోసం నేను చేయ(లే)ను! నేనూ కొంత ఎదిగాను! నాకూ విలువలు తెలిశాయి!

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

బి. ఎస్. ఆర్. కోనాపురం

ఆడువారి ఆఖరు అస్త్రం కన్నీరన్నారుకదా, మరి తొలి అస్త్రం ఏమిటండీ?

ఓర చూపు!

ఎన్. ఎస్. ఆర్. విశాఖపట్నం

మనిషికి పెన్నిధి ఏది?

ప్రేమే మనిషికి పెన్నిధి. అది ఇచ్చి పుచ్చుకోవడంవల్ల ఇంకా విలువ పెరుగుతుంది.

కె. బిహెచ్. ఆర్. హైద్రాబాదు

ఏమండీ స్త్రీ, పురుషుణ్ణి బేషరతుగా నమ్ముతుంది ఎందుకండి ?

నమ్మిక ప్రాతిపదికగా లేకుండా ప్రేమకు పునాదులు ఎలా వేస్తారు ?

ఈ కలియుగంలో చూడటానికి కంటికి ఇంపుగా వుండి, హృదయాన్ని స్పందింప చేసే సంస్కారం జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కొగల సాహసం వున్న ఆడపిల్లలు వున్నారా ?

ఉంటారు— మగవాళ్లూ కూడా ఉంటే— అసలలాంటి మగపిల్లల కోసంకదా కన్యాలోకం ఎదురు చూస్తోంది ?

ఎ. వి. ఎస్. బి. హైదరాబాదు

మన పవిత్ర భారతదేశంలో స్త్రీ ఎలా ఉండాలి? చూడగానే గౌరవం ఇనుమడించేలా ఉండాలి. కాని నాగరికతా వ్యామోహంలో పడి...

పవిత్రత చూసే వాళ్ల మనస్సులో ఉండాలి శ్రీధరబాబూ. దేవాలయాలు చూడండి మన ఘనత వహించిన కుడ్య చిత్రాలు, శిలలు శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాలు ఎక్కడ చూసినా స్త్రీమూర్తిని ఎలా చిత్రించారు— నిండైన స్త్రీమూర్తిగానే చిత్రించారు. వాటి నెలా గౌరవిస్తున్నారు వీరు. మారుతున్న సమాజంతో మారుతున్న నాగరికతకీనాడు అంచనా కట్టాలని తాపత్రయపడ్డం కంటే— వృథాయాతన ఉండదు.. దేశం— ప్రాంతం— కాలం— వీటితో పాటు మారే వేషధారణ చూసి స్త్రీ పతనం అయిపోతోందని వాపోవడం— గాలిని చూసి భయపడ్డంలాంటిదే— దెయ్యమని.

కె. వి. ఆర్. పాయకరావు పేట

విద్యార్థులు రాజకీయ విషయాలలో పాల్గొనడం మంచిదా కాదా !

విద్యార్థులకు రాజకీయ పరిజ్ఞానం కావాలి. చుట్టూ వాతావరణం తెలుసుకునే ఇంగితం వుండాలి. రాజకీయాలలో యాక్టివ్‌గా పాల్గొనడంవల్ల రాజకీయవేత్తలక ప్రయోజనం కాని విద్యార్థిలోకానికికాదు. ఇన్ని ఉద్యమాలు చూసిన ఆంధ్రరాష్ట్రంలో ఎంతమంది విద్యార్థులు పైకి రంగ ప్రవేశం చేయకల్గారు. రాజకీయ నాయకులకు గుంపుల కావలసినప్పుడు విద్యార్థులని ప్రోత్సాహపట్టడం, అవసరం తీరగానే— క్రమ శిక్షణ, చదువు సంధ్యలూ అంట్లూ వల్లె వేయడం— జరుగుతున్న చరిత్రేకదా. ఇదీ ముందు విద్యార్థిలోకం గ్రహించవలసినది.

ఎన్. వి. ఆర్; వై. యు. ఆగ్ బాపట

'సుఖదుఃఖాలు' అనే సినిమాలో 'ఇది మల్లెలవేళ అనీ' అనే చక్కనిపాటలో— చివర 'ద్వారానికి తారా మణిహారం, హారతి వెన్నెల కర్పూరం, మోసం ద్వేషం లేని సీమలో మొగసాలనించే నీ మందారం' దీనికి అర్థం ఏమిటి ?

ఇది మల్లెలవేళ అనీ, తెలియని ఆ కోయిలముందే కూసి (కనువుగాసింది) మోసం ద్వేషం లేనిసీమలో ద్వా. . గా నిలచిందని కవిభావన అని నే ననుకొని యున్నాళ్లు ఆ పాట ఆనందించాను. ఇప్పుడు అనవసరంగా అనుమానాలు రేకెత్తించారు. కవిగారిని కలుసుకుని—తెలుసుకు రావాలి !

పి ఆర్ తిరుపతి

ఆడవాళ్లు కుతూహలంతోనూ, మగవాడు అలసటతోనూ పెళ్లిచేసుకుని చివరకు విసుగెత్తిపోతారు అని ఒక రచయిత నుడివారు

ఆడది తోడుకోసం మగవాడు సుఖం కోసం పెళ్లాడుతారన్నది నిజం.


కె. ఎస్ వి. ఆర్. తిరుపతి


జీవిత రహస్యాలు ఆయిన వాళ్లవి అర్థం చేసుకోవడం సాధ్యమా ?

సాధ్యమే— ఇష్టమూ సానుభూతి వుంటే తప్పింది జీవిత రహస్యాలు కళ్లకి కన్పించవు.

ఏపనైనా విజయవంతం కావాలంటే ఏంచెయ్యాలి?

పెద్ద పనికైనా చిన్నపనికైనా ఆత్మ విశ్వాసం వుండాలి అప్పుడే విజయం సాధ్యం (తవా డు నువ్వు రాసిన మూటాక్క ప్రశ్నలూ చదివాను ఓపిక మెచ్చదగినది)





ప రి ధి

(14 వ పేజీ తరువాయి)

డ్రింకింగ్ అలవాటు చేసుకొన్నాను డాన్సులకి వెళ్తే ఈయన అందరి నడుములు పట్టుకొని డాన్సు చేయడానికి సరదాపడేవారు నేను వద్దంటే ''నువ్వూ చెయ్యి!'' అనేవారు. మనం పుట్టి పెరిగిన వాతావరణం ఎల్లాంటిదో నీకు తెలుసుకదా! పరాయి మొగాడిని మనమీద చెయ్యి వెయ్యనిస్తామా? నేనందుకని డాన్సు చెయ్యటాని కిష్టపడలేదు కాని ఆయన మానుకోలేదు. అప్పుడప్పుడూ పంజాబీ అమ్మాయిని ఆ పార్టీలకి తీసుకువెళ్తూ వచ్చారు. ఆ అమ్మాయి, ఆయన స్టేటస్‌కి 'పడిపోయింది'

ఆఖరికి ఆయన పాతికిరవై ఏళ్ళు కాపురం చేసిన నన్ను, పాత చొక్కా విప్పి కొత్తది తొడుక్కున్నంత సులభంగా విడాకులిచ్చి విడిచిపెట్టారు. నేను విడాకులకి ఒప్పుకోకపోతే అయనకి విడాకులివ్వటం కుదిరేదికాదు. కాని నేనంటే ఇష్టంలేని మనిషితో కాపురం చెయ్యటం ఇష్టంలేక విడాకులకి ఒప్పుకున్నాను. నేను ఆయన్ని ఎంతగా ప్రేమించి పెళ్లి చేసుకున్నానో నీకు తెలుసుకదా!

కన్నకొడుకుని, కట్టుకొన్న భర్తని ఈ దేశాని కప్పజెప్పి ఇక్కడ నాకంటూ డబ్బు తప్ప ఏమీ మిగల్చని ఈ దేశాన్ని విడిచిపెట్టి మన దేశం వస్తున్నాను! నా వాళ్లకోసం వస్తున్నాను! మీఓదార్పు నాకుకావాలి! పెళ్లయ్యాక మొట్టమొదటిసారి, నాకు నా పుట్టింటి వారు గుర్తుకొస్తున్నారు కష్టాల్లోనే దేవుడూ తల్లిదండ్రులు గుర్తుకొచ్చేది అనుకుంటా.

విడాకులతో నాకు, నీకు సంబంధం తెగిపోయినా, మన స్నేహం వాడిపోదని, దాని పరిమళం ఇంకా మిగిలి ఉందని అనుకొంటున్నాను. అన్నపూర్ణమ్మగారికి నా నమస్కారాలు.

ఇట్లు
సుభద్ర

ఆ ఉత్తరం లక్ష్మిని కదిలించి వేసింది. కాని రఘు అన్నదే జరిగింది. వ్యక్తి స్వార్థం పెరిగితే, మరోవ్యక్తికి కూడా చోటు లేనంతగా, అతని పరిధి కుంచించుకుపోతుంది! సింహం ''తనూ-తనవాళ్లు'' అంటూ గీసుకున్న పరిధిలో తనే తప్ప తనవాళ్లులేరు!

[అయిపోయింది] +++


పువ్వు రేకులా తాజా తనంలా జై
మిమ్మల్ని చాలా ఆహ్లాదకరంగా ఉంచుతుంది.
సౌందర్యపు మెరుగులతో జై
Jai
BEAUTY SOAP
సౌందర్య సబ్బు మల్లెపూల వాసనతో
టాటా ఉత్పత్తి
OBM 2067 TL

వారఫలం

— మహేష్ —

9-1-1976 శుక్రవారం మొదలు 15-1-1976 గురువారం వరకు

మేషం :— మీ కార్యక్రమాలు బాగుంటాయి వుద్యోగంలో గౌరవం లభిస్తుంది మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇతరులతోకలసి చేసే వ్యాపారాలు లాభించగలవు విద్యావైజ్ఞానిక రంగాలో మీ కృషి రాణించ గలదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది

వృషభం :— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంద చికాకులకు గురి కాగలరు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి బంధు మిత్రులను కల్సుకొంటారు స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది విలాసవస్తువులు కొంటారు.

మిధునం:— వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి రావలసినడబ్బు అందుతుంది మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం — అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి సాటివారిలో గౌరవం లభిస్తుంది సాహసిక వ్యవహారాలు బాగుంటాయి సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్త్రీలకు పుణ్యకార్యాలు చేస్తారు వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు

సింహం :— అనుకూలమైన వార్తలను వింటారు ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి వ్యాపారంలోఆదాయం పెరుగుతుంది మీ కంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యంబాగుంటుంది బంధుమిత్రులను కల్సుకొంటారు

కన్య :— ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఆందోళనకు గురి కాగలరు వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసినడబ్బు అందగలదు స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కార్య క్రమాల్లో పాల్గొంటారు

తుల :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది వారం ఆఖరులో వృత్తిలో చికాకులు యేర్పడతాయి. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు అలంకార వస్తువుల్ని కొంటారు.

వృశ్చికం — మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి సాటివారితో వాదప్రతివాదాలు తగవు. వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్త్రీలకు కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు·— వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి సాహసిక వ్యవహారాలు బాగుంటాయి మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరంకోసం వ్యయం జరుగు తుంది

మకరం :— మీ కార్యక్రమాలు హడావుడిగా వుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు స్త్రీలకు— బంధు మిత్రులను కల్సుకొంటారు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కుంభం — వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాల్లోమొగమాటాలు తగవు ప్రయాణాలు వాయిదా పడతాయి స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు సంతోషకరమైన వార్తలను వింటారు

మీనం :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సాహసికవ్యవహారాలులాభిస్తాయి స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలోచనలు చేస్తారు

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna


జగపతి సిబ్బంది సంక్షేమార్థం
నిర్మించబడిన చిత్రం.
జగపతి స్టాఫ్ ఎంటర్ ప్రైజెస్
JSE
పిచ్చిమారాజు
ఈస్ట్మన్ కలర్
దర్శకుడు
వి.బి.రాజేంద్రప్రసాద్ B.Sc
నిర్మాతలు:
వి.ఎస్.రెడ్డి, ఎస్.ఎస్.రామమూర్తి
ANNAPURNA
సొంత డిస్ట్రిబ్యూటర్స్:
అన్నపూర్ణ పిక్చర్స్
అన్నపూర్ణ ఫిలింస్
alpana
సంగీతం
కె.వి.మహదేవన్
ఫొటోగ్రఫీ
ఎస్.వెంకటరత్నం
మాటలు
సత్యానంద్
పాటలు
ఆచార్య ఆత్రేయ
కళ
ఎస్.కృష్ణారావు